సంపుటము I

నెం. 4

8 జనవరి, 1990
సోమవారము
(శక సం. ౧౯౧౧ పుష్యం ౧౮)

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయసూచిక

పేజి నెం.

1. సభా కార్యక్రమము .. 191

2. సంతాప ప్రతిపాదనలు :

 1. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ పునుగుపాటి కోటేశ్వరరావు మృతి పట్ల సంతాపము. .. 202

 2. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ బొడ్డ ఆదినారాయణ మృతిపట్ల సంతాపము. .. 202

 3. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ వి. వి. కృష్ణంరాజు బహదూర్ మృతిపట్ల సంతాపము .. 203

3. సభా సమక్షములో వుంచిన పత్రములు .. 203

4. సభా కార్యక్రమము .. 205

5. గవర్నరు ప్రసంగమునకు ధన్యవాదములు తెలిపే ప్రతిపాదనపై చర్చ .. 206

(కొనసాగుచున్నది)

ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వ ముద్రణాలయ అధ్యక్షులవారిచే శాసన సభ ముద్రణాలయము, హైదరాబాదు నందు ముద్రించబడినది.
1990

# ఆంధ్ర ప్రదేశ శాసన సభ

## ప్రధానాధికారులు

సభాపతి : శ్రీ పి. రామచంద్రా రెడ్డి

అధ్యక్షుల పేర్ల పట్టిక : శ్రీ కె. ప్రభాకరరావు
శ్రీ డి. శ్రీపాదరావు
డా॥ జి. కుతూహలమ్మ
శ్రీ కె కళా వెంకటరావు
శ్రీ కె. ఎర్రన్నాయుడు
శ్రీ జి. యాదగిరిరెడ్డి

కార్యదర్శి : శ్రీ సి. వెంకటేశన్

సంయుక్త కార్యదర్శి : శ్రీ ఎ. వి. జి. కృష్ణమూర్తి

ఉప కార్యదర్శులు : శ్రీ పి సత్యనారాయణ శాస్త్రి
శ్రీ వి. వి. కె. ఎల్. ఎన్. వి. రాఘవశర్మ
శ్రీ టి. మురళీధరరావు

సహాయ కార్యదర్శులు : శ్రీ వి. వి. భాస్కరరావు
శ్రీ ఎస్ సూర్యనారాయణ మూర్తి
శ్రీమతి ఎస్. జి. సుమిత్రాబాయి
శ్రీ ఎ. పద్మనాభన్
శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి
శ్రీమతి ఎం. వి. ఎస్. జయలక్ష్మి
శ్రీ బి. వి. రామారావు
శ్రీ జి. రంగారెడ్డి
శ్రీ కె. శౌరిరెడ్డి
శ్రీ డి. సుబ్రహ్మణ్యం

చీఫ్ రిపోర్టర్ : శ్రీ ఎం. హెచ్. శివరావు

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(మొదటి తొమ్మిదవ శాసనసభ)

(మొదటి సమావేశము : నాల్గవ రోజు)

సోమవారము, 8 జనవరి, 1990

(సభ ఉదయం 9-00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షత స్థానములో వున్నారు)

### సభా కార్యక్రమము

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి) :—అధ్యక్షా, మన హైదరాబాదు వాసి, ఆంధ్రరాష్ట్ర పౌరుడు, జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, యీ భారత జాతీయ క్రికెట్ కెప్టెన్‌గా నియమింపబడిన మహమ్మద్ అజరుద్దీన్‌కు, క్రీడా శాఖ మంత్రిగారిని, ముఖ్యమంత్రి గారిని కోరేదేమిటంటే వారు స్పోర్ట్సుమన్, మన రాష్ట్రం నుంచి యిళ్ళస్థలం బహుమతిగా యివ్వాలని కోరుతున్నాను.

(యింటరప్షన్)

Mr. Speaker :—No Member has a right to reply another Member. Please co-operate with me on two issues—taking while. sitting and interrupting without my permission.

శ్రీ కె. విద్యాధరరావు :—అదేవిధంగా వాలీబాల్ టీము రెండు సంవత్సరముల నుంచి జాతీయ స్థాయిలో గెలుపొందడం జరిగింది. మంత్రిగారు వారికి రిసెప్షన్ యిచ్చి బహుమతి యేదైనా యిస్తే బాగుంటుంది.

(Interruption)

Mr. Speaker :—No Member has got a right to reply except the Minister. Please develop discipline. Great credit will come to all of you.

శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి (శ్రీ కె. రోశయ్య) :—వారొక విషయం ప్రస్తావన చేసినారు. ఇంతకు ముందే ఆ టీముకు సంబంధించి కెప్టెన్స్, ప్లేయర్స్ ముఖ్యమంత్రిగారిని కలిసినారు. వారితో ప్రస్తావించడం జరిగింది. కన్సిడర్ చేస్తామని చెప్పినారు. ఇంతకు మించి చెప్పేది లేదు.

(Interruptions)

Mr. Speaker :—Already good response has come to your proposal, Mr. Vidyadhara Rao.

* An asterisk before the name indicates confirmation by the member.

శ్రీ కె. రోశయ్య:—నేనొక విషయం సబ్‌మిట్ చేయాలి, అనుకుంటున్నాను. ఈ సభలో జనరల్‌గా యీ బిజినెస్‌లో యిటువంటి అంశాలు లేవనెత్తడానికి క్వశ్చన్ అవర్ అయిన తర్వాత తీసుకునే ఆనవాయితీ ఉంది.

శ్రీ కె. విద్యాధరరావు:—క్వశ్చన్ అవర్ లేనేలేదు కదా ?

(Interruptions)

శ్రీ కె. రోశయ్య:—అధ్యక్షా, క్వశ్చన్ అవర్ లేకపోయినా పాలసీ మీద అవి అయిన తర్వాత తమరు యిస్తే యేదైనా ప్రస్తావనకు తీసుకోవచ్చును.

Minister for Roads and Buildings (Sri Nallapureddy Srinivasulu Reddy) :—Sir, zero hour was replaced by Rule 304 when Members were raising some issues without prior notice to the concerned Minister. రూలు 304 క్రింద నోటీసు ఇవ్వండి.

Mr. Speaker :—I will follow the Rules very strictly, but this is the first session.

(Interruptions)

Sri K. Vidyadhara Rao:—It is our privilege to raise certain things. రోశయ్యగారు సీనియర్ మంత్రి. ఆ విధంగా అనడానికి అసలు 304నే సప్రెండు చేసినారు కదా ?

(యింటరప్షన్)

Mr. Speaker :—If any Member raises without my permission and if you respond, his purpose is served.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) :—చిత్తూరులో కుప్పం దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. 20 మంది, స్త్రీలు పిల్లలు చనిపోయినారు. గవర్నమెంటు వీరికి ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతున్నాను.

Mr. Speaker :—You have drawn the attention of the House. I request the Hon. Minister to contact you, find out the position and do something.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం) :—అధ్యక్షా, రాయలసీమలో గడచిన 6, 7 రోజులు నుంచి ఆందోళన చేస్తున్నారు. నిరాహారదీక్ష చేస్తూ, రాస్తా రోకో కూడా చేస్తున్నారు. వారి సమస్యలపైన ఒక పాలసీ నిర్ణయం డిక్లేర్ చేయాలని కోరుతున్నాము.

Mr. Speaker:—Kindly pass it on to the Members of your Party who are attending the Business Advisory Committee.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :—మేము నోటీసు కూడా యిచ్చినాము. ఇక రెండు రోజులే సమావేశం జరుగుతుంది.

Mr. Speaker:—We will definitely consider it. Let us go amicably Once the discussion on Governor's address is over, we will look into it.

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్):—ఇది ప్రజలకు సంబంధించిన సమస్య. కనుక దీనికి అత్యంత ప్రాధాన్యం యిచ్చి దీనిని చర్చించడానికి అవకాశం యివ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ఈ సమావేశం అయిన తర్వాత విద్యాధరరావుగారు కాని తమరు కాని దీనిని తీసుకుని వస్తే మిగిలిన సభ్యులతో ఆలోచనచేసి తగిన మార్గం తెస్తాము.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ) :—5వ తేదీన 6 గంటలకు చలకుర్తి నియోజకవర్గంలో త్రిపురార తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుని కాంగ్రెసు వారు దారుణంగా హత్యచేశారు. అదే కాకుండా బీభత్సం సృష్టించి తెలుగుదేశం కార్యకర్తలను అందరినీ.........

Mr. Speaker :—Kindly give proper notice, We will consider.

శ్రీ ఎం. రఘుమారెడ్డి :—మేము 304 క్రింద నోటీసు యిచ్చినాము. చలకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి దారుణ మారణకాండను గురించి చర్చించడానికి మాకు అవకాశం యివ్వాలి.

శ్రీ కె. విద్యాధరరావు :—304 అడ్మిట్ చేసినారు. ప్రత్యక్షసాక్షులను వెంటనే అరెస్టుచేయలేదు. Let the Government give an assurance that they will be arrested.

Mr. Speaker :—For all those things, It will again convene the Business Advisory Committee.

శ్రీ కె. విద్యాధరరావు:—ఐ విట్ నెసెస్ వున్నాయి. హామీ యివ్వాలి. Let the Government give an assurance that action will be taken.

Mr. Speaker :—Kindly raise this when you discuss the law and order situation. I will see that a specific answer is given.

శ్రీ కె. విద్యాధరరావు:—ఐ విటనెసెస్ ఉన్నాయి. చర్య తీసుకుంటామని ఎస్యూరెన్స్ యిమ్మనండి. ఎఫ్. ఐ. ఆర్. యివ్వడం జరిగింది. ఫిర్యాదు యివ్వడం జరిగింది. రక్షణలేదు. బీభత్సం సృష్టించినారు. ప్రభుత్వం చర్య తీసుకుంటుందని అస్యూరెన్సు యిమ్మనండి.

Mr. Speaker :—For such urgent matters, I will again convene the Business Advisory Committee.

శ్రీ కె. విద్యాధరరావు:—చర్య తీసుకుంటామని ప్రభుత్వాన్ని ఎస్యూరెన్స్ యిమ్మనండి. We just want an Assurance that action will be taken and accused will be arrested.

Mr. Speaker :—You have sufficiently emphasized.

Sri K. Vidyadhara Rao :—You are answering us. Let the Government give an assurance.

Mr. Speaker :—Without debate no assurance will be given. Let usaga in sit in the B. A. C.

Sri K. Vidyadhara Rao :—Action should be taken.

9-10 గం. ఉదయం Mr. Speaker :—On any complaint or any charge or allegation no action will be taken unless the other side is heard. I am not disputing the incident.

శ్రీ యన్. టి. రామారావు :—మనం ప్రజలకు విశ్వాసం కలిగించవలసిన విషయం. ఎంతో దారుణమైన విషయం జరిగింది. అక్కడ చూసినవారు ఉన్నారు. రక్షణ, హామీ, వారికి నమ్మకం కలిగించడం ప్రభుత్వము యొక్క ధర్మము, కర్తవ్యము. సెషను జరుగుతున్నప్పుడు జరిగింది. దీనిని పరిగణన లోనికి తీసుకోవాలి. అమాయకులకు రక్షణ యిస్తుందని ప్రభుత్వము హామీ యివ్వాలి. ఇప్పుడైనా దీని గురించి ప్రభుత్వము ఆలోచించి హామీ యివ్వాలి.

మిస్టర్ స్పీకర్ :—ఈ సమస్యను బి. ఏ. సి. కి తీసుకుని రండి. అక్కడ దీని గురించి చర్చించుదాము. బి. ఎ. సి. నిర్ణయము అయిన తరువాత వస్తుంది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం) :—పాయింటు ఆఫ్ ఆర్డర్

Mr. Speaker :—Let us go amicably. Once the discussion on Governor's address is over, we will look into it. We are going informally. No point of order arises now.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్) :—గౌరవనీయులైన మంత్రిగారు జీరో అవర్ లేదు అని అంటున్నారు......

మిస్టర్ స్పీకర్ :—దానికి సమాధానం అక్కరలేదు.

శ్రీ యన్. రాఘవరెడ్డి :—గత 7, 8 సంవత్సరాలుగా ఈ హౌస్‌లో జరుగుతున్నటువంటి విధానం తమరు చూస్తున్నదే. అత్యవసర విషయాలు వచ్చినప్పుడు వాటికి పర్మిషను యిచ్చి వాటిని యిక్కడ చర్చించినట్లయితే అది మంచి సంప్రదాయం అవుతుంది. అటువంటి విషయం తమరి దృష్టిలో ఉంచే మంచిది.

మిస్టర్ స్పీకర్ :—ఈ సెషను ఇన్‌ఫార్మల్‌గా జరుగుతున్నది.

శ్రీ యన్. రాఘవరెడ్డి :—నిన్నటి దాకా జరిగి ఈ రోజున లేదు అంటే ఎట్లాగు ?

మిస్టర్ స్పీకర్ :—రూల్సు, సంప్రదాయాలు ఉన్నాయి.

శ్రీ మహ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్) :—రాయలసీమలో మరొక ఆందోళన జరుగుతున్నది. అది సభ దృష్టికి, యిక్కడ యీ రోజున వచ్చినది. రీజనల్ సెంటిమెంట్సులోనికి పోయి, ప్రాంతీయ భావాలని వాటిల్లోకి పోయి,

అవి తరువాత ఉద్రిక్త పరిస్థితానికి దారి తీసి, యిప్పుడు హంగర్ స్ట్రయికు లోకి వెళ్లింది. అటువంటప్పుడు శాంతిభద్రతలు విషయం వస్తుంది. అటు వంటప్పుడు దానిని కర్బ్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వము మీద ఉంది. దీనిని తక్షణమే నివారించడానికి ప్రభుత్వము చర్యలు తీసుకోవాలి.

మిస్టర్ స్పీకర్ :—గౌరవనీయులైన మంత్రిగారు నోట్ చేసుకుంటారు. యిది బి. ఎ. సి. లో కూడా పునరాలోచనకు వస్తుంది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :—తమరికి సర్వ అధికారాలు ఉన్నాయి. ఈ హౌస్‌లోని అందరు సభ్యులు రైజు చేస్తున్నారు. అందువలన నేను నా జిల్లాకు సంబంధించిన విషయం లేవనెత్తదలచాను. శ్రీకాకుళం జిల్లాలో అక్కడ నీటి ప్రవాహము లేని పరిస్థితులలో అధిక శిస్తు వసూలు చేస్తున్నారు. అక్కడ ఆర్. యం. ఒ. లు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు. దీని గురించి రైతులు ఆందోళన చేస్తున్నారు. రెవిన్యూ మినిష్టరు గారు దీనిమీద వెంటనే చర్యలు తీసుకోవాలి.

Mr. Speaker :—The Hon. Minister may note.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి). :—లా అండ్ ఆర్డర్ సిట్యుయేషను మీద నోటీసు యిస్తే దానిని డిజ్ఎలౌ చేస్తూ పంపించారు.

Mr. Speaker ;— In view of the decision of the B. A. C.

శ్రీ డి. శివరామరాజు: —రాష్ట్రములో ఎలక్షన్సు జరిగిన తరువాత చైన్ మర్డర్సు, మానభంగాలు, మహిళా వస్త్రాపహరణలు, రేప్స్ బాగా జరుగుతున్నవి. మీరు కాలింగ్ ఎటెన్షన్సు, 304 రూల్సు మొదలైన వాటికి అనుమతి యివ్వకుండా గవర్నరు స్పీచ్ మీద చర్చ తీసుకుంటున్నారు. యిది చాలా అత్యవసర ప్రాముఖ్యతగల విషయం.

మిస్టర్ స్పీకర్ :—తమరు ఈ విషయాన్ని మీ పార్టీ బి. ఎ. సి. సభ్యునికి అందజేయండి. వారు బి.ఎ.సి. లో తీసుకుని వస్తారు. At the request of the Opposition Leader entire 10th is devoted for discusssion on Law and order.

శ్రీ డి. శివరామరాజు :— నేను గౌరవ సభ్యుడిని, నేను యింకొకరికి పోయి చెప్పుకోవడం ఏమిటండి ?

Mr. Speaker :—Please resume your seat. You are a party Member and you are also covered by the decesions of B. A. C.

శ్రీ డి. శివరామరాజు :—తమరి దృష్టికి తీసుకుని వచ్చే హక్కు నాకు ఉంది. దయచేసి ఈ విషయం గురించి ఆలోచించండి.

మిస్టర్ స్పీకర్ :—తమకు దయచేసి కోఆపరేట్ చేయండి. I have my difficulties. I function with the approval of the House. I have no rights. The most helpless man is the Speaker. I appeal

to the recognised political parties and their representatives attending the B. A. C. to convey the decisions to their Members.

డాక్టర్ యం.వి. కృష్ణారావు (ఇచ్ఛాపురం) :—ఆర్టికల్ 178 ప్రకారం,....

మిస్టర్ స్పీకర్ :—ఇన్‌ఫార్మల్‌గా ఎలా చేసినాము. మీరు రూల్సులోకి, బుక్స్‌లోకి పోకండి. మీరు బుక్స్‌లోకి పోయినట్లయితే శ్రీనివాసుల్ రెడ్డిగారు చెప్పింది నిజమే అవుతుంది.

Dr. M. V. Krishna Rao:—The Speaker and the Deputy Speaker should be elected as soon as the House is convened. స్పీకరుగారి ఎలక్షను జరిగినది. But, the election of the Deputy Speaker is still pending. We do not know whether it is going to be taken up in this session or not.

శ్రీ కె. విద్యాధరరావు :—ఆర్టికల్ 178 ప్రకారం యింతవరకు ఎలక్షను జరగలేదు.

Mr. Speaker :—Keeping the condolence Motions pending, let us not enter into a debate.

శ్రీ కె. విద్యాధరరావు :—యిది న్యాయం కాదు. అన్నింటికి అవకాశాలు యిచ్చారు.

Mr. Speaker :—He is a senior Member and he is capable enough to defend himself. Why assistancefrom others ?

(Interruptions)

We have noted it. Please don't press it.

శ్రీ కె. విద్యాధరరావు :— యిది న్యాయం కాదు. When the Treasury Benches are going to take up the election ? డెప్యూటీ స్పీకరు ఎలక్షను, స్పీకరు ఎలక్షను అయిన వెంటనే ఇమిడియేట్‌గా జరగాలి. వెంటనే డిప్యూటీ స్పీకరు ఎలక్షను జరపకుండా డైలేట్ చేస్తున్నారు. ఆర్టికల్ 174 ప్రకారం డిప్యూటీ స్పీకరు ఎలక్షను ఎప్పుడు జరుగుతుందో చెబుతారా ?

మిస్టర్ స్పీకర్ :— చెబుతారు.

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి (శ్రీకాళహస్తి) :— శ్రీ సింగరయ్య శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు చనిపోయారు. వారి గురించి సంతాప తీర్మానం ఏమీ లేదు....

మిస్టర్ స్పీకర్ :—ఆ పేరు తీసుకుని స్టాఫ్ మెంబరు ఎవరైనా కన్‌సల్ట్ చేయండి.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :— రూలు 304 క్రింద మర్డర్సు గురించి మాట్లాడుతున్నారు. శ్రీరాంసాగరు ప్రాజెక్టు క్రింద ఖరీఫ్ పంటకు నీరు గత సంవత్సరం యివ్వలేదు. యీ సంవత్సరం కూడా ఖరీఫ్ పంటకు

నీరు యివ్వడం లేదు. కాడకు సంబంధించిన వారికి యిక్కడ నుంచే యిమిడి యేట్‌గా నీరు యిప్పించే ఏర్పాట్లు చేయించండి. వారికి నీరు యిస్తే బ్రతికి పోతారు.

Mr. Speaker :—The Hon. Minister for Agriculture may kindly note it.

Sri D. Sripada Rao :— It should become formal and not informal.

Mr. Speaker :— Please help me. Being a senior legislator, you know the difficulties.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :— కరీంనగరు జిల్లాలో పెద్దపల్లి సి.ఐ. పోలీసు స్టేషను పరిధిలో — సుల్తానాబాదు మండలం, ధర్మారం పోలీసు స్టేషనులో నేరస్తులు కానటువంటి వారిని తీసుకుని పోయి 15, 20 రోజుల నుంచి చిత్రహింసలు పెడుతున్నారు. నేను వారు నేరస్తులు కాదని చెప్పినా—వారు చనిపోయే ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయి....

Mr. Speaker :— I request the Minister for Legislature to convey it to the Home Minister and convey the message to the Hon. Member.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు (మెట్‌పల్లి) :—శ్రీ డి. చినమల్లయ్య చెప్పినట్లుగా— కరీంనగరు జిల్లాలో చాలా మంది పాత నక్సలైట్లను తీసుకుని పోయి వారి ఫోటోలు పెట్టుకుంటున్నారు. ఈ ప్రభుత్వము రాగానే శ్రీ కొండవల్లి సీతారామయ్యను కేబినెట్ లోకి తీసుకుంటామన్నంత ప్రచారము యిచ్చారు. గ్రీన్ కార్డు, ఎల్లో కార్డు మాదిరిగా వీరి ఫోటోలు కూడా తీసి పోలీసు స్టేషన్సులో పెట్టుకుంటున్నారు. ఈ మధ్యన మా దగ్గరకు కూడా వచ్చి చెప్పుతున్నారు. వారి ఫోటోలు పోలీసు స్టేషన్సులో పెట్టుకుంటూ ఉంటే వీరు భయపడుతున్నారు. హోం మినిష్టరు గారు లేరు, చీఫ్ మినిష్టరు గారు లేరు. మరి ఏ మినిష్టరు గారు చెబుతారో చెప్పండి.

Mr. Speaker :— No insinuation.

Sri Ch. Vidyasagar Rao :— They must be assured by the Government. Sir, let the Hon'ble Minister Sri Samarasimha Reddy 9-20 గం assure the people of Andhra Pradesh that no police station.... ఉదయం

Mr. Speaker :—He will make a note of it. You immediately contact the concerned Minister. You will be satisfied.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :—మీరు డైరెక్ట్ చేస్తే సరిపోతుంది.

Mr. Speaker :—We are in the first session. Problems and difficulties are there. We thoroughly discuss it in the Business Advisory Committee.

Sri Ch. Vidyasagara Rao :—Some Hon'ble Minister may assure the people.

Mr. Speaker :—Please Co-operate. Let us to go to the agenda.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట) :—పశ్చిమ గోదావరి జిల్లా, ఆచంట నియోజక వర్గం, నర్సాపూర్ డివిజన్‌లో పొలాలకు నీరు లేకపోవడంవల్ల రైతులు ఆందోళన చేస్తున్నారు.

Mr. Speaker :—The Hon'ble Minister for irrigation and Agriculture will note of it and take action. Your purpose will be served.

శ్రీ పి. శివారెడ్డి (జమ్మలమడుగు) :— జమ్మలమడుగు నియోజక వర్గం, పెద్దదండ్లూరు గ్రామంలో ఒకటవ తేదీన దారుణకాండ జరిగింది. 80 ఇండ్లను పడగొట్టడం, ఇండ్లలోని వస్తువులను దోపిడి చేయడం జరిగింది. ప్రజలు కట్టుకోడానికి బట్టలు లేక వస్తువులు కోల్పోయి అనేక బాధలకు గురయ్యారు. పోలీసు అధికారులు సక్రమంగా విధి నిర్వాహణ చేయకపోవడంవల్ల, ప్రజలు హైదరాబాదుకు ఫోన్ చేయడం జరిగింది. నేరస్థులను తప్పించమని ఇక్కడ నుంచి ఫోన్స్ పోయాయి.

Mr. Speaker :—The Hon'ble Minister will take note of it. He will contact you immediately so that the purpose is served.

శ్రీ పి. శివారెడ్డి :—నిన్న నేను నా నియోజకవర్గానికి పోయాను. అక్కడ చాలా బాధాకరంగా....

శ్రీ ఎన్. టి. రామారావు :—ప్రజలలో నమ్మకము, విశ్వాసము కల్గించడానికి ఏదయినా దురదృష్టకరమైన దుస్సంఘటన జరిగిందని సభ దృష్టికి తెచ్చినప్పుడు, ప్రజలలో విశ్వాసము కల్గించడానికి దయచేసి సంబంధించిన మినిస్టరు అస్యూరెన్స్ ఇస్తే బాగుంటుంది. అట్లాకాక ప్రతిది బి. ఎ. సి. లో చెప్పడం తగదు. సిద్ధాంతాన్ని ఎత్తిపెట్టి ప్రభుత్వము వారికి హామీ ఇవ్వాలని హృదయపూర్వకంగా అడుగుతున్నాను.

Mr. Speaker :— I tell for information of the Members that this being the first session meant for Governor's address, we arrived at some understanding among all the Floor Leaders in the Business Advisory Committee because we have agreed business till why I am repeatedly mentioning Business Advisory Committee 10.00 A.M. After that, if anything comes out let us sit and decide. Do not raise it again.

శ్రీ పి. శివారెడ్డి:—యింకో విషయం అధ్యక్షా, రాయలసీమలో హంగర్ స్ట్రయిక్ చేస్తున్నారు. శాంతి భద్రతల సమస్యగా ఉత్పన్నము కాకుండా ఏదయినా మంత్రిగారు అస్యూరెన్స్ ఇపుడే ఇస్తే బాగుంటుంది.

శ్రీ పి. పెంచలయ్య (సూళ్ళూరుపేట):- కోడూరు నియోజక వర్గములో గత ఎలెక్షన్స్‌లో తెలుగు దేశం పార్టీకి ఓటు వేశారనే కక్షతో కాంగ్రెసు కార్యకర్తలు మా పైన దౌర్జన్యము చేయడమే కాకుండా, మా పై తప్పుడు కేసులు పెట్టి, మా సపోర్టర్స్ ....

మిస్టర్ స్పీకర్ :— లా అండ్ ఆర్డర్ విషయం మీద చర్చించడానికి 10వ తేదీన డేట్ ఫిక్స్ చేశాము. అప్పుడు రెయిజ్ చేయండి.

శ్రీ పి. పెంచలయ్య :— ఇప్పటి వరకు నెల రోజులయింది. చిళ్ళేల్ మండల్, గుడ్లవారి పల్లిలో తెలుగు దేశం కార్యకర్తలపై కేసులు పెట్టి మీరు కేసును ఒప్పుకోండని పోలీసులు రోజూ హింసిస్తున్నారు. మొత్తం 10 మందిని కొట్టారు. వారు చనిపోతే బాధ్యత అందుకు హౌస్ దే అవుతుందని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :— The concerned Minister will make note of it I request the concerned Minister to contact you so that your purpose will be served.

శ్రీ ఎ. సుభాష్ చంద్రబోస్ (భీమవరం) :— చాలా మంది సభ్యులు వివిధ రంగాలలో ఉత్పన్నమైన సమస్యలను సభ దృష్టికి తీసుకొని వచ్చారు. బి. ఎ. సి. కమిటీ నిర్ణయించిన ప్రకారం, కండోలెన్స్ తప్ప, ఏ కార్యక్రమం తీసుకోకూడదని నా అభిప్రాయం.

Mr. Speaker :— The concerned Hon'ble Minister will contact you.

శ్రీ బి. సుందరరామి రెడ్డి (ఆత్మకూరు):— ఆత్మకూరు, ఉదయగిరి, రాపూరు ప్రాంతాలలో పొలాలకు నీరు లేక, క్షామ పరిస్థితులు నెలకొన్నాయి. మంచినీరు లేదు.

Mr. Speaker :— The concerned Minister will make a note of it

శ్రీ ఆర్. దామోదర రెడ్డి (తుంగతుర్తి):- తమరు కండోలెన్స్ మోషన్స్‌ను తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. జనార్దన్ (చిన్నూరు) :— ఐదు రోజులు అయింది అసెంబ్లీ స్టార్ట్ అయి. ఏ సీట్‌లో ఎవరు కూర్చోవాలో తెలియకుండా వుంది.

Mr. Speaker :— We are seriously doing it. We are going to change the alignment of the seats also. By the next session it will be ready.

శ్రీ బి. జనార్దన్ :— మా అదిలాబాదు జిల్లాలో తెలుగు దేశం కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి, పోలీసులు కాంగ్రెసు వారితో కుమ్మక్కయి పోతున్నారు.

మిస్టర్ స్పీకర్ :—లా ఎండ్ ఆర్డరుపై చర్చకు వచ్చినప్పుడు, మాట్లాడండి. We will discuss it in the Business Advisory Committee meeting. Now, let us go to the agenda.

9—30 గం. ఉ. శ్రీ యం. బి. చౌహాన్ (దేవరకొండ) :—అధ్యక్షా, మీకు, అదే విధంగా బి. ఏ. సి. వారికి, ఫ్లోర్ లీడర్ కు నా విజ్ఞప్తి ఏమిటంటే యావత్ రాష్ట్రంలో జరిగిన సంఘటనలన్నింటితోపాటు బడాయిగడ్డ తాండాలో మానభంగానికి గురైన ముగ్గురు లంబాడీ యువతుల విషయం కూడా చర్చించందే ఈ సమస్యకు న్యాయం జరగదు. అందువల్ల ఈ సమస్యను శాంతిభద్రతల సమస్యతో మిక్స్ చేయకుండా దీనిని రూల్ 304 క్రిందగానీ, 74 క్రిందగానీ చర్చించేందుకు అవకాశం కల్పించాలి. దీని గురించి బి. ఏ. సి. లో నిర్ణయం తీసుకోమ్మని కోరుతున్నాను. లా అండ్ ఆర్డర్ పోర్ట్ ఫోలియో చూస్తున్న ముఖ్యమంత్రిగారు ఇక్కడ లేరు.

మిస్టర్ స్పీకర్ :—మీరు మీ ఫ్లోర్ లీడర్ నాగేశ్వరరావుగారితో మాట్లాడండి.

శ్రీ యం. బి. చౌహాన్ :—శాంతిభద్రతల గురించి చర్చించేటప్పుడు దీని గురించి కూడా చర్చించమనడం న్యాయం కాదు.

మిస్టర్ స్పీకర్ :—చూద్దాం.

గౌరవ సభ్యుడు :-అధ్యక్షా 'మొగుణ్ణి కొట్టి మొగసాలకు ఎక్కినట్టు' ఈనాడు చెప్తున్నారు కాని అనంతపురం జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితి అధ్వాన్నంగా వుంది. బండ్లపల్లిలోనైతేనేమి, తాడిపత్రిలో మొన్ననే మా దివాకర్ రెడ్డి అనుయాయుణ్ణి చంపడం అయితే నేమి—ఇలాంటి దుర్మార్గాలకు తెలుగుదేశం పార్టీవారు పాల్పడుతున్నారు. అనంతపురం జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితి క్షీణించిపోయింది. దీని గురించి ప్రత్యేకంగా చర్చించడానికి తమరు అనుమతించాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :—అధ్యక్షా, వెరీ ఇంపార్టెంట్. ప్రస్తుతం వున్న ప్రభుత్వం పనితీరు సరిగ్గా లేదని కాంగ్రెస్ హై కమాండ్ వారు ముఖ్యమంత్రిగారిని సమన్ చేసినట్టు కాంగ్రెస్ సర్కిల్స్ లో వినిపిస్తోంది. మేము విన్నది నిజమా, అబద్ధమా అనేది లెజిస్లేచర్ మినిష్టరుగారు చెపుతారా?

(ప్రతిపక్ష సభ్యుల నుంచి చప్పట్లు)

Mr. Speaker :—You are a very senior Member. It is outside the purview of the House.

Sri C. Narsi Reddy :—It is concerned to the House.

(అంతరాయము)

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి) :— అధ్యక్షా, డిసెంబరు 30వ తేదీన తెనాలిలోని మా ఇంటిలో దొంగతనం జరిగింది. తలుపులు, గోడలను తప్ప మిగతావన్నీ దోచుకుపోయారు. ఒక్క గోడలు దర్వాజాలు మిగిలాయి.

Mr. Speaker ;—Let us pass on to the Condolence Motions.

శ్రీమతి ఇ. సీతారామమ్మ :—మాకు జరిగిన అన్యాయాన్ని గురించి ఈ శాసన సభలో కూడా చెప్పుకొనడానికి మీరు అవకాశం ఇవ్వడం లేదు.

మిస్టర్ స్పీకర్ :—ఈ 5 రోజులు మీరు సహకరించండి. ఆ కేసుకు సంబంధించి గౌరవనీయులైన మంత్రిగారు తమను కాంటాక్ట్ చేసి చర్య తీసుకొంటారు. Please co-operate with the Chair. I appeal to all the Floor leaders to tell their Hon'ble Members to co-operate with the Chair.

శ్రీమతి ఇ. సీతారామమ్మ :—దీనిపై విచారణ జరిపి చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—సంబంధిత మంత్రిగారు 1-30 గంటల లోపల డి.జి.పి. గారి నుంచి ఇన్‌ఫర్మేషన్ చెప్పించి ఏమి చర్య తీసుకొన్నారో తమకు చెప్పమని వారిని కోరుతున్నాను.

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్) :— స్వయంగా చీఫ్ మినిష్టరుగారే ఒప్పుకొన్నారు వారి ఇంటిలో పిక్‌పాకెటింగ్, దొంగతనాలు జరిగాయని, ఇక శాసన సభ్యులకు ఎక్కడ రక్షణ వుంటుంది.

Mr. Speaker :—I realise your difficulty. Please maintain the dignity of the House.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూరు) :—జూరాల ప్రాజెక్టు క్రింద పోయిన ల్యాండ్స్‌కు 5 ½ కోట్ల రూపాయలు జమ చేయడం జరిగింది. కాని స్పెషల్ కలెక్టరుగాని, డిప్యూటీ కలెక్టరుగాని తొమ్మిది నెలలు అయినా ఎలాంటి చర్యా తీసుకోలేదు.

Mr. Speaker:—Irrigation Minister will contact you. If it is not solwed, I will again consider it.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి :—నీటి తీరువా పెరగడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై రూల్ 304 క్రింద నోటీసు ఇచ్చాను. దానిని అడ్మిట్ చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker :—You kindly contact your Floor Leader as well.

శ్రీ కె. లక్ష్మీనారాయణ (పెదకూరపాడు) :—గత మూడు సంవత్సరాలుగా గుంటూరు జిల్లాలోని టేల్ ఎండ్ ప్రాంతాలలో కాలువలు పగిలిపోయి, పూడిపోయి వున్నా వాటిని రిపేర్ చేయించడం జరగలేదు. గత ఏడు సంవత్సరాలుగా రామారావుగారు కాలువల మరమ్మత్తులకై ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదు. రైతుగురించి ఆలోచించకుండా వున్నారు.

మిస్టర్ స్పీకర్ :—ఎవరి పేరు పేర్కొనే వీలు లేదు. మీరు గవర్నమెంట్‌ను క్రిటిసైజ్ చేయవచ్చు. మీరు చెప్పింది మినిష్టరుగారు నోట్ చేసుకొన్నారు, దయచేసి కూర్చోండి.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు
శ్రీ పునుసుదాటి కోటేశ్వరరావు మరియు
శ్రీ బొడ్డ ఆదినారాయణ మృతి పట్ల సంతాపము.

శ్రీ పి. సుధీర్ కుమార్ (మలక్‌పేట) :—అధ్యక్షా, ఈ వేళ ఆంధ్ర రాష్ట్రంలోగాని, మీ నియోజకవర్గంలోగాని, నా నియోజకవర్గంలోగాని-అన్ని చోట్లా వున్న సమస్య, కాలుష్యం సమస్య; గాలిలో కాలుష్యం, నీటి కాలుష్యం...

Mr. Speaker :—The Hon'ble Minister for Environment will make a note of it. It is really a serious matter. (At this stage several Members from Opposition as well as from the Treasury Benches were attempting to speak) Do not raise your hands. I appeal to all of you to co-operate with the Chair. There should be some end to this. I am going to Condolence Motions. With all the dignity and sincerety we must have to maintain silence. మరణించిన వారి పేర్లు, అసెంబ్లీలో వారికి సంబంధం వున్న విషయాలగురించి నేను చదివిన తరువాత రెండు నిముషాలు మౌనం పాటిస్తే సరిపోతుంది.

## సంతాప ప్రతిపాదనలు :

### (1) ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ మాజి సభ్యులు శ్రీ పునుగుపాటి కోటేశ్వరరావు మృతిపట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్ :—"ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ పునుగుపాటి కోటేశ్వరరావు మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నది.'

శ్రీ పునుగుపాటి కోటేశ్వరరావు :—ఒంగోలు నియోజకవర్గంనుంచి 1983, 1985 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలో శాసన సభకు ఎన్నికయ్యారు. ఆయన మృదుస్వభావులు, సహృదయులు. ఆయన గత సంవత్సరం అక్టోబరు 4వ తేదీన నిజాం వైద్య విజ్ఞాన సంస్థ ఆసుపత్రిలో గుండెపోటుతో మరణించారు. ఆయన వయసు 48 సంవత్సరాలు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాము.

### (2) ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ బొత్స ఆదినారాయణ మృతిపట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్ :—"ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ బొత్స ఆదినారాయణ మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ బొత్స ఆదినారాయణగారు విజయనగరం జిల్లా భోగాపురం నియోజకవర్గం నుంచి 1957 నుంచి 1962 వరకు శాసన సభ్యులుగా వున్నారు. ఆయన స్వాతంత్ర్య సమరయోధులు. ఆయన 1942లో 'క్విట్ ఇండియా' ఉద్యమంలో

పార్టీలోని జైలుకు వెళ్ళారు. 1952లో సోషలిస్టు పార్టీలో చేరారు. 1989 డిసెంబరు 10వ తేదీన భోగాపురంలోని వారి స్వగృహంలో మరణించారు. ఆయన వయసు 72 సంవత్సరాలు. వారి ఆత్మకు శాంతి కలుగుగాక.

(3) ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ వి.వి. కృష్ణంరాజు బహద్దూర్ మృతిపట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్ :—"ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ వి.వి. కృష్ణంరాజు బహద్దూర్ మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది".

శ్రీ వి.వి. కృష్ణంరాజుగారు తూర్పు గోదావరి జిల్లా తుని నియోజక వర్గంనుంచి ఐదు సార్లు శాసన సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1952 నుంచి 1972 వరకు రెండు దశాబ్దాలపాటు శాసన సభ్యుడిగా కొనసాగారు. బుల్లి బాబుగా ఆయన అందరికీ చిరపరిచితులు. ఆయన 1989 డిసెంబరు 11న తేదీన తూర్పు గోదావరి జిల్లాలోని తునిలో మరణించారు. ఆయన వయసు 91 సంవత్సరాలు. వారి ఆత్మకు శాంతి చేకూరాలి.

(గౌ॥ సభ్యులు లేచి నిలబడి రెండు నిముషాలు మౌనం పాటించారు.)

## సభాసమక్షములో వుంచిన పత్రములు

Mr. Speaker:—All the papers are deemed to have been laid on the Table.

(1) G. O. Ms. No. 304 G.A. (Services–C) Dept. dt. 3-6-1989 : 9.40 గం. ఉ.

" A copy of the notification containing the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Rules, 1989 issued in G. O. Ms. No. 304, G. A. (Services-C) Dept., dt. 3–6–1989, in compliance with the requirements of sub-section (2) of Section 10 of the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Act, 1960."

(2) Annual Report of the Sponge Iron India Ltd., for the Yaer 1988-89 :

" A copy of the Annual Report of the Sponge Iron India Limited for the year 1988-89 together with the Audit Report and comments of the Comptroller and Auditor General of India, in compliance with Section 619-A (2) of the Companies Act, 1956."

(3) Consolidated Accounts and Review of the Audit Reports of Panchayat Samithis and Zilla Parishads for 1984-85:

" A copy of the consolidated Accounts and Review of the Audit Reports of Panchayat Samithis and Zilla Parishads for the year 1984-85 as required under Section 36 (4) read with Section 65 of the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals Act, 1986."

(4) G. O. Ms. No. 256. G. A. (Elecs. A) Dept. dt. 8-5-1989:

" A copy of the notification containing amendment to the Andhra Pradesh Legislative Assembly Members (Free transit by Railway) Rules. 1975 issued in G. O. Ms. No. 256, G. A.(Elecs.A) Dept.. dated 8-5-1989 as required under sub-section (3) of Section 13 of the Andhra Pradesh payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953."

(5) G. O. Ms. No. 442. G. A. (Elecs.A) Dept., dt. 1-8-1989 :

" A copy of notification containing amendment to the Andhra Pradesh Legislative Assembly Members (Free transit by A. P. S. R. T. C. Buses) Rules, 1979 issued in G. O. Ms. No. 442, G. A. (Elecs.A) Dept, dated 1-8-1989, as required under sub-Section (3) of Section 13 of the Andhra Pradesh payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953".

Mr. Speaker;—Now, Discussion on Motion on. Address by the Governor.

Sri Ch. Vidyasagara Rao:—Sir, under sub-rule (2) of Rule 302 a point of order may be raised in relation to the business before the House at the moment. "All the paper are deemed to have laid on the Table of the House". ఇందులో 1984–85 సంవత్సరంలో పంచాయతీ సమితుల, జిల్లా పరిషత్తుల సమీకృత లెక్కల సమీక్ష వుంది. ఈ రిపోర్టులో మీరు కరెక్షన్స్ ఎవరు చేశారో కాని, ప్రతి పేజ్‌లో కరెక్షన్స్ వున్నాయి. బేసిక్ రిపోర్టుకు పూర్తి భిన్నంగా కరెక్షన్స్ వున్నాయి. అదేకాకా, ఖరీదు చేసిన వైప్స్ అన్న చోట కరెక్షన్ చేసి దొంగతనం చేసిన వైప్స్ అని అన్నారు 'లైబ్రిరీ అనే పదం కరెక్టుచేసి ఇబ్రిజరీ' అన్నారు.

Mr. Speaker:— I will also look into it. I call the concerned Hon'ble Minister and discuss with him.

Sri Ch. Vidyasagara Rao:—Sir, you are kind enough to say this. But I request that the Hon'ble Minister may kindly be directed to take back this.

Mr. Speaker;—He will also go through it and will also go through. I will call the Hon'ble Minister to my chambers.

Sri Ch. Vidyasagara Rao:—It is a very serious matter. it is an insult to the House. అధ్యక్షా, మీరు మందలించాలి. సి. ఎ. గారు, మంత్రిగారు, ఎవరు కరెక్టు చేశారో చెప్పమనండి.

Mr. Speaker:—That is true. The concerned Minister is requested to go through it. We will meet in my chambers and sort out things as to how to do it.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:—అధ్యక్షా, హౌస్ ముందు పెట్టాలి.

Mr. Speaker :—The concerned Minister will discuss about this in my chambers. Immediately there is no need.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :—అధ్యక్షా, మీరు మందలించాలి, సంబంధిత మంత్రిగారిని లేదా గౌరవనీయులు రోశయ్యగారిని డైరెక్టు చేసి....

Mr.Speaker:—The concerned Minister will discuss in my chambers.

## సభా కార్యక్రమము

శ్రీ యన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, మా పాయింట్ ఏమిటి అంటే, గత సంవత్సరం రిపోర్టులు ఈ సంవత్సరం టేబుల్ మీద పెట్టే సాంప్రదాయం వుండాలి. 1984 ది ఇప్పుడు తెచ్చి పెడితే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ :—రిపోర్టులు సబ్ మిట్ చేయడంలో జరిగే డిలే విషయం ఛాంబర్స్‌లో కూర్చొని మాట్లాడదాము.

شری ابراهیم بن عبدالله مسقطی :— جنا اسپیکر صاحب اردو کی دشمنی کے زمانے میں همیں تمام پیپرس اردو میں دستیاب هوتے تھے لیکن اب اردو سے همدردی رکھنے کے باوجود بھی همیں اب ایوان میں اردو میں پیپرس نہیں دیئے جا رهے هیں -

مسٹر اسپیکر :— مجھے تھوڑا سانس لینے دیجئیے ضرور آپ لوگوں کو پیپرس اردو میں دیئے جائینگے -

شری ابراهیم بن عبدالله مسقطی :— هم کو بھی سارے مسائل سمجھنا هے اسلئے چاهیئے که همیں تمام پیپرس اردو میں سپلائی کرنا ضروری هے -

مسٹر اسپیکر :— میں آپ سے گذارش کرتاهوں که مجھے تھوڑا سٹ رائٹ تو هونے دیجئیے - میں تمام پیپرس آپ لوگوں کو اردو میں سپلائی کراونگا - میں یه وعده کرتا هوں - آئنده سیشن سے ضرور هر چیز آپ کو اردو میں سپلائی کی جائیگی - آپ تھوڑا انتظار کیجئیے -

గవర్నరు ప్రసంగమునకు ధన్యవాదములు తెలిపే ప్రతిపాదనపై చర్చ:

శ్రీమతి యన్. రాజకుమారి (వినుకొండ) :— అధ్యక్షా, అతి ప్రధానమైన సమస్య. ముఖ్యంగా ఆంధ్రదేశంలో ప్రజా జీవితంలో నిత్యం అవసరమైన సమస్య. మంచినీటి సమస్య. గవర్నర్ గారు తమ ప్రసంగంలో, ఈ సమస్యను త్వరిత గతిని తీరుస్తామనీ, అన్ని గ్రామాలకూ మంచినీటి సౌకర్యం కల్పిస్తామనీ, ఇప్పుడున్న లోటును తీరుస్తామనీ హామీ యిచ్చారు. చాలా సంతోషం. ఈ సమస్య ఎంతో వుధృతంగా నేడు వున్నది. ఆంధ్రప్రదేశ్ లో, ముఖ్యంగా గుంటూరు జిల్లాలోని వినుకొండ ప్రాంతం రాయలసీమ ముఖ ద్వారంలో వున్నది. నేను ప్రజా ప్రతినిధిగాను, దైవ దర్శనం కోసం కూడా రాయలసీమలో పర్యటిస్తూ వుంటాను. గతంలో, రాయలసీమలోనే నీటి కొరత వున్నదనీ అనుకునే దాన్ని. నేను వినుకొండ నియోజక వర్గ నుండి పోటీ చేయడం వల్ల ఎన్నికలకు ముందు, ఎన్నికల తరువాత కూడా నియోజక వర్గంలో పర్యటన చేసినప్పుడు, అక్కడ నీటి కొరత ఎంతో హృదయవిదారకంగా వుండడం గమనించాను. సేద్యపు నీటి సమస్య విషయం ప్రక్కకు పెట్టినా, ముఖ్యంగా త్రాగు నీటి సమస్య ఎంతో హృదయవిదారకంగా వుంది. ఎంతో ముఖ్యమైన విషయాలను గురించి మాట్లాడుతున్నాను. (సభ్యులను వుద్దేశించి) సభ్యులంతా నిశ్శబ్దంగా వుంటే బాగుంటుంది.

శ్రీ బి. బాల్ రెడ్డి (కారవాన్) :— అధ్యక్షా, ఏదయినా వుంటే స్పీకర్ గారికి చెప్పాలి. సభ్యులతో డైరెక్టుగా చెబితే ఎట్లా?

(Interruptions)

Mr. Speaker :— I earnestly appeal to you that no Hon'ble Member will have the right to answer another Hon'ble Member Please co-operate ప్రొవొకేటివ్ సెంటెన్సెస్ వాడి, వారిని మీద పడేసుకుంటే కష్టం.

(నవ్వులు)

శ్రీమతి యన్. రాజకుమారి:— గ్రామీణ వాతావరణంలో నిత్యం కనబడే దృశ్యాలు కొన్ని వుంటాయి. కుళాయిల దగ్గర బిందెలు, తప్పేళాలు, బకెట్లు, క్యూలలో చూస్తూ వుంటాము. జనం కావిళ్ళతో నీళ్ళు మోసుకు రావడం చూస్తూ వుంటాము. సహజంగా కనబడే ఈ దృశ్యాలను చూసే అయ్యో పాపం అనుకుంటూ వుంటాము. సాధారణంగా ఎద్దు, గేదెల మీద కాడి వేస్తేనే అర్రి అంటే వాటి మెడల మీద నల్లగా కాయలు కాస్తాయి. ఆ విధంగా మనుషులు తమ భుజాల మీద కావళ్ళు మోసీ, మోసీ, భుజాల మీద నల్లగా కాయలు కాస్తున్నాయి. మహిళలు తమ నెత్తి మీద బిందెలు మోసీ, మోసీ, జుట్టు వూడి పోయి నెత్తిన కాయలు కాసే పరిస్థితి వుంది. వారు మురికి గుంటలలోని నీరు త్రాగడం చూశాను. పాచి పట్టిన నీరు త్రాగడం చూశాను. త్రాగడానికి మంచినీరు దొరకనందున, అనారోగ్యం పాలు కావడం జరుగుతోంది ఈ సమస్య గత ఏడు సంవత్సరాలుగా ఎంతో వుధృతంగా వుంది. అయినప్పటికి ఈ సమస్యను పరిష్కరించడం జరుగలేదు. అందువలన, ఈ ప్రభుత్వం అయినా ఈ సమస్యను త్వరితగతిని పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను.

విద్య విషయం తీసుకుందాము. విద్య విషయంలో ఈ ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందనీ, విద్యా ప్రమాణాలను పెంపొందిస్తుందనీ, విద్య యొక్క గౌరవాన్ని చాటుతుందనీ ఆశిస్తున్నాను. ఎందుకంటే, ఈ నాటికి కూడా చెట్ల క్రింద చదువు నేర్పే పరిస్థితి వుంది. మనం నాగరికత పెరిగిందనే, విద్యను పెంపొందించామనీ చెబుతున్నాము. పాఠశాలలకు సరియగు భవనాలు కానీ, ఫర్నిచర్ కానీ నేటికి లేవు. ముఖ్యంగా కొన్ని పాఠశాలల్లో టీచర్సే వుండడం లేదు. ఈ విషయంలో చాలా చోట్ల నుండి ఫిర్యాదులు కూడా వస్తూ వుండడం మనం చూస్తున్నాము. జూనియర్ కాలేజెస్‌లో లెక్చరర్స్ లేరు. పాఠశాలల్లో టీచర్సు లేరు. ఎందుకు ఇలా జరుగుతోందని అడుగుతే, పల్లెటూళ్ళకు వెళ్ళి పని చేయడానికి టీచర్సు యిష్టపడడం లేదు. పల్లెటూళ్ళకు దారి సౌకర్యం లేదు. ప్రయాణ సౌకర్యం కూడా వుండడం లేదని టీచర్స్ అంటున్నారు. ఒక దానితో మరొక దానికి లింక్ వుండడం వల్ల ఉపాధ్యాయులు కూడా బాధలు పడుతున్నారు.

"గురు బ్రహ్మ, గురుర్విష్ణు,
గురు స్సాక్షాత్ పరబ్రహ్మ.
తస్మై శ్రీ గురు వేనమః"

అంటూ శ్లోకాలు చదివారే తప్ప గురువుల సమస్యలను అర్థం చేసుకోవడం లేదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు :—అధ్యక్షా, "గురు దేవో మహేశ్వరా" అనేది చెప్పలేదు.

శ్రీమతి యన్. రాజకుమారి :—అధ్యక్షా, గురువుల సమస్యలను అర్థం చేసుకోవడ లేదు. నేను ఉపాధ్యాయుని భార్యగా మాట్లాడుతున్నాను అని అనుకోకుండా వుంటే కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. ఉపాధ్యాయుల్లో అవినీతి వుండదని నేను అనుకుంటున్నాను. వారు ఉపాధ్యాయులుగా విద్యా దానం చేస్తారే తప్ప వారిలో అవినీతి వుండదు. అందువల్ల వారు స్వంత ఊరిలో టీచర్సుగా వున్నా ఫరవాలేదు. ఒక వేళ మార్చినా స్వగ్రామానికి దగ్గరలో వేసినప్పటికీ ఫరవాలేదు. స్వంత ఊరు, స్వంత మండలం, స్వంత డివిజన్ కూడా కాదని మరొక చోట వేసినప్పుడు, వారు మానసిక క్షోభకు గురి అయి పాఠాలను సరిగా చెప్పలేక పోతున్నారు. కూర్చోడానికి కుర్చీ, సరి అయిన స్కూల్ బిల్డింగ్, ఏమీ వసతులు లేకపోవడం వల్ల కూడా ఉపాధ్యాయులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించలేక పోతున్నారు. అందువల్ల ఉపాధ్యాయులకు కావలసిన సౌకర్యాలను సమకూర్చవలసిందిగా కోరుతున్నాను. చెట్లు, పుట్టల క్రింద చదవడం వల్ల విద్య చాలావరకు దెబ్బతినే పరిస్థితి వుంది. యువతరాన్ని రాజకీయాలలోకి లాగడం కూడా జరుగుతోంది. వారికి రాజకీయ శిక్షణ యివ్వడానికి, లేదా పార్టీ పేరుతో, వర్గాల పేరుతో దాడులు చేయడానికి యువతరాన్ని ప్రోత్సహించే దానికంటే, యువతరాన్ని సరి అయిన మార్గంలో పెట్టడానికి ప్రయత్నించాలి. ముందు విద్య, తరువాత రాజకీయం, ఆ విధంగా వుండాలి. యువతరం ఓటు హక్కు వుంటే

(కొనసాగుతున్నది.)

ఉపయోగించుకోవచ్చునే కాని, ముందు విద్య పట్ల శ్రద్ధ వహించాలి. విద్యార్థులను సక్రమమైన దారిలో పెట్టి, విద్యా ప్రమాణాలను పెంచవలసి వుంటుంది. ఉపాధ్యాయులకు కావలసిన అన్ని సౌకర్యాలను యివ్వాలి. విద్య నాగరికతను పెంపొందిస్తుంది. మన దేశానికి విద్య చాలా అవసరం. విద్య భావి భారత పౌరులను సక్రమ మార్గంలో తీర్చి దిద్దుతుంది. డాక్టర్లను, ఇంజనీర్లను, శాస్త్రవేత్తలను తయారు చేస్తుంది. అందువల్ల విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి సరియగు సౌకర్యాలను సమకూర్చడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. గత ప్రభుత్వ హయాంలో అనేక ప్రైవేటు కాలేజెస్ దెబ్బతిని వున్నాయి. ప్రస్తుతం, ప్రైవేటు కాలేజెస్ పెడతామనే వాడు డే లేకుండా పోయాడు. సిద్ధార్థ మెడికల్ అండ్ ఇంజనీరింగ్ కాలేజ్, కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ కాలేజ్, అంతే కాకుండా అనేక జిల్లాలలో వున్న అనేక ప్రయివేట్ కళాశాలలను గత ప్రభుత్వం హస్తగతం చేసుకోవడం, అనేక
9-50 గం. ఉ. ఆంక్షలను విధించడం వల్ల అవి ఆగిపోయాయి. ప్రభుత్వం హాండ్ ఓవర్ చేసుకుని పూర్తి చేశారా అంటే అది కూడా లేదు. ఈనాడు ఆంధ్రరాష్ట్రంలో చదువుకున్న అనేక మంది విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లడం, కోటాను కోట్ల డబ్బు అంతా ఇతర రాష్ట్రాలకు చెందడం జరిగిందే తప్ప అనేక ప్రైవేట్ కళాశాలలు దెబ్బతిన్నాయి.

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధరరావు :—క్యాపిటేషన్ ఫీజు ఇంట్రడ్యూస్ చేయాలని అడుగుతున్నారా ? మాకు అర్థం అయ్యేటట్లు చెప్పండి....

శ్రీమతి ఎస్. రాజకుమారి :—అయ్యా, విద్యాధరరావుగారు, గౌరవ శాసనసభ్యులు...ఒక్క నెలలో జరిగిన సంఘటనలకు 80 గ్లాసుల నీరు త్రాగి 8 గంటలు మాట్లాడారే ? 7 సంవత్సరాల లోపల ఎన్నెన్ని......

Mr. Speaker :–If any Member interrupted you and questioned an if you have answered him, bis purpose is served. Do not answer his question at all.

శ్రీమతి ఎస్. రాజకుమారి :—ఈ విధంగా విద్య అంతా దెబ్బ తినిపోయింది గత ప్రభుత్వంలో. ఈ ప్రభుత్వంలో అయినా ప్రైవేటు కళాశాలలను ప్రోత్సహించడానికి, అలాగే ప్రభుత్వ కళాశాలలను సక్రమంగా నిర్వహించడానికి ఉపాధ్యాయులను, ఎప్పటికప్పుడు లేని లోటును భర్తీ చేసి యీ విధంగా సౌకర్యాలను కలిగించాలని కోరుతున్నాను. ఇకపోతే, నిరుద్యోగ సమస్య ఎంతగానో పెరిగి పోయింది అంటే, పరిశ్రమలు లేక కొంత పెరిగింది ? యూత్ అంతా కూడా ఉద్యోగాలు లేక అటు చదువుకున్నారు కాబట్టి వ్యవసాయం చేయలేక తల్లిదండ్రులకు భారంగా ఉండి, వివాహం కాక వారి కాళ్ళమీద వారు నిలువలేక ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఉన్నది. అంతేకాకుండా గత ప్రభుత్వం అనేక పేపర్లలో ప్రకటించింది. తెలుగుదేశం పిలుస్తోందిరా, ఉద్యోగం

ఇన్స్పెక్టిరా అంటూ ప్రకటించింది. అనేక మంది నక్సలైట్స్‌తో కలిసిపోయిన వారు వస్తున్నారు అని రోజూ పేపర్లలో హోం మినిష్టరుగారు పరిచయం చేయడం జరిగింది. దాన్ని చూస్తేనాకు ఏమి అనిపించింది అంటే నక్సలైట్లు అంటే, ఎవరో భయంకరమైన, బందిపోట్లు, దొంగలు అని చిన్నప్పుడు నాకు తెలియనప్పుడు అనుకునేదాన్ని. మీసాలు పెద్దగా ఉంటాయి, పెద్దగా ఉంటారని అనుకున్నాను కాని, పోటోలు చిన్న పిల్లలు, నిరుద్యోగంతో ఇబ్బంది పడేవారి లాగా కనిపించారు. ఉద్యోగం ఇస్తున్నాంరా, లక్ష రూపాయలు ఇస్తున్నాంరా, వచ్చేయండంటూ ప్రకటనలు చేశారు. నిరుద్యోగ సమస్య ఎక్కువ అయిపోయి నక్సలైట్లులాగా వెళిపోయారా? లేక ఆకలికి తాళలేక నక్సలైట్స్‌లలో కలిశారా అనే అనుమానం కూడా నాకువచ్చింది......

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. రామకృష్ణా రెడ్డి :—ఈ విధంగా మాట్లాడడం సమంజసంగా లేదు. మీసాలు ఉండేవారు అంతా నక్సలైట్సు కాదు. నేను చిన్నప్పుడు భయపడేదాన్ని అనడం ఎంత మాత్రం సమంజసంగా ఉంటుందో ఆలోచి చాలి ? మీసాలు ఉన్నవారు నక్సలైట్లు కాదు, దొంగలు కాదు ప్రజాప్రతినిధులే...అది రికార్డు నుంచి తొలగించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—దయచేసి మీరు కూర్చోండి....మీరు అంత గట్టిగా మాట్లాడితే ఎవరు కూడా వినలేరు. సహించుకోవాలి, సహనం కావాలి. మీ లీడర్ హౌసులో ఉన్నారు. ఏదైనా ఉంటే వారు అభ్యంతరం తెలుపుతారు. టైమ్ తక్కువగా ఉన్నది. సహకరించండి, తాము దయచేసి కూర్చోండి. అందరూ నవ్వారు, అందరు విన్నారు.

శ్రీ ఎన్. రామకృష్ణా రెడ్డి :—అధ్యక్షా, మీసాలు ఉండే వారు కూడా ఈ సభలో ......

(Sri. N. Raghuma Reddy was seen trying to speak)

Mr. Speaker :—You are the next speaker. By standing you are simply wasting time. Please be seated.

శ్రీమతి ఎన్. రాజకుమారి :—నేను చిన్నప్పటి ఉదాహరణ చెప్పాను, అధ్యక్షా.........

మిస్టర్ స్పీకర్ :—అంత సమయం లేదు. గవర్నరుగారి స్పీచ్ ఎంత బ్రీఫ్‌గా ఉందో మన స్పీచ్ అంతే బ్రీఫ్‌గా ఉంటే బాగుంటుంది.

శ్రీమతి ఎన్. రాజకుమారి :—అధ్యక్షా, మీసాలు మా బాపిరాజు గారికి కూడా ఉన్నాయి. ఇంకా పెద్దగా మీసాలు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ :—దయచేసి సబ్జక్టు మీద చెప్పండి? వ్యక్తిగత ద్వేషాలు, ఎలక్షన్స్‌లో మిగిలిపోయిన కోపం అంతా ఇక్కడ తియ్యడానికి వీలు లేదు. టైమ్ కూడా అయిపోయింది. రెండు నిమిషాలు ఉంది.

శ్రీమతి ఎన్. రాజకుమారి :—సహజమైన భాషలోనే మాట్లాడుతున్నాను. కోపంతో కాదు. సోదర సభ్యులకు ఎందుకు కోపం వచ్చిందో.... నేను సినిమాలు బాగా చూస్తాను. దొంగలను అలాగే చూపిస్తారు. కావాలంటే అన్నగారు ఇక్కడే ఉన్నారు అడగండి. బందిపోట్లను అలా చూపిస్తారు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ :—మీరు సబ్జక్టు మీద చెప్పండి....

శ్రీ ఎన్. రామకృష్ణా రెడ్డి :—ఇంకా పొడిగిస్తుంటే ఎట్లా?....

మిస్టర్ స్పీకర్ :—అభ్యంతరకరమైన విషయాలకు నేనే సమాధానం చెప్పుతాను. కోపరేట్ చేయండి. సబ్జక్టు మీద మాట్లాడండి. రెండు నిమిషాలున్నాయి.

శ్రీమతి ఎన్. రాజకుమారి :—లేదు అధ్యక్షా, 5 నిమిషాలు ఉన్నది. ఒక్కనెల పరిపాలనకు 30 గ్లాసుల నీరు త్రాగి మూడు గంటలు మాట్లాడారే, 7 సంవత్సరాల్లో...

Mr. Speaker :—I am Sorry Madam, Whenever the Floo leader or leader of the opposition speaks the g neral tradition is that we do not ring the bell and stop them because they represent their respective parties. కనుక మీరు ఓర్చుకుని ఉండాలి. టైమ్ అంతపాడు చేసుకుంటున్నారు. మీరు ఫస్టు టైమ్ లెజిస్లేటర్ కాదు; సెకండ్ టైమ్ లెజిస్లేటర్. సబ్జక్టు మీద చెప్పండి? వినిపించే బాధ్యత మాది.

శ్రీమతి ఎన్. రాజకుమారి :—ఈ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేస్తుందని, యీ విధంగా యువతరాన్ని తప్పుదారి పట్టకుండా ప్రయత్నం చేస్తుందని భావిస్తున్నాను వారి కాళ్ళమీద వారు నిలువడానికి స్వయం ఉపాధి పథకాల ద్వారా, చిన్న పరిశ్రమల ద్వారా లేక వ్యవసాయ పరంగా గానీ అభివృద్ధి చేస్తే చదువుకున్న వారికి ఉద్యోగాలు పెంచడానికి, వారిని ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నాను. స్త్రీల గురించి మాట్లాడవలసిన అవసరం ఎంతైనా ఉంది. టైం ఇవ్వాలని కోరుతున్నాను, "కలకంఠి కన్నీరు ఒలికిన ఇంటిలో సిరి ఉండదు" మీరు తరచుగా వినే ఉంటారు. స్త్రీలను అన్నపూర్ణ, లాంటివారు, మహాలక్ష్మిలాంటివారు అని అంటున్నారు. ప్రతి పురుషుడికి తల్లిగా, చెల్లిగా, జీవిత భాగస్వామిగా అనురాగం పండించేటటువంటి ఆత్మీయురాలిగా ఉంటుంది. ఈనాడు ఓటర్లలో సగభాగం స్త్రీలున్నారు. ఒక పార్టీని బ్రతికించినా, మరొకపార్టీని మట్టి కరిపించినా ఓటర్లుగా సగభాగం స్త్రీలు ఉంటున్నారు అధ్యక్షా, ఇవాళ వారికి ఆస్తిలో సమాన హక్కు-

కొనసాగిస్తున్నందుకు చాలా సంతోషము. అలాగే, స్త్రీలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, రక్షణ కల్పించాల్సిన అవసరం కూడా ఉంది. కాని గత 7 సంవత్సరాలలో ఎంతగా ఆడపడుచులు అత్యాచారాలకు గురి అయ్యారో ఒకసారి గుర్తు చేస్తున్నాను. గన్నవరం విమానాశ్రయ నుంచి ఇక్కడ గండిపేట దాకా, నిడమూరు నుంచి నిమ్మకూరు, నరసారావు పేట నుంచి నాచారం దాకా—హైదరాబాదులో ఎక్కడ కూడా ప్రయాణంలోనే కాదు, పోలీసు స్టేషన్ లేదు. రాత్రి లేదు పగలు లేదు పిల్లలు పెద్దలు అందరు కూడా మానభంగాలకు గురిఅయిన సంఘటనలు గుర్తు చేస్తున్నాను. వరకట్న చావులు కూడా ఎక్కువయ్యాయి. మనసు, మనస్తత్వం మారాలి. చట్టాలు కూడా సరైన పద్ధతిలో అమలు అయినప్పుడు, శిక్ష బలంగా లేనప్పుడు అనేక మంది దోషులను రెకమండేషన్స్‌పై విడుదలచేయడం వల్ల అన్యాయం జరుగుతుంది, అటువంటివి జరుగకుండా యీ ప్రభుత్వం చూడాలని కోరుతున్నాను. పవిత్రమైన చార్మినార్ నుంచి నలుగురు ఆడపడచులు దూకి చనిపోతే సానుభూతి వాక్యం చెప్పలేని స్థితిలో గత ప్రభుత్వం ఉండేది ఒక్కరోజు నలుగురు అమ్మాయిలు దూకి చనిపోయారు. వరకట్నం చావులు ఏమిటని ఒకసారి ఆలోచించాలి. ఆడపడుచుల మీద అత్యాచారాలు ఆగాలి అని కోరుకుంటున్నాను. వారికి రక్షణ కల్పించాలి. ఇక పోతే ప్రయాణ సౌకర్యాలు మెరుగుపరచాలి. గత ప్రభుత్వంలో ఆర్. టి. సి. వారు చాలా లాభాలు వచ్చాయని చెప్పారు. పాడు అయిన బస్సులు బాగు చేయించుకోక, రోడ్లు బాగులేక బస్సులు ఆగిపోతే, ప్రయాణ సౌకర్యాలు సుఖంగా లేక ఆర్. టి. సి. కి లాభాలు వచ్చాయంటే ప్రయాణికునిపై ఎక్కువ భారం వేయడం వల్ల, బస్సులను ప్రతి గ్రామానికి అందుబాటులో లేకపోవడం వల్ల, ఆదాయం వచ్చిందో ఏమో నాకు తెలియదు. కాని, యీ ప్రభుత్వం అయినా ప్రయాణీకుల సౌకర్యాలను పెంపొందించాలని కోరుతున్నాను. కేంద్రంతో సామరస్యంగా ఉండడం చాలా సంతోషంగా ఉంది. గత ప్రభుత్వం చాలాసార్లు కేంద్రం మిథ్య అనడం జరిగింది. ఏది సంబంధంలేదనడం ఏదో ఘనకార్యం చేస్తే మేము చేశాము, చేయలేకపోతే కేంద్రం డబ్బు ఇవ్వలేదనడం గత ప్రభుత్వానికి అలవాటుగా ఉండేది. కాని యీ ప్రభుత్వంలో కేంద్రంలో గవర్నమెంటు వేరే, ఇక్కడ ప్రభుత్వానికి సంబంధించిన పార్టి కాక పోయినా పార్టీతో నిమిత్తం లేకుండా కేంద్రప్రభుత్వమైనా, రాష్ట్ర ప్రభుత్వమైనా మనదే—మొదట భారతీయులం తరువాత ఆంధ్రులం. కేంద్రంతో సహకరించవలసిందే. ప్రజా నిర్ణయాలను శిరసావహించవలసిందేననే మాటను ప్రతి ఒక్కరు ఒప్పుకోవాలి. అంత మంచి నిర్ణయం తీసుకొని కేంద్రంతో సామరస్యం నెలకొల్పుతున్నందుకు ముఖ్యమంత్రిగారు శ్రీ చెన్నారెడ్డిగారికి యీ రాష్ట్ర మంత్రివర్గానికి, తోటి శాసనసభ్యులకు ధన్యవాదాలు తెలుపుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంలో నేను ఆశించింది ఏమిటంటే కాంగ్రెసు ప్రభుత్వం తమ ఎన్నికల ప్రణాళికలో చెప్పింది, కొన్ని అంశాలను ప్రధానంగా అమలు జరిపే విషయం—యీ సంవత్సరం ఎంత

వరకు అమలు జరుపుతారో పేర్కొంటారని అనుకున్నాను. ఆ భాగం వదిలేశారు. అది నాకు చాలా విచారకరంగా కనిపించింది. వారు ఎన్నికల ప్రణాళికలోని రెండేరెండు అంశాలను పెట్టారు—ఒకటి కౌన్సిల్‌ను పునరుద్ధరించడం, ఇంకొకటి విలేజ్ ఆఫీసర్స్‌ను తీసుకువస్తున్నామని అలాగే మండలాల రద్దు అనే సమస్యను మాత్రం అందులో చేర్చారు.

10-00 గం. ఉదయం Mr. Speaker:—May I know which Minister is taking down the notes?

Sri K. Rosaiah :—Mr. Samarasimha Reddy is making a note.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— ముఖ్యమంత్రిగారు సభకు రాలేదు, అసలు ఇక్కడ ఉన్నారా, లేదా ?

Mr. Speaker:—I was told that flights have been cancelled and as such he could not come. I will see that all the points raised by the Hon. Members are taken note of by one of his Cabinet colleagues.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఒక ఎష్యూరెన్స్ ఇవ్వబడ్డది...ఎంట్రీ టాక్స్ రద్దు చేస్తామని చెప్పి వారు తమ ఎన్నికల ప్రణాళికలో పెట్టారు. అసలు అది ఉందా, లేదా అన్నది రోశయ్యగారు చెప్పాలి. నీటితీరువా, విద్యుచ్ఛక్తి సెస్‌లను కనీస స్థాయికి తగ్గిస్తామని ఎన్నికల ప్రణాళికలో చెప్పారు. అలాగే కనీస స్థాయికి తగ్గిస్తామని, ప్రయత్నం చేస్తామని చెప్పినవి ఉన్నాయా, లేవా? ఇట్లాంటివి ఏమీ చెప్పకుండా ఇందులో వారు చెప్పినది మండలాల రద్దు అంటే ఇది ఎన్నికల ప్రణాళికలో చెప్పలేదు. ఈ పటేల్ పట్వారి వ్యవస్థను తీసుకువస్తామని ఎన్నికల ప్రణాళికలో చెప్పలేదు. చెప్పినవి ఇందులో తీసుకురాలేదు, వదిలేశారు. అందులో చెప్పనవి, వదిలేసినవి తీసుకురావడములో అవసరం ఏమి ఉందో దయచేసి చెప్పమని కోరుతున్నాను. విద్యుత్ రంగములో మళ్ళీ స్వయంసమృద్ధి సాధించిన పరిశ్రమలను నడిపేటట్లు చేస్తామని చెబుతున్నారు, అది ఎలా సాధ్యం? 1982-83 లో తలసరి వాడకం మన రాష్ట్రములో 143 యూనిట్స్—ఆల్ ఇండియా ఏవరేజ్ కంటె తక్కువ. 1989 వచ్చేసరికి 214 కి పెరిగింది. ఇది ఆల్ ఇండియా ఏవరేజ్ కంటె ఎక్కువ అంటే ఆల్ ఇండియా ఏవరేజ్ కంటె ఎక్కువ వాడకం. 1982-88 లో 10,246 మిలియన్ యూనిట్స్ ఉత్పత్తి చేశారు. 7,100 మిలియన్ యూనిట్స్ మాత్రమే పంచారు. అంటే 3 వేల చిల్లర మిలియన్ యూనిట్స్ అలాగే పెట్టి ఉంచారు. ఈ నాటికి వచ్చేసరికి 14,143 మిలియన్ యూనిట్స్ ఉత్పత్తి చేసి 17 వేల మిలియన్ యూనిట్స్ పంచుతున్నారు. అంటే ఉత్పత్తి అయిన దానికంటే 3 వేల మిలియన్ యూనిట్స్ అదనంగా పంచబడుతున్నది. ఇటువంటప్పుడు మరి నాకు అర్థం కానిది ఏమిటంటే మరి ఈ పరిస్థితిలో విద్యుత్ రంగములో స్వయంసమృద్ధి సాధించి పరిశ్రమలను అభివృద్ధిపరుస్తాము అంటే అనాడు చేసినట్లుగా ఉత్పత్తిచేసి

ఖర్చుపెట్టకుండా స్వయంసమృద్ధి చేయడమా — ఎలాగ చేయడం? తలసరి వంపకంలో ఎక్కువ చేయడానికి ఆస్కారం ఉంది. దీనిని దయచేసి చెప్పమని కోరుతున్నాను. పరిశ్రమల కాడికి వస్తే ఆనాడు 1982-88 లో రు. 20 కోట్లు ఖర్చు అయితే ఈ వేళ వచ్చేసరికి రు. 40 కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారు. 1988-89 రివైజ్డ్ ఎస్టిమేట్ ప్రకారం. అయినప్పుడు మరి మీరు ఇంకా ఎక్కువ ఖర్చు చేస్తారా అన్నది దయచేసి చెప్పమని కోరుతున్నాను.

ఇకపోతే యూనివర్శిటీస్‌కి అటానమీ ఇస్తామని చేపుతున్నారు. హర్షించ తగినదే ఆనాడు మాపార్టీ యూనివర్శిటీలు అటానమస్‌గా ఉండాలని చెప్పడం జరిగింది. మేము తప్పనిసరిగా అదే కోరుతున్నాము. కాని, ఇదే సందర్భములో మరోక మాట చెప్పారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఛాన్సలర్‌గా ఉన్న పద్ధతిని తీసేసి గవర్నర్‌గారిని ఛాన్సలర్‌గా పెడతామని చెప్పారు. ఇది ఎటూ ఉపయోగపడుతుంది. రాష్ట్ర ప్రజలందరు ముఖ్యమంత్రిగారిని ఎన్నుకున్నారు. ముఖ్యమంత్రి కాకుండా గవర్నర్ అంటే గవర్నర్ ఎక్కువా అన్నది చెపితే నేను అర్థం చేసుకుంటాను. మీరు ఒక మాట చెప్పవచ్చు. రాజకీయ వ్యవస్థ కాకుండా గవర్నర్ అంటే ఈవేళ గవర్నర్స్‌గా రాజకీయనాయకులనే ఎక్కువగా తీసుకువచ్చారు. వారి ఇష్టాఇష్టాలను అడగని విధంగా చేశారు. అటువంటప్పుడు ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి ఉండడం వల్ల నష్టమేమిటి. దానిని ఎందుకు మార్చాలో నాకు అర్థం కావడం లేదు. దీనికి నేను సమాధానం అడుగుతున్నాను.

ఇప్పుడు ప్రభుత్వం వారు గవర్నర్‌గారి ప్రసంగములో విద్య గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు. రాజ్యాంగములో ఉన్నటువంటి రైట్ ఎటుపోయె? రాజ్యాంగములో 6 నుంచి 14 సంవత్సరములు కలిగిన పిల్లలందరిని విద్యావంతులుగా చేస్తామని చెప్పి ఉంది. దాని గురించి ఇప్పటికీ ఒక్క మాట కూడా లేకపోవడం చాలా విచారకరం. అసలు ఇది ఎలా ఉన్నదంటే ఉన్న టీచర్స్ పోస్ట్స్ అన్నీ భర్తీ చేయవద్దని ఆర్డర్ వేసిపారేశారు. విద్యాకాడికి వస్తే ఎస్. సి., ఎస్. టి., బి. సి., ఇ. బి. సి. మొదలైన విద్యార్థులకు కనీసం స్కాలర్‌షిప్స్ కూడా ఇవ్వకుండా ఆపుచేసి పెట్టారు. ఇది విద్యపట్ల అభివృద్ధి చేసేటటువంటి పద్ధతా? విద్యను అభివృద్ధి చేయకుండా అసలు ఉన్నదాని అలాగే పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారా అన్నది చెప్పమని కోరుతున్నాను. అదే విధంగా మొన్న మిత్రులు మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. ఈ ప్రభుత్వం ఆనాడు 1982 లో రెవెన్యూ సర్‌ప్లస్‌తోటి అప్పచెప్పడం జరిగింది. కాని ఇప్పుడు రెవెన్యూలోటుతో అప్పచెప్పారు అని చెప్పారు. మరి వాస్తవంగా ఆనాడు రు. 182 కోట్లు రెవెన్యూ సర్‌ప్లస్‌తో అప్పచెప్పారు. ఆనాడు రు 182 కోట్లు రెవెన్యూ సర్‌ప్లస్ అయితే రు. 681 కోట్లు ప్లాన్ బడ్జెట్. ఈ వేళ రు 681 కోట్ల నుంచి రు. 1850 కోట్లకు ప్లాన్ పెరిగింది. అటువంటప్పుడు కొద్దిగా రు. 71 కోట్లు లోటు అనడం విచిత్రముగా

కనపడుతోంది. ఇది ఎద్దేవా చేసే విషయమా అని అడుగుతున్నాను. ఇకముందు ఎలా ఉంటుందో స్పష్టముగా చెప్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా వ్యవసాయం మీద మీరు ఖర్చు పెడతాము అని చెపుతున్నారు. ఈ వ్యవసాయం మీద తెలుగుదేశం ప్రభుత్వం ఎక్కువగా ఖర్చు పెట్టలేదని నేను అంగీకరిస్తున్నాను. మీరు పెట్టినది వారు పెట్టినది రెండూ చూసుకుంటే ఈ వ్యవసాయం మీద రెవెన్యూ, కేపిటల్ ఎక్స్‌పెండిచర్ రెండూ చూసుకుంటే 1982-83 లో కేపిటల్ ఎక్స్‌పెండిచర్ 4.8 శాతం ఖర్చుపెడితే ఈవేళ 1988-89 లో 4.8 శాతం ఖర్చు పెట్టారు. అలాగే 1989-90 బడ్జెట్‌లో 5.2 శాతం కేటాయించారు. మరి మీరు వ్యవసాయం అభివృద్ధి చేస్తామంటే మరి ఆనాటి 4 శాతం కంటె ఎక్కువ కేటాయిస్తారా అన్నది స్పష్టముగా చెప్పవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. అలాగే ఇరిగేషన్. ఇరిగేషన్, ఫ్లడ్ కంట్రోల్‌కి 1982-83 లో 84 శాతం పెట్టి కేపిటల్ ఎక్స్‌పెండిచర్ కింద ఖర్చు పెట్టారు. 1988-89 లో 69 శాతం ఖర్చు చేశారు. అదే విధంగా 1989-90 కి వచ్చే
10-10 గం. ఉదయం సరికి 66.5 శాతం బడ్జెటులో చూపారు. ఇది ఇంత కంటే పెంచుతారా? ఏ రూపంగా పెంచుతారు? ఆ నాడు ఇరిగేషన్‌కు పెద్ద ప్రాధాన్యత ఇచ్చామని, ఇప్పుడు కూడా ప్రాధాన్యత ఇస్తామని చెబుతున్నారు. 69 శాతం ఇయర్లీ ఎక్స్‌పెండిచరా? రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ రికరింగ్ ఎక్స్‌పెండిచర్‌ను పెంచడానికా అని ప్రశ్నిస్తున్నాను. అదే విధంగా రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ ఆ నాడు ఇరిగేషన్‌కు 6.9 శాతం ఉంది. ఈనాడు 1988-89 లో 11.2 శాతం అయింది. 1989-90 కి వచ్చేసరికి 8.4 శాతంకు వచ్చింది. ఈ విధంగా మొత్తము ఈ వ్యవసాయంలో నీటి పారుదల చూసినప్పటికీ కూడా వారు చెప్పినదానికి మొత్తం పడిపోయింది. బ్రహ్మాండంగా చేస్తామని వారు చెబుతున్న దానితో నేను ఏకీభవించలేక పోతున్నాను. ఎంత కేటాయిస్తారో చెబితేనే నేను చెబుతాను. లేకపోతే చెప్పడం కష్టం.

మూడవ విషయం. వ్యవసాయ కూలీలకు సంబంధించి గవర్నరుగారి ప్రసంగంలో ఒక్క మాట కూడా చెప్పలేదు. రాష్ట్రంలో వీరి జనాభా ఒక కోటి వరకూ ఉంది. కనీస వేతనాలు అమలు చేస్తారా లేదా? పాలసీ ఏమిటో చెప్పలేదు. వారికి గాను కాంప్రిహెన్సివ్ యాక్టు చేయాలని ఇదే శాసన సభ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. అయినప్పటికీ కూడా దానికి దిక్కు లేదు. కారణం ఏమిటి ?

ఇళ్ళ స్థలాలకు జి.వో. ఇచ్చామన్నారు. సంతోషం. దీని మీద బ్యాన్ తీసివేస్తామని రెవెన్యూ మంత్రిగారు చెప్పారు. దీనిని నేను తప్పకుండా హర్షిస్తున్నాను. కానీ అదే సందర్భంలో ఎంత డబ్బు కేటాయించారు? డబ్బు కేటాయించకుండా బ్యాన్ తీసివేస్తే మాత్రం ప్రయోజనం లేదు. సమరసింహా-రెడ్డిగారు ఆ నాడు ప్రతిపక్షంలో ఉన్నారు. ఆ నాడు గత శాసన సభలో

ముఖ్యమంత్రిగారితో పోట్లాడి, వాకవుట్ చేసిన సందర్భంలో, అవార్డు స్టేజిలో ఉన్న వాటికయినా కనీసం ఇవ్వండని చెప్పాము. ఈ ప్రభుత్వమయినా కేటాయిస్తారా? డబ్బు కేటాయించకుండా జి.వో. తీసివేస్తే ప్రయోజనం లేదు. కనుక దయచేసి, డబ్బు కేటాయించాలి. భూ సంస్కరణలకు మొదటి ప్రాధాన్యం ఇస్తామన్నారు. మొదటి ప్రాధాన్యత అంటే ఏమిటి? భూ సంస్కరణలకు సంబంధించి గత శాసన సభలో ఒక సవరణ వచ్చింది. ఒక సీలింగ్ భూమి మొత్తంగా కొన్నవాడికి—వారికే ఉంచుతామని వచ్చింది. దానిని బట్టి భూ సంస్కరణలు లేవు అనే అర్థం వస్తుంది. దీనినే అమలు చేస్తారా? మిగతా విషయాలు తిరగతోడడానికి సిద్ధమవుతున్నారు. దీని విషయం ఏమిటి? చెప్పాలి.

రైతుల సమస్యల గురించి కూడా ఏమీ లేదు. వ్యవసాయ కూలీల తరువాత రైతులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ప్రధానంగా వ్యవసాయం మీదనే ఆంధ్రప్రదేశ్ ఆధారపడి ఉంది. అటువంటప్పుడు వారికి ఈ ప్రభుత్వం ఇచ్చే మరిన్ని సౌకర్యాలు ఏమిటో చెప్పలేదు. ఉన్నవి ఉంచుతారో, తీసేస్తారో చెప్పలేదు. బియ్యం, బట్టల సదుపాయాలు ఉంచుతామని అన్నారు. కరెంటు స్లాబ్ గురించి చెప్పలేదు. రైతులకు ఎక్కువ కరెంటు ఇస్తారా అనేది చెప్పలేదు. ఇప్పటికే ఒక్కొక్క జిల్లాలో గవర్నమెంటు ఇచ్చిన వేల బావులు,—సి.బి. వెల్స్, ఇతర బోర్ వెల్స్‌కు కరెంటు సప్లయి చేయడానికి సంవత్సరాల తరబడి సమయం పడుతోంది. ఎన్నో వేల బావులకు ఇప్పటికీ కరెంటు లేదు. వారికి కరెంటు ఇస్తారా ?

అప్పులు రద్దు చేసే విషయంలో ఈ ప్రభుత్వ విధానమేమిటి ? కాంగ్రెస్ ప్రభుత్వాలే కొన్ని అప్పులు రద్దు చేశాయి. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది ఈ మధ్యనే ఎన్నికలు జరుగనున్న రాష్ట్ర ప్రభుత్వాలే అప్పులు రద్దు చేశాయి. కానీ ఈ ప్రభుత్వం ఏమీ ప్రకటించలేదు. ఇదేం శాస్త్రము ? తాము చెయ్యలేమని అంటారేమో ! రద్దుకు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకత చూపితే, ఒరిస్సాలో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వమే రూ. 12 వేల వరకూ రద్దు చేసింది. మహారాష్ట్ర, రాజస్థాన్ ప్రభుత్వాలు కరువు సహాయానికి ఇచ్చిన రూ. 8 వేల లోపల రుణాలు రద్దు చేశాయి చేనేత పని వారికి రూ. 15 వేల లోపల రుణాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు 1989 జూన్ వరకూ పేరిగి పోయిన భూమిశిస్తు బకాయిలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. మధ్యప్రదేశ్‌లో మూడు సంవత్సరాల కాలంలో ఒక సంవత్సరం నాచురల్ కెలామిటీ వస్తే, ఆ సంవత్సరం అప్పులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ ప్రభుత్వం అప్పుల రద్దు విషయం చెప్పలేదు. నేను చెప్పినవన్నీ కాంగ్రెసు ప్రభుత్వాలే. కేంద్ర ప్రభుత్వం చేస్తుందా లేదా అనే ప్రశ్నించి ఊరుకున్నారు కానీ క్లియర్‌గా చెప్పలేదు. స్పష్టం చేయాలి.

గిరిజన భూములకు సంబంధించి 'వన్ ఆఫ్ సెవెంటీ' ప్రకారంగా రక్షణ కల్పిస్తారా లేదా? చెప్పాలి. కోటి శాసన సభ్యులు నాగేశ్వరరావుగారు

చెప్పారు. వారు తెచ్చే సంపదను గిరిజన కార్పొరేషన్ వారు మధ్యదళారుల కంటే అన్యాయంగా దోపిడి చేస్తున్నారు. వారి రక్షణకు తీసుకునే చర్యలేమిటి? సక్రమంగా ధర ఇస్తారా? పెంచుతారా?

నిరుద్యోగులకు బ్రహ్మాండంగా సెట్విన్ ద్వారా ఉపాధి కల్పిస్తామని చెప్పారు. కల్పిస్తారో లేదో కానీ, వారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రతి రోజూ గోలే. మూతపడిన పరిశ్రమల సంగతేమిటని అడుగుతున్నాను. ఒక్క మాట దాని గురించి చెప్పలేదు. చెప్పకపోగా గుంటూరు భజరంగ్ జ్యూట్ మిల్లు మూసివేస్తామన్నారు. మొన్న నోటీసు ఇచ్చారు. కారణమేమిటి? క్రొత్తవి పెట్టకపోయినా, ఉన్న వాటినీ మూయడమేమిటి? నేత, గీత, బలహీనవర్గాల గురించి దొంతరలుగా మాటలు చెప్పారు. దీనికి ఏం చెబుతారు? నేతవారికి నూలుకు సబ్సిడీ ఇస్తారా? ఎంతవరకూ ఇస్తారు? సహకార సంఘాల ద్వారా ఇస్తామని చెప్పారు. ఎట్లా చేస్తారు? ఇంత వరకూ సహకార సంఘాలకు రిబేటు ఇస్తున్నా, మూల పడింది. ఆత్మహత్యలకు దారి తీసింది. పని లేకుండా, దిక్కులేకుండా ఇతర రాష్ట్రాలకు వలసపోయే పరిస్థితిని చూస్తున్నాము. దీనావస్థలో ఉన్నారు. నేత కార్మికుల గురించి ఏమీ చెప్పలేదు. గీత నేత అని ఊరికే అన్నారు. ఏం చేస్తారు? అబ్కారీలో వేలం పద్ధతిని రద్దు చేస్తారా? తెలుగుదేశం ప్రభుత్వం చెట్లపన్ను రెండున్నర శాతం పెంచినది రద్దు చేస్తారా? అసలేం చేస్తారు? చెప్పాలి.

(శ్రీ డి. శ్రీపాదరావు అధ్యక్షస్థానములో వున్నారు)

మండలాల రద్దు గురించి ఇదివరకు చెప్పలేదు. ఎన్నికల ప్రణాళికలో చెప్పని దానిని చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు మండలాల విషయంలో కుదిస్తామని చెబుతున్నారు. వారు చెప్పిన భాష ప్రకారమే మండల కార్యాలయాలలో బల్లలు లేవు, కుర్చీలు లేవు, కొన్ని మండలాలకు ఆఫీసు లేదు, సరైన సదుపాయాలు లేవు అంటున్నారు. 1100 మండలాలున్నాయి, అంతకుముందే 800 మండలాలకు ఆఫీసులున్నాయి. మరొక 300 మండలాలకు తహసిల్ ఆఫీసులు ఈ మధ్య కాలంలో పెట్టబడుతున్నాయి. సౌకర్యాలు కొంతవరకూ ఇచ్చారు. నాలుగు సంవత్సరాల లోపల వ్యవస్థ ప్రవేశపెట్టి, చెయ్యగలిగారు. మిగతా 400 మండలాలకి సంవత్సరానికి 100 మండలాలకు పెట్టినా సరిపోతుంది. ఒక ఆఫీసుకు గాను రు. 2 లక్షలు కావాలి. దానికి 10 శాతం వడ్డీ కట్టినా ఎంత అవుతుంది? సుమారు రు 20 వేలు కావాలి. అదే నెలకు రు. 1000తో ఒక అద్దె ఇల్లు దొరుకుతుంది. అద్దె ఇంట్లో ఆఫీసు పెడితే నష్టమేమిటి? ప్రజలకు దగ్గరగా ఉంటుంది. ఆ ప్రభుత్వం పెట్టింది, ఉంచము అనే పద్ధతిలో ఆలోచించరాదు. ప్రజలకు ఉపయోగంగా ఉంది. యధాతథంగా ఉంచండి. ఇప్పుడున్న మండల అధ్యక్షులకు సంబంధించి తమకు మెజారిటీ లేదని, మూడు సంవత్సరాల వరకూ వారందులో ఉంటారు కనుక వారిని తొలగించడానికి కారణం లేదు. కనుక ఆ వ్యవస్థను రద్దు చేస్తామంటారా?

ఓపెన్‌గా చెప్పమనండి. సంతోషిస్తాము. ఇళ్ళ నిర్మాణం ఎందుకు ఆపారు? బ్రహ్మాండంగా ఇళ్లు కట్టిస్తామన్నారు. ఇప్పుడు కట్టే ఇళ్లనే ఎందుకు ఆపారు? బి.ఎ.పి.లో మంత్రులు చెప్పారు. కొన్ని తప్పులు జరిగాయి. 20 ఎకరాలున్న వారికి కూడా ఇళ్లు ఇచ్చారు. స్కాటర్డుగా కట్టారు. కనుక ఆపామన్నారు. అటువంటి పరిస్థితి ఉంటే రూల్స్ ఉన్నాయి. కావాలంటే క్రొత్త రూల్స్ తీసుకురండి. కంటిన్యుయస్‌గా ఉన్న వాటిని ఉంచమనండి. స్కాటర్డుగా ఉంటే తీసేయమనండి. 5 ఎకరాల కంటే పైగా భూమి గల వారికి కేటాయిస్తే రద్దు చేయవచ్చు. అమలు చేసేవారు ఏ ప్రభుత్వం ఉన్నా, కలెక్టర్లే. వారే అమలు చేయాలి. వీరు స్వయంగా వెళ్ళి అమలు చెయ్యరు కదా? ఎలుకలు పడ్డాయని ఇళ్లు తగులబెట్టినట్లుగా ఉంది—మొత్తం ఆపు చేయండి అని 10–20 గం.
వారికి చెప్పడం వల్ల. మరలా మార్చిలో శాసన సభ సమావేశం అవుతుంది. ఉదయం మార్చి వరకూ ఆగితే మార్చిలో ఎట్లా పరిష్కారం అవుతుంది? మార్చి తరువాత కొత్త సంవత్సరం అవుతుంది. ఈ సంవత్సరం మంజూరు చేసిన ఇళ్లు కట్టకుండా పోతాయి. స్కాలర్‌షిప్స్ విషయం కూడా అంతే. ఆపు చేసినందువల్ల విద్యార్థులు చాలా నష్టపోతున్నారు కాబట్టి వెంటనే విడుదల చేయమని కోరుతున్నాను.

ఆర్.డి.ఆర్. పథకం ఉంది. పాస్‌బుక్స్ ఇప్పించే కార్యక్రమం గత ప్రభుత్వం వారు డిసెంబరు ఆఖరునాటికి పూర్తి చేస్తామన్నారు. కానీ ఇంతలో ఎలక్షన్స్ రావడం వల్ల ఆలస్యం అయింది. ఆర్.డి.ఆర్. పథకం గురించి ఆనాడు సమరసింహారెడ్డి గారూ, నేను కూడా కమీషనర్ గారితో ఎంతో చర్చించాము. ఆనాడు వారూ, నేను ఆ విషయంలో ఏకాభిప్రాయంలో ఉన్నాము. దానికి కమీషనర్ గారు అంగీకరించలేదు. ఇప్పుడు మంత్రివర్గంలో వారే ఉన్నారు. ఆర్.డి ఆర్. పుస్తకాలు రైతు చేతిలో పట్టా పాసు పుస్తకంగా ఉండాలి తప్ప కేవలం పాసు పుస్తకంగా ఉండడానికి వీలు లేదు. పట్టా వారి స్వాధీనంలోనే ఉండాలి, ఎందుకంటే ఎస్టిమేట్సు కమిటీలో రెండు సంవత్సరాలు నానా తంటాలు పడి ప్రతిపాదన చేస్తే అధికారులు దానిని అంగీకరించలేదు. పేరుకు మాత్రమే అన్న పద్ధతిలో కాక ఫుల్ ఫ్లెడ్జ్‌డ్‌గా రైతు చేతిలో ఉంటూ, స్వాధీన విధాన పట్టా అని తెలిపే విధంగా ఉండాలి. దానిలో పేర వాళ్లు ఎగిరి పోయే పద్ధతి ఉంది. ఈనామ్స్ అబాలిషన్ యాక్టు క్రింద పెట్టి చేయలేదు. అసైన్డ్ ల్యాండ్స్ ఇతరులకు మార్చినట్లు వ్యతిరేక చట్టం ఉంది కనుక, దానిని మార్చేయమని అంటే ఎలా? కొన్న వారి అర్హత ఆపి దానిని మార్చడానికి ఎందుకు అభ్యంతరం ఉండాలి. కనుక వాటిని ఏవిధంగా చేస్తారో దయచేసి చెప్పమని కోరుతున్నాను.

నీటి తీరువా అన్నది కూడా తీవ్రమయిన సమస్య. నీటి తీరువా పెంచి ఇవ్వాళ వసూలు చేస్తున్నారు. ఈరోజు సభ్యుల నోట వినబడింది. సభ్యులు చాలా మంది ఈ విషయం ఈ సభలో చెప్పడం జరిగింది. నీటి తీరువా పాత

రేటులో వసూలు చేస్తారా? లేక కొత్త రేటులో వసూలు చేస్తారా? లేకపోతే అధికారుల ఇష్ట ప్రకారం వసూలు చేస్తారా? కొత్త దానిని ఆపు చేయమని ఎందుకు చెప్పలేకపోతున్నారు. న్యూ రిక్రూట్‌మెంట్ ఆపుచేయమని చెప్పగలిగిన వాళ్లు, స్కూల్స్ ఆపుచేయమని చెప్పగలిగిన వాళ్లు నీటి తీరువా ఆపు చేయమని ఎందుకు చెప్పలేరు? గవర్నరు గారి ప్రసంగంలో ప్రణాళికలో చెప్పిన భాగాన్ని ఏమేరకు అమలు చేస్తారు? మిగతా వారిని విమర్శించడానికే పరిమితం అయితే అది అధికార పక్షంగా అనిపించుకోదు—ప్రతి పక్షంగా కనపడుతుంది. కేంద్ర ప్రభుత్వం వారు తాము వస్తే ఏ మేరకు అమలు చేయగలమని చెప్పారో దానిని ఆ మేరకు అమలుపరుస్తున్నారు. అమలుపరచే దానికి అది తన కార్యక్రమాన్ని కొంత ఆచరణ రూపంలో తీసుకువచ్చింది. అతి కొద్ది కాలంలోనే బిల్లుల రూపంలో పెట్టింది. ఈ కొద్ది కాలంలో మీరు ఏమి చేయగలరో, ఏమి చేయజాలరో అన్నది చెప్పడం పోయి, ఏదో దండకం చదివినట్లు—గీత, నేత, బలహీన వర్గాల వారికి చేస్తామని చెప్పడమేనా? ఏ ఏ సౌకర్యాలు కలగజేస్తారు? కేవలం మాటలు చెప్పి ఊరుకుంటారా?

ఇక శాంతిభద్రల విషయం చెప్పడానికి అవకాశమే లేదు. ఈ విషయంలో దీని గురించి పెద్ద గోల పెట్టారు మా వెనక కూర్చున్నప్పుడు. ఇప్పుడు చైర్‌లో కూర్చున్న అధ్యక్షుల వారికి కూడా స్పష్టంగా తెలుసు. ఆనాడు శాంతి భద్రతలు బాగాలేవు అన్నారు. ఈనాడు అంతకన్నా అధ్వాన్నంగా ఉంది. ఒక సభ్యురాలు ఇంతకు ముందు మాట్లాడుతూ చాలా మంది స్త్రీలకు మానభంగాలు జరిగాయని చెప్పారు. ఇప్పటికీ జరుగుతున్నాయి. హరిజన, గిరిజన, మహిళల మీద జరుగుతున్నాయి. పేరు, పేరు వరుసన—ఎక్కడెక్కడ ఏమేమీ జరిగాయన్నది 10వ తేదీన వెల్లడిస్తాను. వరకట్న మరణాలు తగ్గలేదు. మహిళలకున్న హక్కులను కాపాడుతామన్నారు. ఏమి కాపాడతారో చెప్పలేదు. 30 శాతం ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఇస్తామన్నారు. ఆ విషయం చెప్పలేదు. ఆస్తి హక్కును అమలు పరుస్తారో లేదో చెప్పలేదు. మీరు మహిళలకు ఏమి చేస్తున్నారు? మీరు ఇచ్చేది చెప్పవలసిన అవసరం ఉంది. రిజర్వేషన్స్ దేనిలో ఇస్తున్నారు? మహిళలకు సమాన హక్కుల మాట సరిపోదు. ఏమి ఇస్తున్నారో స్పష్టంగా చెప్పండని అడుగుతున్నాను. మన సభలోనే మహిళలకు సమాన హక్కులు ఏమి ఉన్నాయో అన్నది వేరే చెప్పనక్కరలేదు. అందరికి కనిపిస్తున్న వాస్తవమే. వీటిని దృష్టిలో పెట్టుకొని అన్ని విషయాలు స్పష్టపరచమని కోరుతున్నాను.

గవర్నరుగారి ప్రసంగాన్ని ఈ రూపంలో కాకుండా, మీ యొక్క రాజకీయ పక్షంగా ఈ ప్రభుత్వం మారితే కొత్తదనం వచ్చిందీ అన్నట్లుగా ఉంటే బాగుండేది. భూసంస్కరణల గురించి ఒక మాట చెప్పి ఊరుకొన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో బంజరు భూములు అనుభవిస్తున్న వాళ్లు చాలా మంది ఉన్నారు. ఎవరి పేరు మీద పెడతారు? అనవసరంగా, అక్రమంగా ఆక్రమించుకొన్న వాళ్ల నుంచీ తీసి అర్హులైన వారికి పట్టాలు ఇస్తారా? ఆ విధంగా సభకు స్పష్టమయిన హామీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి హెచ్. వి. హరిరామజోగయ్య (పాలకొల్లు) : అధ్యక్షా, 10-30 గం. గవర్నరుగారి ప్రసంగం ప్రభుత్వం యొక్క పాలసీను... ఉదయం

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇప్పుడు ఈ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ యు. జి. సి. స్కేళ్ళలో అంతర్భావమైన క్యారియర్ అడ్వాన్స్‌మెంటు అనే స్కీమును మార్పు చేయబోతున్నారని ఆ తరువాత వారు పొడిగించితే మేము ఒప్పుకోమని అన్నారు. మరి ఆ విషయాన్ని పరిశీలించమని కోరుతున్నాను. ఎందు కంటే యు. జి. సి. స్కేళ్ల గురించి క్యారియర్ అడ్వాన్స్‌మెంటు అనేది కేంద్ర ప్రభుత్వం కొంత ఇస్తుంది. ఆ ఇచ్చేది మార్చితో లాప్స్ కాబోతుంది. ఇంతవరకు దానిని అమలు జరపలేదు. అది ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలి.

శ్రీ సి హెచ్. వి. హరిరామజోగయ్య :— అధ్యక్షా, ప్రభుత్వం యొక్క పాలసీ రాబోయే కాలంలో ఏ విధంగా పరిపాలన చేపట్టబోతున్నారో, ఏ కార్యక్రమానికి ప్రాధాన్యత యివ్వదలచుకొన్నారో, గత ప్రభుత్వం కొనసాగించిన కార్యక్రమాలలో ప్రజల మన్నన పొందిన కార్యక్రమాలు ఏవయితే వున్నవో వాటిని ఏ విధంగా ఈ ప్రభుత్వం కొనసాగించదలచుకుందో ఇవన్నీ కూడా గవర్నరుగారి ప్రసంగంలో పొందుపరచడం జరిగింది. ఆ ఉపన్యాసాన్ని పరిశీలన చేసినట్లయితే ప్రభుత్వం ఎంత కన్‌స్ట్రక్టివ్‌గా ఆలోచన చేస్తుందో, ఎంత ధీమాగా ప్రజల అవసరాలను చక్కదిద్దడానికి ప్రయత్నం చేస్తోందో ఇవన్నీ కూడా చాలా చక్కగా అర్థం అవుతున్నాయి. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర సంబంధాల విషయంలో చూసినప్పుడు గత ప్రభుత్వం కేవలం రాజకీయ కారణాలవల్ల కేంద్రంతో అప్పటి కప్పుడు తగువులు పెట్టుకొంటూ, వాటిని పెంచుకుంటూ కేంద్రంనుంచి రావలసిన వాటాలను ఇతర రాష్ట్రాల మాదిరిగా పొందడం చేత కాక ఈ రాష్ట్రాన్ని ఎన్నో రకాలుగా కుంటుపరచే పరిస్థితికి తీసుకువెళ్ళిన సంగతి మన అందరికి తెలుసు. అలాంటిది ఇవాళ కేంద్రంలో నేషనల్ ఫ్రంటు ప్రభుత్వం ఏర్పాటు అయి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక అపోజిషన్ ప్రభుత్వంగా వున్నది. ఇప్పుడు రాష్ట్రంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగాగాకుండా కేవలం రాష్ట్రం యొక్క అభివృద్ధిని కోరి కేంద్ర ప్రభుత్వంతో సత్ సంబంధాలు ఏర్పాటుచేసుకొని అన్ని రకాల సహాయ, సహకారాలు కేంద్రం నుంచి తెచ్చుకొని ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశ్యం ఈ ప్రభుత్వ నిర్ణయాలతో ఒకటిగా పెట్టుకొని పరిపాలన చేస్తుందనే విషయం అందరికి తెలుసు. గతప్రభుత్వంలో ప్రజలమన్ననలు పొందిన రు. 2/-లకు కేజీ బియ్యం పథకం కాని, హౌసింగు పథకం కానీ, ఉద్యోగాల విషయంలో మహిళల రిజర్వేషన్ కానీ, ఈ విధమైన సంక్షేమ కార్యక్రమాలు ఏవయితే వున్నాయో వాటిని రాజకీయదృష్టితో చూసే ప్రజలను ఇబ్బందులు పెట్టకుండా ఆ పథకాలన్నిటిని కొనసాగించాలని ఇవాళ చేసిన నిర్ణయం చాలా కన్‌స్ట్రక్టివ్‌గా వుంది. నిజమైన ప్రభుత్వంగా, ప్రజల ప్రభుత్వంగా చూపించాలనే వుద్దేశ్యం మాత్రమే ఈ ప్రభుత్వంలో కనపడుతున్నది. గత రద్దుల ప్రభుత్వం మాదిరిగా పేరు తీసుకురాకుండా వుండాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వంలో

కనబడుతున్నదనే సంగతి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇది చాలా సంతోషకరమైన విషయం.

శ్రీ ఎం. రఘుమారెడ్డి :— రంకుల ప్రభుత్వం అనేది అన్‌పార్లమెంటరి.

Chairman :— Let me see the proceedings; then I will decide whether it is unparliamentary or note.

శ్రీ ఎస్. చంద్రబాబునాయుడు :— రంకులు అనేది అన్‌పార్లమెంటరి, తమరు దీని మీద రూలింగు ఇస్తే బాగుంటుంది.

శ్రీ కె. రోశయ్య :— బహుశ గౌరవనీయులైన ప్రతిపక్ష సభ్యులు సరిగా వినలేదో, లేక వారు చెప్పినది అర్థం కాలేదో తెలియదు. వారు చెప్పిన మాట రద్దులు. అది సాంప్రదాయ సిద్ధమైన పదం అన్ పార్లమెంటరి కానేకాదు. వెరిఫై చేయవచ్చు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి :— కావాలంటే వెరిఫై చేయమన్నాము. మాకు చెవుడు లేదు. దయచేసి వెరిఫై చేయమని మాత్రమే కోరాను.

శ్రీ కె. రోశయ్య :— గౌరవనీయులైన రఘుమారెడ్డిగారికి చెవుడని అనలేదు.

చైర్మన్ :— రంకులు కాదు; రద్దులని అన్నారని నేను చెబుతున్నాను. వెరిఫై చేద్దాము.

శ్రీ సిహెచ్. హరిరామ జోగయ్య :— గత ప్రభుత్వం అనుసరించిన

10.40 గం. ఉదయం

విధానాలుగానీ, ఆచరించిన పద్ధతులు కాని ఈ రోజు ఈ సభా మూలకంగా చెప్ప వలసిన అవసరం లేకపోయినా, ఇప్పుడున్న ప్రభుత్వానికి గత ప్రభుత్వం అను సరించిన విధానాలలో వున్న లోపాలను చెప్పకపోతే ఈ ప్రభుత్వం అనుసరించే విధానాలు సక్రమంగా వుండవేమోనన్న అభిప్రాయంలో గత ప్రభుత్వం అను సరించిన తప్పుడు విధానాలను చెప్పవలసిన అవసరం ఏర్పడుతున్నదని నేను భావిస్తున్నాను. కనుక కొన్నిటిని ఇప్పుడు మనవి చేయదలచుకున్నాను. గత ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేస్తే నాలుగు అడుగులు వెనక్కు వేసిందని పెద్దగా చెప్పనవసరం లేదు. అన్నీ మంచి పనులే చేసి వుంటే కేవలం ఆరు సంవత్సరాల కాలంలోనే తెలుగుదేశం ప్రభుత్వానికి ఈనాడు ప్రతిపక్షం వైపు కూర్చోవలసిన గతి పట్టేది కాదేమో. దీనిని ఆరుకోట్ల ప్రజలు ఇచ్చిన తీర్పుగా ఈ నాడు ప్రతిపక్షంలో కూర్చున్న పెద్దలు భావించాలి. ఎన్నో తప్పులు చేసి వుండకపోతే కేవలం పార్టీ ఏర్పడిన తొమ్మిది నెలలలోని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన పార్టీ కేవలం ఆరు సంవత్సరాలలో అపోజిషన్ పార్టీగా అటు కూర్చో వలసిన పరిస్థితి వచ్చేది కాదు. నాకు తెలిసినంతవరకు చెప్పాలంటే ఈ ఆరు సంవత్సరాల కాలంలో కేవలం ఎక్స్‌పెరిమెంటల్‌గా రాష్ట్రాన్ని పరిపాలించింది, కేవలం ప్రయోగాలతో పరిపాలించింది. తెలుగుదేశం పార్టీ అధినేతకు అటు

పొలిటికల్ అనుభవం గాని, ఇటు ఎడ్మినిస్ట్రేటివ్ అనుభవం గాని లేకపోవడం వల్ల వారికి కేవలం నేర్చుకొనటానికి సమయం సరిపోలేదు. రోశయ్యగారు మాట్లాడుతూ ఆ అధినేతకు ఈ సాయంకాలం ఏ ఆలోచన మెదడులోకి వస్తే అది మరుసటిరోజుకు ఇంప్లిమెంట్ కావాలనే ధోరణిలో వుండటం జరిగింది అని చెప్పారు. అటువంటి భావాలతో తెలుగుదేశం పార్టీ అధినేత కొత్త కొత్త ప్రయోగాలు చేయడం వల్ల సరైన ఫలితాలు పొందలేక రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా తయారుచేయడం వల్ల ఆ కోట్ల ప్రజలు వారి పరిపాలనను వీటో చేసి ఓడించడం జరిగింది. వారు వేసిన మొదటి ప్రయోగం విలేజ్ ఆఫీసర్లు రద్దు చేయడం, 1956లో నేను ఒక సంవత్సరం విలేజీ మునసబుగా పని చేశాను. కేవలం డబ్బు కొరకు కాకుండా గ్రామాలలో మంచి పేరు సంపాదించుకోవాలని పని చేసిన విలేజ్ ఆఫీసర్స్ చాలా మంది వున్నారు. అలాంటి విలేజ్ ఆఫీసర్స్‌ను కూడా ఒక 'కలం' పోటుతో తొలగించారు. ఎప్పుడో బ్రిటిష్ వారి కాలం నుండి వున్న విలేజ్ ఆఫీసర్సు ఎడ్మినిస్ట్రేషన్ తీసివేయాలని ఒక కొత్త ప్రయోగం చేసి ఒక కొత్త ఎడ్మినిస్ట్రేషను సృష్టించారు. వారు సృష్టించిన విలేజ్ ఎసిస్టెంట్స్ ఈనాడు ఒక సాల్వెన్సి సర్టిఫికెట్ కావాలన్నా, ఒక కాస్ట్ సర్టిఫికెట్ కావాలన్నా డబ్బు లేకుండా, లంచం తీసుకోకుండా ఇచ్చే పరిస్థితిలో లేరు. గ్రామ ఎకౌంట్స్ కాని, రికార్డ్స్ కాని నూటికి అరవై మంది విలేజ్ ఆఫీసర్స్ ఎం.ఆర్.ఓ.లకు ఇవ్వలేదు. కనుక ఏది ఎక్కడ వుందో తెలియని పరిస్థితి వుంది. ప్రతి గ్రామానికి వెళ్ళి టాం టాం చేసి స్వయంగా రైతుల నుండి ఆస్తి వివరాలు తెలుసుకొని పాస్ బుక్స్ తయారు చేసే పరిస్థితి ఈనాడు కలిగింది. ఎక్కడైనా తుఫాను వచ్చినప్పుడు, ఫ్లడ్స్ వచ్చినప్పుడు అక్కడకు డ్యూటీ ఆఫీసర్స్ వెడితే వారికి గ్రామాధికారులు భోజనం పెట్టేవారు. వారి అవసరాలు చూసేవారు, గౌరవించేవారు, ఈనాడు వారిని చూసే వారు లేని పరిస్థితి ఏర్పడింది. సరైన ఆల్టర్నేటివ్ వ్యవస్థను సృష్టించకుండా వున్న వ్యవస్థను రద్దు చేయడం ఎంతవరకు సబబు అని అడుగుతున్నాను. ఈ విధమైన డిసెంట్రలైజేషన్‌లో అధికారం ప్రతి గ్రామానికి వెళ్ళి ప్రతి ఇంటి తలుపు కొడుతుంది అని చెప్పారు. ఉపన్యాసాలు మాత్రం బాగానే వున్నాయి. కాని వాస్తవంలో ఏమి జరిగిందో కూడా గమనించాలి అధికమైన భారం ప్రభుత్వం మీద పడుతున్నది కనుక కౌన్సిల్‌ను రద్దు చేశామని ఆనాడు చెప్పారు. కాని అదే ప్రభుత్వం మండలాలను ఏర్పాటు చేయడం ద్వారా ఎంత డబ్బు ఖర్చుపెట్టారో పరిశీలించారా అని అడుగుతున్నాను. ప్రతి మండలాధ్యక్షునికి నెలకు మూడువేల రూపాయలు ఖర్చు అవుతున్నది. ఒక ప్రక్క మండలానికి వున్న ఫంక్షన్స్ తక్కువగా వుంటే వారికి వుండే ఎగ్రికల్చర్, యానిమల్ హజ్బెండ్రి, కోపరేషన్ మొదలైన వాటికి కర్షక పరిషత్‌కు అప్పగిస్తూ కర్షక పరిషత్ అనే మరో కొత్త వ్యవస్థను సృష్టించారు. నేను సమితి ప్రెసిడెంటుగా, మర్జ్ అయిన సమితి ప్రెసిడెంటుగా, జిల్లా పరిషత్ అధ్యక్షునిగా కూడా పని చేశాను. నాకు చాలా అనుభవం వుంది. ఈనాటి మండల వ్యవస్థను కాని, అది చేస్తున్న పనులను

గాని పరిశీలిస్తే వాటి గురించి పునఃపరిశీలన చేయవలసిన అవసరం వుంది. ఇది ఏమాత్రం ఎకనమికల్ అండ్ వయబుల్ యూనిట్స్ కావని మనవిచేస్తున్నాను. మూడు నాలుగు మండలాలను కలిపి ఒక అధికారి పని చేస్తూ వుండటం వల్ల వారికి ఏ పని చేయాలో తెలియని పరిస్థితి వుంది. ఇక, సింగిల్ విండో సిస్టమ్ చూస్తే వినటానికి బాగానే వుంది. మార్కెటింగ్, క్రెడిటింగ్, లోనింగ్ ఈ వ్యవహారాలన్ని ఒక వ్యవస్థకు అప్పగించారు. దీని పర్యవసానం చూస్తే గతంలో ప్రతి గ్రామానికి ఒక కో-ఆపరేటివ్ సొసైటి వుంటే ఈ వ్యవస్థ వచ్చిన తరువాత అయిదారు గ్రామాలకు కలిపి ఒక సొసైటీ పెట్టి అదే డిసెంట్రలైజ్ చేయడం అని చెప్పడం

10-50 గం. సబబా అని ప్రశ్నిస్తున్నాను. సింగిల్ విండో వచ్చిన తరువాత-చక్కగా పని ఉదయం చేసే ఎల్. యం. బి. లకు ఆటంకం ఏర్పడింది. తప్పుడు విధానాల వల్ల-యింతకు ముందు క్రెడిట్ సొసైటీలు....

శ్రీ డి. శివరామ రాజు :— పాయింటు ఆఫ్ క్లారిఫికేషను సర్. ఎన్ని సొసైటీలు రద్దు చేశాము. మేము అనుకుంటున్నాము రద్దు కాలేదని, రద్దు అయినవని అంటున్నారు. దాని గురించి చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య:- అది పాయింటు ఆఫ్ ఆర్డరు ఏ రకంగా అవుతుంది ?

శ్రీ డి. శివరామరాజు :— పాయింటు ఆఫ్ క్లారిఫికేషను అని అడిగాను, పాయింటు ఆఫ్ ఆర్డరు అనలేదు.

శ్రీ కె. రోశయ్య :— గౌరవనీయ శివరామ రాజు గారు నోరు జారి పాయింటు ఆఫ్ ఆర్డరు అని అన్నారు. మరల సర్దుకున్నారు. వారికి ధన్యవాదాలు.

Chairman :— Whether it is a 'point of order' or a 'point of clarification', I take it as a point of clarification.

శ్రీ సి.హెచ్. హరిరామ జోగయ్య :— అధ్యక్షా, సింగిల్ విండో విధానం కూడ ఇవాళ రైతుల యొక్క అభిమానాన్ని ఏ మాత్రము పొంద లేదు. కొన్ని గ్రామాలలో గతములో ఏవైతే ఫెసిలిటీస్ వుండినవో— ప్రతి గ్రామానికి ఒక సొసైటీ వుండేది, క్రెడిట్ సంపాదించుకోటానికి అవకాశం వుండేది—యీనాడు అలాంటివి లేకుండా చేసి ఎక్కడో వయబుల్ సొసైటీ వున్నదనే పేరు మీద ఎక్కడో ఎటాచ్ చేసి చాలా దూరముగా అడ్మినిస్ట్రేషనును తీసుకు వెళ్ళిన పరిస్థితి కనబడుతున్నది. ఆ విధంగా ఎక్స్‌పెరిమెంట్సు చేసి, వున్నటువంటి వ్యవస్థను తగలబెట్టి, చిన్నాభిన్నము చేసి, కేవలము నేర్చుకోడానికి ఆరు సంవత్సరాల పాటు కాలము వృథా చేసి రాష్ట్రము ఒక అడుగు ముందుకు వేస్తే నాలుగు అడుగులు వెనక్కు వేసే పరిస్థితి కలగజేయడం వల్ల ఎన్నో చక్కటి పథకాలు-కిలో రెండు రూపాయల బియ్యము పథకము-వుండి కూడ యివాళ ప్రజల మన్ననలను పొంద లేకపోయింది గత ప్రభుత్వము అని మనవి చేస్తున్నాను. కాబట్టి వాటి నన్నింటిని

యీ ప్రభుత్వము దృష్టిలో పెట్టుకొని ముందు ముందు చక్కగా యీ వ్యవస్థను రూపుదిద్దాలి, కార్యక్రమాలను అమలు జరుపాలి. గతములో జరిగినటువంటి పొరపాట్లు జరుగకుండా చూడవలసిన అవసరము కూడ వున్నది యీనాడు యీ ప్రభుత్వం మీద వుందని మనవి చేస్తున్నాను. ఇకపోతే రోడ్ల పరిస్థితి చూస్తే, పశ్చిమ గోదావరి జిల్లాలో 1986 వ సంవత్సరములో గోదావరి వరదలు వచ్చి మొత్తం జిల్లా అంత కొట్టుకొని పోయి, రోడ్లు ఎక్కడ కూడ చూడలేని పరిస్థితి వుంటే, రోడ్లు లేని పరిస్థితి వుంటే, యీ రోజు వరకు కనీసం ఆ రోడ్ల పైన కంకర పోయలేని పరిస్థితి చూస్తున్నాము. అట్లాగే కాస్త వర్షం కురిస్తే బయటకు వెళ్ల లేని స్థితి కనబడుతున్నది. డ్రెయిన్స్‌కు ఆయిదారు సంవత్సరాల నుండి మరమ్మత్తులు జరుగలేదు. దానివల్ల నీరు బయటకు పోయే స్థితి లేకపోవడము వల్ల మా జిల్లాలో రైతులు కోట్ల రూపాయలు నష్టపోయారు. ఇవి అన్నీ కూడ తెలుగు దేశము ప్రభుత్వానికి వ్యతిరేకంగా మొన్న ఎలక్షన్స్‌లో పని చేశాయని మనవి చేస్తున్నాను. ఇవి అన్ని దృష్టిలో పెట్టుకొని, ఏవి దెబ్బ తిన్నవి, ఏ కార్యక్రమాలు కుంటు పడినవి, వేటికి ప్రయారిటి యివ్వాలి అనేది గమనించి యీ ప్రభుత్వము రాబోయే కాలములో గుర్తు పెట్టుకొని జాగ్రత్తగా ప్రజల మన్నలను పొందేటట్లు - యీ కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని - పరిపాలన సాగించాలని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను. మొన్న నక్సలైట్సు విధానములో మన ముఖ్య మంత్రిగారు మన ప్రభుత్వమువారు తీసుకున్న కార్యక్రమాలు వారు నడిపిన పద్ధతి యివాళ రాష్ట్రములో, ఈ కాంగ్రెసు ప్రభుత్వము, రాబోయే కాలములో యీ దేశములోనే కాంగ్రెస్ ప్రభుత్వము అంటే ఎంతో చక్కటి విధానాలను పెట్టుకొని, కార్యక్రమాలను సృష్టించుకొని ఆడ్మినిస్ట్రేషన్‌ను ఎఫిషియంట్‌గా చేయగలదని యీ రాష్ట్రము నిరూపించింది. ఈ రాష్ట్రములో చెన్నారెడ్డిగారు చాలా చక్కగా నక్సలైట్సు కిడ్నాప్ X X X ముగింపుకు తీసుకు వచ్చారు. నిజంగా మేమంతా, యీనాడు ప్రజలందరు కూడ సంతోషిస్తున్నారు. యీ విధమైనటువంటి ఆడ్మినిస్ట్రేషనును యీ దేశములో యివ్వగలిగినటువంటి పరిస్థితి ......

Sri Ch. Vidyasagar Rao:—Sir, Point of clarification. So, the Government be'ieves that the Kidnap was only a x x x

చైర్మన్ :—చక్కగా ముగించారని వారు చెప్పారు.

Sri Ch. Hararamajogaiah :—Sir, it was a x x x enacted by Naxalites not by the Government or Congress.

శ్రీ కె. రోశయ్య :—అధ్యక్షా, దీని లోతుపాతులు ఏమిటి, యిది x x x అవుతుందా లేకపోతే x x x అంశం అవుతుందా, ఏమిటి

X X X Expunged as Ordered by the Chair.

అవుతుందనేది ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు తెలుసు. x x x – తెలియనటు వంటి మాట కాదు.

Chairman :—Let us not enter into a discussion.

శ్రీ హెచ్. విద్యాసాగర రావు :— ప్రభుత్వానికి తెలియాలి, అందరికీ తెలుసు. మీరు తెలుసుకోండి, రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు, అందరికీ తెలుసు. మీరు అవగాహన చేసుకోండి అంటున్నాము.

గౌరవ సభ్యులు :— x x x

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :— అధ్యక్షా, మేము అడిగింది ఒకటి, వారు చెప్పేది ఒకటి. మేము అడిగింది ఏమంటే – గౌరవ సభ్యులు మాట్లాడినప్పుడు, వారికి క్లారిఫికేషన్ ఇమ్మా అని చెప్పడం జరిగింది దాని మీద క్లారిఫికేషన్ అడిగాము. కాని గౌరవనీయ మంత్రిగారు మాట్లాడుతూ దానికి వక్రీకరించి, చిత్రీకరించి ఏదో మాట్లాడారు. అవి అన్నీ కూడ ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు తెలుసు. మేము యిప్పుడు కోరేది – గౌరవ సభ్యులు చెప్పిన మాటకు క్లారిఫికేషను చెప్పమని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : గౌరవ సభ్యులు హరిరామ జోగయ్య గారి నుండి క్లారిఫికేషను అడిగారు. వారు చెప్పవచ్చు. దాని అర్థము మరొకరు వరు ప్రభుత్వంను మాట్లాడకూడదని దాని మీద బ్యాన్ వుందనే మాట కాదు. రెండవది, ఒక సభ్యులు వారి నుండి క్లారిఫికేషను అడిగారు, అడిగినటువంటి వారు పొరపాటున ఎక్కడ మరచిపోతారేమోనని యింకొకరు లేచి యిది అడిగామని చెప్పే రైటు వారికి వున్నప్పుడు, ప్రభుత్వం వైపు నుండి ప్రభుత్వ ఆలోచన, మాకు వున్నటువంటి అవగాహన స్పష్టంగా చెప్పడానికి సంపూర్ణమైనటువంటి హక్కు వుంది. అది మీ అనుమతితో చేశాను. తప్పు ఏమి లేదు.

శ్రీ యన్. టి. రామారావు :—అధ్యక్షా, అన్న వారికి అర్థం తెలుసు. విపరీతార్థాలు తీయడ యితర సభ్యులకు లక్షణం కాదని మనవి చేస్తున్నాము.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, అర్థం తెలుసు, విపరీతార్థం తెలుసు, వెటకారం తెలుసు. అన్నీ అర్థాలు తెలుసు. x x x దానికి ఏదో పెడార్థం ఏమిటి ?

(ఇంటరప్షన్స్)

Chairman :—Please take your seat. The Deputy Leader will speak.

11.00 గం. ఉ. శ్రీ కె. విద్యాధర రావు :— అధ్యక్షా, గౌరవనీయులైన లెజిస్లేటివ్ ఎఫైర్సు మినిస్టరుగారు మాట్లాడుతూ మా దగ్గర సమాచారం ఉంది, సమయం

---

X X X Expunged as Ordered by the Chair

వచ్చినప్పుడు క్లారిఫికేషన్సు ఇస్తాము, ఎవరు వక్రీకరిస్తున్నారు, దీని [illegible] పాయింట్లు బైట పెడతామని అన్నారు. గౌరవ సభ్యులు శ్రీ హరిరామజోగయ్యగారు ఈXXX అనే విషయం ఎత్తినప్పుడు ఆXXగురించి టి.డి.పి. ఫ్లోర్ లీడరు శ్రీ విద్యాధర రావుగారు క్లారిఫికేషను అడిగారు, ఇది నక్సలైట్సుకు సంబంధించిన విషయం ముఖ్యమైన విషయం కనుక సమయం వచ్చినప్పుడు బైట పెడతామని బెదిరించే విధంగా లెజిస్లేటివ్ ఎఫైయిర్సు మినిస్టరుగారు చెప్పారు కనుక దయచేసి ఆ విషయాలు బైట పెట్టాలని, సభకు, దేశానికి చెప్పాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు: అధ్యక్షా, ఒక వ్యక్తి పేరు చెప్పి, ఒక వ్యక్తిని వేలు పెట్టి చూపించి మా దగ్గర ఆధారాలు ఉన్నాయని చెప్పడం అంత మంచి విషయం కాదు. తెలియచెప్పేటట్లు, ప్రజలకు తెలియజేసేటట్లు చెప్పడం ధర్మం. కనుక నేను తమ ద్వారా డిమాండు చేస్తున్నాను-ఏమైనా ఉంటే సభముందు పెట్టమనండి, చెప్పమనండి, నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ కె. రోశయ్య:—అధ్యక్షా, ఈ సభలో జరుగుతున్నటువంటి చర్చ అంతా తమ ఆధ్వర్యంలో, తమ కనుసన్నలలో జరుగుతున్నది. నేను ఏ ఒక్కరిపట్ల చేయి చూపడం కాని ఎవరిని గురించి మాట్లాడడం కాని ఎక్కడా జరగలేదు. కాని వారికి ఎందుకు సందేహం కలిగిందో నాకు తెలియదు XXXమీరే ఐ విట్నెస్. నేను ఎవరి వైపు అయినా చేయి చూపించానా?

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, గౌరవనీయులైన శ్రీ హరిరామ జోగయ్య గారు మాట్లాడుతూ-వారు మాట్లాడింది నేను తప్పు అనడం లేదు.XXX కిడ్నాప్ అయిన వారిలో కాంగ్రెస్ పార్టీ సభ్యుడు ఉన్నారు, తెలుగు దేశం పార్టీ సభ్యుడు ఉన్నారు. వారు 2,3 రోజులు చాలా సంక్షోభం అనుభవించారు. అటువంటి అంశాన్ని మీరుXXX చిత్రీకరించడం మంచిది కాదని నేను చెప్పాను. శ్రీ రోశయ్య గారు ప్రభుత్వపరంగా దానిని సమర్థించడం సమంజసం కాదు. నక్సలైట్లు దయదలచి విడిచి పెడితే ప్రభుత్వం ఏదో చేసినట్లు భుజాలు ఎగరవేయడం సమంజసం కాదు. మీకు ఏమైనా సమాచారం ఉంటే స్పష్టంగా చెప్పండి. స్పష్టంగాచెప్పి తప్పుఉంటే ఒప్పించండి or you take back that word. You are not suppose to use that word. Or you expunge it Sir.

Chairman:—I will look into that please.

శ్రీ కె. విద్యాధర రావు:—వారి దగ్గర సమాచారం ఉందని క్లియర్ కట్ గా చెప్పారు. ఆ సమాచారం ఏమిటో చెప్పమనండి. లేకపోతే ఆ వర్డు విత్ డ్రా చేయమనండి. Let him withdraw the words he made. I have made this specifically. Or let him withdraw the statement.

---

xxx Expunged as ordered by the Chair.

(Mr. Speaker in the Chair) . .(Interruptions)

Mr. Speaker :– I request you to resume your seat please. I request you all to resume your seats please. This is an Order from the Chair. please resume your seats. Let us maintain order.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :— అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు మాట్లాడుతూ అపోజిషను ఫ్లోర్ లీడరును పట్టుకొని నా దగ్గర స్పెసిఫిక్ ఇన్ఫర్మేషను ఉంది. అవసరమైనప్పుడు బైట పెడతానని చెప్పడం జరిగింది. దానిమీద మా పార్టీ డిమాండు చేసేది ఏమంటే–ఆ ఇన్ఫర్మేషను అంతా చెప్పి వారు ఏమి చేస్తారో కూడా చెప్పవలసిన అవసరం ఉంది. వారు చెప్పలేక పోతే వారు ఆ మాటను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

(Interruptions). . .(Bell)

Mr. Speaker :—Please bear with me for a moment. I will look into that. Let us proceed with the debate. The Leader of the opposition is on his lege. please resume your seats.

శ్రీ ఎన్. టి. రామారావు:— అధ్యక్షా, అంతా వ్యక్తిగతంగా ప్రజాప్రతినిధులం. ప్రజలు విశ్వాసంతో, నమ్మకంతో ఎన్నుకున్నారు. ఒకరి విషయంలో నా దగ్గర కొన్ని రహస్యాలు ఉన్నాయని అంటే-అటువంటి వాటివల్ల ప్రజలకు పూర్తిగా మనమీద అనుమానం కలిగించే విధంగా వ్యవహరించడం అవుతుంది. It is a personal prestige. ముఖ్యంగా నా విషయం మాట్లాడుతున్నాను. ఈనాడు అటువంటి సత్యాలు బైట పెట్టమనండి. అటువంటి సత్యాలు ఉంటే నేను తమ ముందు సమాధానం చెబుతున్నాను. నా ప్రజలకు నేను విశ్వాసం కలిగించాలి. నా ప్రజల విశ్వాసాన్ని, నా ప్రజల నమ్మకాన్ని, నా గౌరవాన్ని సభ కాపాడాలని వినయంగా మనవిచేస్తున్నాను.

( ఇంటరప్షన్స్ )

Mr. Speaker :—No insinuations from the speeches please, డైరక్టుగా కాని ఇండైరెక్టుగా కాని ఇన్‌సిన్‌యేషన్స్ పద్ధతిలో స్పీచెస్ ఇస్తే రికార్డులోకి పోవు. దయచేసి ప్రొవోక్ అయ్యే స్పీచెస్ ఎవరూ ఇవ్వకండి. ఈ సబ్జెక్టు విషయంలో నేను రికార్డు చూస్తాను. రికార్డ్స్ చూసి మళ్ళీ చెబుతాను. సభ్యులందరూ కూర్చోండి I will allow one by one.

శ్రీ కె. విద్యాధరరావు :—సీక్వెన్స్ ఆఫ్ ఈవెంట్స్ తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ఈ సబ్జెక్టు ఎజండాలో లేదు, మీరంతా కోఆపరేట్ చేయాలి.

శ్రీ కె. విద్యాధరరావు :—గౌరవ సభ్యులు శ్రీ హరిరామజోగయ్యగారు ఒక విషయం చెప్పారు.

మిస్టర్ స్పీకర్ :—డిబేట్‌ను ఆపి డైవర్టు చేయవద్దు.

శ్రీ కె. విద్యాధరరావు:—వారు స్పష్టమైన ఆరోపణలు చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :—నేను రికార్డ్సు ఇప్పుడే తెప్పించుకొని చూసి మళ్ళీ చెబుతాను.

శ్రీ కె. విద్యాధరరావు:—అధ్యక్షా, 5 నిముషములు హౌసు ఎడ్జర్న్ చేసి రికార్డ్సు చూసి చెప్పండి. అది ఎలిగేషను. Let the Hon'ble Minister for Legislation prove his statement. అది పత్రికల ద్వారా ప్రజలకు తెలియాలి. శాసనసభలో ఒక ఆరోపణ చేయబడింది. వారి దగ్గర సమాచారం ఉందని చెప్పారు. వారి సమాచారం చెప్పాలి.

(ఇంటరప్షన్స్)

మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ ఎం. వెంకటేశ్వరరావు) :—అధ్యక్షా...

Mr. Speaker :—You are a Minister. Why are you raising? Please sit down. When one member is on his legs, atleast from the Treasury Benches, I expect (their) patience. హౌసులో ఎమోషను పెంచడానికి మీరు ఇంటర్‌ఫియర్ అయితే నేను ఏమీ చెప్పలేను.

శ్రీ కె. విద్యాధరరావు :—లెజిస్లేటివ్ అఫెయిర్సు మినిస్టరుగారు మాట్లాడుతూ తమ దగ్గర ఇన్ఫర్మేషను ఉందని చెప్పారు. ఆ విషయం వారు చెప్పాలి. ప్రజలకు తెలియాలి. ఏమైనా వాస్తవాలు, అవాస్తవాలు ఉంటే చర్చించడానికి అవకాశం ఉండాలి. అది ప్రెస్‌లో రిపోర్టు అయింది; either he maintains the evidence what he has said or he withdraws the statement. He just cannot make such allegations and sit simply.

Mr. Speaker :—I will go through the records.

శ్రీ కె. విద్యాధరరావు :—అధ్యక్షా, మీరు మా రక్షణకు రావాలి. మీరు హౌసును 5 నిముషములు ఎడ్జర్న్ చేసి రికార్డ్సు వెరిఫై చేయండి. ఏమైనా ఇటువంటి విషయం వచ్చినప్పుడు హౌసును ఎడ్జర్న్ చేసి అవసరమైతే తగు నిర్ణయాలు తీసుకున్న సంప్రదాయాలు ఉన్నాయి. అందుచేత దయచేసి హౌసును ఎడ్జర్న్ చేయండి.

మిస్టర్ స్పీకరు :—నేను రికార్డుచదువుతాను before 1-30 . . . . . 11-10 గం. ఉదయం

శ్రీ కె. విద్యాధరరావు:—అధ్యక్షా, తమరు మా రెస్క్యూకురావాలి. ఈ ఇష్యూను వదిలివేస్తే న్యాయం కాదు.

Mr. Speaker :— You have been explaining.... Every Member should not taKe and let me give chance to the concerned Minister. Please Co-operate with me. Please resume your seats.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :— Mr. Y. Ramakrishna, please Co-operate with me to solve the problem.

ఒక గౌరవసభ్యుడు :— అధ్యక్షా, కాంగ్రెసు పార్టీకి మాట్లాడే అవకాశం ఉంది. తెలుగుదేశం పార్టీ వారికి మాట్లాడే అవకాశంఉంది. మాకు కూడా మాట్లాడే అవకాశం ఉందా?

మిస్టర్ స్పీకర్ :— మా దగ్గర ఒక పద్ధతి ఉంది. అదేమిటంటే పూర్వం పద్ధతి చెబుతున్నాను. ట్రెజరీ బెంచెస్ నుంచి ఇద్దరు మాట్లాడితే యిక్కడ ఒకరే మాట్లాడేది ఉంది. మేము కన్సెషన్ చేసి ఏమీ చేసినామంటే ఒకరు వారు ఒకరు యితర ప్రతిపక్షాలు, ఒకరు తెలుగుదేశం అని పెట్టినాము. ఆ ఆర్డరులో పిలుస్తున్నాము. మీరు చూడకుండా, తెలియకుండా పదజాలం ఏదైతే వాడినారో అది న్యాయం కాదు. అపోజిషన్ రికగ్నిషన్ పార్టీ అయిన తరువాత అవకాశం వస్తుంది దయచేసి కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య :— అధ్యక్షా, నేను అననటువంటి మాటను అన్నట్లుగా ఆపాదించుకోవడమే, కాని, నేను ఏ ఒక పార్టీని ప్రస్తావనచేయలేదు. రికార్డులో ఏ పార్టీ పేరు కాని, ఏ వ్యక్తి పేరు కాని ఎవరి వంక చేయి చూపడం కాని జరగలేదు. ఇవన్నీ దురదృష్టవశాత్తు వారికి వారే ఆపాదించుకుని, ఒకరు అంటు న్నారు, నా వైపు చేయి చూపించినారు అని." యీ రకమైన ఫిర్యాదు మంచిది కాదు.

(ఇంటరప్షన్)

Mr. Speaker :—You cannot deny the right of reply. Mr. Vidhya-dhara Rao expressed something. I allowed the Hon'ble Minister to say something about that subject, where in everybody need not in interfere. If anything is there, again Mr vidyadhara Rao will raise and speak. while he is expressing his opin on, interruptions please. Please Co-operate with me. I will give you time afterwards.

శ్రీ కె. రోశయ్య :— అధ్యక్షా, నేను ఏ పార్టీ పేరు చెప్పలేదు. నేను చెప్పింది రికార్డులో ఉంది. బహుశ టేప్ రికార్డు అయి కూడా ఉంటుంది. తమరి కంటే ముందు ఆ చైర్ లో కూర్చునటువంటి గౌరవనీయులు శ్రీ పాదరావుగారు, కావాలంటే, ఆనాటి ముఖ్యమంత్రి, యిప్పుడు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న వారిని కూర్చోపెట్టుకోండి, టేపు రికార్డులో గాని ప్రొసీడింగ్సులో గాని నేను ఏ ఒక వ్యక్తి పేరు చెప్పినట్లు కాని మర్మగర్భంగా వ్యక్తి పేరు ప్రత్యేకంగా అన్నట్ల

ఉంటే నేను అపాలజీ చెప్పడమే కాదు యీ హౌస్‌ను వదిలి బయటకి వెళ్ళిపోతాను. ఈ సమస్య చాలా సున్నితమైనది. నేను సభా వేదిక నుంచి అపోజిషన్ పార్టీకి విజ్ఞప్తి చేస్తున్నాను. దీనిని యింత ఆర్భాటంగా వివరాలలోనికి వెళ్ళి చర్చించడానికి ప్రభుత్వం తయారుగా లేదు. చెప్పవలసివస్తే మరల చెబుతాను, ప్రభుత్వాన్ని వారు నడుపుతున్నప్పుడు కాని, యీనాడు మేము నడుపుతున్నప్పుడు కాని భవిష్యత్తులో సారధ్యం వహించే వారికి కాని సమాచారాలు ఉండకుండా ఉండవు. సమాచారాన్ని ఆధారం చేసుకుని నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. సమాచారాన్ని తిరిగి క్రాస్ చెక్ చేసుకోనవలసిన అవసరాలు కూడా ఉంటాయి. విశ్లేషణ చేయవలసిన అవసరం ఉంటుంది. ప్రభుత్వం దగ్గర సమాచారం ఉందని అంటే యే ఒకరు యిక్కడ సమాచారం పెట్టి తీరాలని నొక్కి చెప్పినప్పుడు దానిని పెట్టించడం సాధ్యం అయ్యేది కాదు. మేము తప్పకుండా అవసరమైన సందర్భంలో సమాచారంతో బయటకు వస్తాము. అవసరం అయినప్పుడు సదరు బెదురు లేకుండా ఫలానా వ్యక్తి కారకుడు అని చెప్పడానికి ప్రభుత్వం వెనుకాడదు. కాని మేము అననటువంటిమాటను అన్నట్లుగా ఆపాదించుకుని గాబరాపడి లేక బుజాలుతడుముకుని అన్నారంటే అది మంచి పద్ధతి కాదు. రెండవది, మన సభను సాంప్రదాయపరంగా నడుపుకోవాలని అనుకుంటున్నాము. ప్రతిపక్షాలవారు మాట్లాడుతున్నప్పుడు నేను మాట్లాడవలసి వస్తే స్పీకర్ గారి పర్మిషన్ తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాను. అట్లాగే యెవరయినా మాట్లాడేప్పుడు ఆ వాతావరణం కల్గించాలని కోరుతున్నాను. నేను చెప్పేది తమరు ఆలోచించాలి. ప్రభుత్వం వైపు నుంచి యిది సున్నితమైన సమస్య. ఈ సమస్యకు సంబంధించిన వివరాల అన్నీ ఒక్క రోజులో ఒక్క గంటలో పెట్టాలంటే ప్రభుత్వం తయారుగా లేదు. ఎవరు బాధ్యులు, యెవరు ఏత దోషులనేది చెబుతామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :— శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీ రోశయ్యగారు దీనికి సమాచారం ఉందన్నారు, దీని వివరాలు సభ ముందు పెట్టాలి

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :— దురదృష్టం యేమిటంటే యీ సమస్య సందర్భంలో నక్సలైట్స్‌కు, పోయినటువంటి యీ ప్రభుత్వం బాగా సహాయం చేసింది. దోషం అంతా దానిదే అని నిరూపణ చేయడమే కాకుండా . .

(యింటరప్షన్స్)

Mr. Speaker:—No interruptions please. మీరు చెప్పుకునే అవకాశం యిస్తాము. మధ్యలో మాట్లాడడానికి అధికారం మా రూల్సులో లేదు. Whoever will take(wi hout my permission) I will remove them from he House. యెవరైనా చెప్పాలనుకుంటే ఆర్వాత చెప్పండి. మధ్యలో యింటరప్టు చేయవద్దు. It is a very serious warning to all the Members.

శ్రీ ఎం. ఓంకార్:— సమాచారం ఉన్నది. సమయం వచ్చినప్పుడు బయట పెడతామని బెదిరింపు ధోరణిలో వారు చెప్పడం జరిగింది. తమరు ఒంటిగంటలోపల దీనిని పరిశీలించి నిర్ణయం తెలుపుతామన్నారు. ఇప్పుడు చర్చించి దీని అంతవరకు ప్రెస్ లోకి పోకుండా చూసి యీ యిష్యూను వదలకుండా తగిన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— గతంలో కూడా యిటువంటి సమస్యలు, సందర్భాలు అనేకసార్లు వచ్చాయి. ఈ సభను సాంప్రదాయంగా నడుపుకోవలసిన అవసరం ఉంది. ఇంతకు ముందు ఓంకారు గారు దీనిని గురించి చెప్పారు. నేను అప్పుడు సభలో లేను. ఒకవేళ అది జరిగి ఉంటే, దీనిని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. కాని అప్పటికప్పుడే వారేమి చెప్పినారనేది తెలుసుకోకుండా నిర్ణయానికి రావడం తమకు యిబ్బందికరంగా ఉంటుంది. ఈ సభ ముగిసేలోపల ప్రెస్ లోకి పోకుండా తగిన నిర్ణయం తీసుకుని చెబితే బాగుంటుంది.

శ్రీ పి. రామయ్య (నిడమోలు) :— ఇటువంటి పరిస్థితి రావడం దురదృష్టం. శాసన సభ వ్యవహారాలను నడిపించుకోవడంలో మిక్కిలి తోడ్పాటుగా ఉండవలసిన మంత్రిగారు దీనిని మధ్యపెట్టే పద్ధతిలో చెప్పినారు. ఇది మంచి పద్ధతి కాదు. వారి దగ్గర తగిన సమాచారం ఉందని చెప్పినప్పుడు దానిని సభ ముందు పెట్టాలనే హక్కు మాకు ఉంది. ఆ బాధ్యత వారి మీద కూడా ఉంది. ఎప్పుడో సమయం వచ్చినప్పుడు పెడతామనే విషయం చెప్పకూడదు. ఇంకా యేమైనా పద్ధతి ఉంటే ఫ్లోర్ లీడర్స్‌ను పిలిపించి మాట్లాడాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం) :— ఇది ఒక సీక్వెన్స్‌లో జరిగింది. రోశయ్యగారు ఏ పార్టీ పేరు, వ్యక్తి పేరు ఎత్తకపోయినా, ప్రతిపక్షం నాయకులు మాట్లాడిన తర్వాత 'మాదగ్గర' సమాచారం ఉంది అవసరం అయినప్పుడు దీనిని సభ దృష్టికి తెస్తామనడం యిది కాంప్లికేటెడ్ యిష్యూ అయింది. సమాచారం ఉంటే సభ దృష్టికి తీసుకునిరండి. మధ్యపెట్టే పరిస్థితి ఉండడానికి వీలులేదు. తమరు దీనిని పరిశీలన చేసి డిస్కషన్ రెజ్యూమ్ అయి యీ హౌస్ అడ్జర్న్ అయ్యే లోపల రూలింగు యిస్తే మంచిది.

شری محمد امان اللہ خان :— جناب اسپیکر صاحب ابھی ہری رام جوگیا صاحب نے اپنی تقریر میں نکسلائٹ کے تعلق سے کہا ہے کہ نکسلائٹ نے جو ڈرامہ کیا ہے اس پر بی جے پی کے فلور لیڈر مسٹر سی ایچ ودیا ساگر راؤ نے پائنٹ آف آرڈر اٹھاتے ہوئے کہا ہے کہ ڈرامہ کہنا اچھی بات نہیں ہے۔ جسپر عزت ماب روشیا صاحب نے کہا کہ وقت آنے پر اسکا اظہار کیا جائیگا۔ تلگو دیشم لیڈر مسٹر این ٹی راما راؤ اس چیز کو اپنے اوپر لے رہے ہیں۔ اگر روشیا صاحب نے کسی پرسنالیٹی پر کہتے ہیں تو وہ الفاظ واپس لینا چاہیئے۔ لیکن

سٹر روشیا صاحب نے کہا کہ میں نے کسی بھی شخص پر نہیں کہا ہوں ۔
اسکا ریکارڈ دیکھا جاسکتا ہے ۔ لیکن موجودہ گورنمنٹ سابق گورنمنٹ پر تنقید کرسکتی
ہے ۔ میں راما راؤ صاحب سے کہونگا کہ اگر نکتا اپنی ناک کھجائے تو ناک
والا یہ نہ سمجھے کہ مجھے دیکھ کر ناک کھجا رہا ہے ۔ میں مسٹر اسپیکرصاحب
سے کہونگا کہ ریکارڈ دیکھ کر سیشن ختم ہونے سے پہلے اپنی رولنگ دیں اور میں
پورے اپوزیشن پارٹی لیڈرس سے گذارش کرتا ہوں کہ وہ ایوان کی کارروائی جاری
رکھیں ۔

శ్రీ కె. ఎర్రన్నాయుడు :—ఇది చాలా సున్నితమైన ఇష్యూ. శ్రీ హరి రామజోగయ్య గారు మాట్లాడిన దాని మీద ఇష్యూ ఎరైజ్ అయి ప్రతిపక్ష నాయకులు, తతిమ్మా పార్టీ నాయకులు, మాట్లాడారు. రికార్డ్సు మీరు పరిశీలించండి. ఇటు వీరు మాట్లాడి, అటు వారు మాట్లాడి ఈ విధంగా ఇప్పటికే 45 నిముషాలు సమయం అయింది. ఇక గవర్నరు గారి స్పీచ్ మీద మాట్లాడ వలసిన వారు చాలా మంది సభ్యులు ఉన్నారు. కొత్తగా ఎలక్టు అయిన సభ్యులు ఉన్నారు. వారు కూడా మాట్లాడడానికి చాలా కుతూహలంగా ఉన్నారు. ఈవిధంగా కాలహరణ జరుగుతున్నది. మీరు కూర్చొని రికార్డ్సు పరిశీలించండి. ఇక యీ విషయానికి స్వస్తి చెప్పండి. దీనికి స్వస్తి చెప్పి ప్రొసీడింగ్సులోకి పోతే బాగుంటుంది. 11-20 గం. ఉదయం.

మిస్టర్ స్పీకర్ :—మీరు చెప్పిన అభిప్రాయాలు విన్నాను. నేను రికార్డ్సు తెప్పించుకుని చూసి నా అభిప్రాయం 1-30 గంటలకు చెబుతాను. రామారావు గారు చెప్పినది విన్నాను. అబ్జక్షనబుల్ మాటలు ఏదైనా ఉంటే మనం ఛాంబరులో కూర్చుని చూద్దాం......

శ్రీ యన్. టి. రామారావు :—అధ్యక్షా, నేను గౌరవనీయులైన స్థానములో ఉన్నాను. శాసనసభా ప్రతిపక్ష నాయకునిగా వ్యవహరిస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker ;—Please do not provoke. Please co-operate with me. It may be very easy to shout but very difficult to run the House We have deviated from the debate I am trying to elicit information from leaders. I have given chance to Hon. Minister. The Leader of Opposition is on his legs. I earnestly appeal not to comment.

శ్రీ యన్. టి. రామారావు :—తమరు గౌరవనీయులైన అధ్యక్ష స్థానములో ఉన్నారు. మా యొక్క ప్రతిపత్తిని కాపాడవలసిన బాధ్యత మీ పైన ఉంది. వారు చెప్పిన దానిని బట్టి వారి దగ్గర మాకు సంబంధించిన విషయాలు ఉన్నాయని మేము భావించడం జరిగింది. దీని వలన ప్రజలకు అనుమానాలకు దారి తీస్తుంది. ఏమైనా అబ్జక్షనబుల్ ఉంటే మున్ముందర ని

పిలిచి రూల్సు ప్రకారం చేయండి......నన్ను చెప్పనివ్వండి . . . . కాబట్టి హౌస్ను ఎడ్జర్న్ చేసి నన్ను రక్షించండి. నా వ్యక్తిగతానికి సంబంధించిన విషయం. మేము ఏదో తప్పుడు విషయాలు చేసినట్లు ఆ రహస్యాలు వారి దగ్గర ఉన్నట్లు అవి సమయం వచ్చినప్పుడు బయట పెడతామనే బెదిరింపు వారు చేయడం— యివన్నీ వార్తలలో వస్తే ప్రజలు ఏమనుకుంటారు? మావి ఏమైనా తప్పుడు విధానాలుంటే వాటిని బయట పెట్టమనండి...దయచేసి యిది అగౌరవపరిచే విషయానికి సంబంధించినదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె రోశయ్య :—ఏ ఒక్కరిని గురించి కూడా నేను అనలేదు. మీరు రికార్డ్సు చూసి నేను అట్లాగ అన్నట్లయితే నేను పనిష్మెంట్కు తయారు. మీరు రికార్డ్సు చూసి నేను అట్లాగ అనకపోతే వారు పనిష్మెంట్కు తయారుగా ఉంటారా? ఆరోపణ చేస్తున్నారు. నలుగురి గురించి సమాచారం చెప్పలేదు. నేను చెప్పినది స్పష్టముగా టేప్ రికార్డు అయినది. తెప్పించి మీరు పరిశీలించండి. తమరు నిర్ణయం చేయండి. నేను అంగీకరిస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు :—ఇద్దరు శాసనసభ్యుల కిడ్నాప్కు సంబంధించి ఉంది అన్నారు.

మిస్టర్ స్పీకర్ :– గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు, యితర పార్టీ నాయకులు చెప్పినారు సమస్య గురించి నేను రికార్డ్సు చదివి 1–80 గంటలకు నా నిర్ణయం చెబుతాను. దయచేసి నాతో కోఆపరేటివ్ చేయండి. ఈ లోగా ప్రెస్ వారు పబ్లిష్ చేయకూడదని నిబంధన పెడుతూ 1–30 గంటలకు నా నిర్ణయం ప్రకటిస్తాను. కాన్సెన్స్ ఆఫ్ ఒపీనియన్ తీసుకున్నాను. రికార్డ్సు చూస్తాను. 1–80 లోపల చెబుతాను.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు :—చాలా సంతోషం. జరిగినది ఏమిటంటే — రామారావుగారు ఓడిపోయి యిటు వచ్చారు. కాంగ్రెసు వారు అటు వెళ్లారు, కాంగ్రెసు వారు యీ మధ్యన మాట్లాడుతూ— రామారావు గారి గురించి చాలా ప్రదేశాలలో —

Mr. Speaker :—I request the Hon. Member to resume his seat.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు :—నేను యిచ్చే ఇన్ఫర్మేషను తెలివెన్ను ఉంది:

మిస్టర్ స్పీకర్ :— మీరు 1–80 గంటలకు చెప్పవచ్చును.

(ట్రెజరీ బెంచెస్ వైపు నుంచి బల్లలు చరిచారు)

Mr. Speaker :—Hon. Members, who are using the desks for other purposes, please be careful.

బల్లలు కొట్టేవారు జాగ్రత్త.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు:—ఒక విషయం చెబుతాను.

మిస్టర్ స్పీకర్:—నన్ను చెప్పనివ్వండి. 1–30 గంటలకు నా నిర్ణయం చెబుతాను. దయచేసి నాతో సహకరించండి. I appeal to the Hon. Members of this House to cooperate with me to proceed with the debate. From yesterday I am appealing to all the Hon. Members to restrain themselves.

Minister For Revenue (Sri D. K. Samarasimha Reddy):—Sir, Mr. Harirama Jogaiah has not completed his speech. Let him complete.

Sri Ch. V. Harirama Jogaiah :—Sir, let me conclude.

Mr. Speaker:—If I give him chance again, I have an apprehension in my mind that again he will say something. If he restrains himself, that is well and good. Please don't think that every Member has a right to say whatever he likes. Insinuationt direct or indirect, is not permitted under the Rules. If anybody makes any insinuation, I will remove it from the records.

శ్రీ సిహెచ్. వి. హరిరామ జోగయ్య:—నేను నా ఉపన్యాసములో ఎవరినీ, ఏది రెచ్చగొట్టే మాట మాట్లాడలేదు కిడ్నాప్ ఇష్యూ పరిష్కరించడంలో.. 11–30 గం. ఉదయం.

( ఇంటరప్షన్ )

Mr. Speaker:—Please don't repeat. There is a debate on 10th. Get ready to participate on that day. Please don't insist that point because the House will go out of order again. With great effort I brought back normalcy. Please don't spoil it.

శ్రీ సిహెచ్. వి. హరిరామ జోగయ్య:—నేను ఏమీ స్పాయిల్ చేయడం లేదు. నేను పూర్తిగా చెప్పకపోతే నా ఉపన్యాసములో చాలా అపార్థాలు వస్తాయి.

Mr. Speaker:— I am not at your mercy. Order of the House is more important for me. I am asking you to go to the next issue.

శ్రీ సిహెచ్. వి. హరిరామ జోగయ్య :—ఆ ఇష్యూను పరిష్కరించడంలో ముఖ్యమంత్రిగారు చాలా చాకచక్యంగా వ్యవహరించారు. చెప్పదలచుకున్నాను.

Mr. Speaker:— No insinuation, whether direct or indirect. I will allow everybody to speak and express his opinion. Unless you cooperate, I cannot do anything.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:—అధ్యక్షా, గవర్నరు గారి ఉపన్యాసము ఒక సంవత్సరములో ప్రభుత్వము చేయబోయే పనుల గురించి ప్రతిబింబిస్తూ వుంటుందనేది

వాడుక. ప్రభుత్వము ఒక సంవత్సరానికి ఏ ఏ పథకాలు చేయబోతున్నది ; ఏ విధంగా ప్రభుత్వము యొక్క పాలసీని అసలు చేయబోతున్నదీ ప్రజలకు తెలియజేయవలసినటువంటి పరిస్థితి వుంది. కానీ మొన్న గవర్నరుగారి అడ్రసు చూస్తే, మొత్తం ఆంధ్ర ప్రజల యొక్క ఆశలను అడియాశలు చేసి, నీరు కార్చిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఒక క్లారిటీ అంటూ లేదు. ప్రభుత్వము యొక్క పాలసీలేని ఉపన్యాలు, కేవలం, గత ప్రభుత్వము చేసినటు వంటి వాటిల్లో చూస్తాము, చేస్తాము, చూపిస్తామనే మాటతప్ప, ఉదాహరణకు చిన్న సామెత వుంది—

دو دینگے دو دلائینگے اور دو دینیوالے کو راستہ دکھائینگے پہلے میرا معمول دو

అని అన్నట్లుగా, మేము ఇవన్నీ చేసి చూపిస్తాము అని చెబుతూ.. కానీ ముందు మా కౌన్సిల్ సంగతి రివైవల్ అని చెప్పేటటువంటి ఉదంతం అంతా నీరు కార్చింది. ప్రజలు ఎంతో ఆశలతో ప్రభుత్వాన్ని మార్చారు. మార్చినప్పుడు. వారు ఎంతో ఆశిస్తారు. వారు ఆశించింది ఇక్కడ లేదు. కనుక గవర్నరుగారి అడ్రసును వ్యతిరేకిస్తున్నానని మీ దృష్టికి తెస్తున్నాను. ఇంతవరకు మాట్లాడిన వక్తలు పాత ప్రభుత్వము దివాలా తీసిన ప్రభుత్వమని, ఆ ప్రభుత్వము ప్రజలకు మేలు చేయలేదని లేదా ప్రయారిటీలో సరియైన పనులు చేయలేదని, ఎన్నో విషయాలు వారు అంకెల గారడీగా చెప్పారు.

వ్యవసాయానికివస్తే, గత ప్రభుత్వము 1982–83లో 90 కోట్ల 42 లక్షలు రూపాయలు కేటాయిస్తే, తెలుగుదేశం ప్రభుత్వము 1983 నుండి 1989 వరకు రూ. 275 కోట్ల 25 లక్షలు ఇచ్చిందని మనవి చేస్తున్నాను. రూరల్ డెవలెప్ మెంటుకు 112 కోట్ల 46 లక్షల రూపాయలు ఇస్తే, తెలుగుదేశం ప్రభుత్వము 491 కోట్ల 16 లక్షలు అదే కాలంలో ఇచ్చింది. ఇర్రిగేషన్‌కు రూ. 761 కోట్ల 56 లక్షలు ఇస్తే, రూ. 1579 కోట్ల 48 లక్షలు తెలుగుదేశం ప్రభుత్వము ఇచ్చింది. పవర్‌కు 741.67 కోట్ల రూపాయలు ఇస్తే, 1075.84 కోట్ల రూపాయలు ఇస్తూ. ఈ విధంగా పరిశ్రమలకు, ట్రాన్స్‌పోర్ట్‌కు వాటిల్లో కేటాయిస్తూ, పోయింది. ప్లాన్ ఎక్స్‌పెండిచర్లో రూ. 2042.58 కోట్లు ఇస్తే, గత ప్రభుత్వము 6348.95 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. ఇది కేవలం ఎంతని అక్కడున్నవారు తెలుసుకోవలెనని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా, సోషల్ వెల్‌ఫేర్ స్కీములలో అంతకు ముందు రు. 79 కోట్లు వుంటే, 515 కోట్ల రూపాయలు ఈ 6 సంవత్సరాలలో తెలుగుదేశం ప్రభుత్వము తెచ్చిందని మీ దృష్టికి తెస్తున్నాను. లిఫ్ట్స్. బోర్ వెల్స్ – ఇంతవరకు హౌస్ సైట్స్ గురించి చెబుతున్నాను. మేము కాల్వన్ లిఫ్ట్స్ చేశామని అంటున్నారు. గత ప్రభుత్వము 18 లక్షల హౌస్ సైట్స్ ఇస్తే, 32 లక్షల హౌస్ సైట్స్ తెలుగుదేశం ప్రభుత్వము ఇచ్చిందని మనవి చేస్తున్నాను. ఇదంతా ప్రజా సంక్షేమం కాదాయని అడుగుతున్నాను. మరి ఏమి చేయబోతారో; ప్రజలకు మీరిచ్చిన వాగ్దానాలకు ఏమి సమాధాన

మిస్టారో చెప్పే ధైర్యము ఉండాలని మనవి చేస్తున్నాను. అలాంటి ధైర్యము లేకుండా, చూస్తాము, చూపిస్తాము, వున్నవాటిని పునరాలోచన చేస్తామనేది కాదు. పునరాలోచన చేయడానికి ప్రజలు మీకు అధికారం ఇవ్వలేదు. అదే కేంద్ర ప్రభుత్వము 2వ తేదీన విశ్వనాథప్రతాప సింగు గారు ప్రమాణ స్వీకారము చేసి, 18 వరకు పార్లమెంటు పెట్టి, పార్లమెంటు కంటే ముందు వచ్చిన రాష్ట్రపతి ప్రసంగంలో ఆ ప్రభుత్వము ఏమి చేయబోతున్నది, ఒక్కొక్కటీ అంచలంచెలుగా చెప్పినటువంటి పరిస్థితులు–ఇక్కడ చూస్తే ఏమి చెప్పలేక ఎదుటి వారిని విమర్శించే నైతిక హక్కు ఈ ప్రభుత్వానికి లేదని మనవి చేస్తున్నాను. విమర్శించేటప్పుడు, అంకెల ద్వారా రండి, మీకు వున్నటువంటి దృఢమైన సిద్ధాంతము ద్వారా రండి. దాన్ని మేము హర్షిస్తాము. మాలో తప్పులుంటే, సరిదిద్దుకొంటాము. గత ప్రభుత్వము చేసిన తప్పులను దిద్దుకొనుటకు మేము సిద్ధంగా వున్నామని మనవి చేస్తున్నాను.

మిత్రుడు మైసూరారెడ్డిగారు వ్యవసాయానికి సంబంధించిన కొన్ని అంకెలు ఇచ్చారు. వాటిని ఎక్కడ నుండి తెచ్చారో తెలియదు కాని, వారిని కరెక్టు చేసుకొమ్మని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

1982–83 లో ఆంధ్ర రాష్ట్రములో 87.70 లక్షల ఎకరాలలో సాగు చేస్తే, అప్పుడు ప్రొడక్షన్ 111.70 లక్షల టన్నులు ఉత్పత్తి అయింది, ఆ విధంగా 1983–84 లో 92 లక్షల ఎకరాలలో 118 లక్షల టన్నుల ధాన్యము ఉత్పత్తి జరిగింది. ఆ తరువాత ఏదో ఎన్. టి. రామారావుగారి ప్రభుత్వము చేసిందని వారన్నారు. ఎన్ టి. రామారావుగారి ప్రభుత్వము......

(ఇంటరప్షన్)

(Dr. M. V. Mysoora Reddy rose to speak)

Mr. Speaker :—I request Mr. Mysoora Reddy to resume his seat. Under Rule no maiden speech should be interrupted.

Dr. M.V. Mysoora Reddy (Kamalapuram) :—He was a Member of Parliament.

Mr. Speaker :—But, in this House it is his maiden speech. I earnestly appeal Mr. Mysoora Reddy to resume his seat, otherwise the entire time will go for this.

శ్రీ ఎం. రఘుమారెడ్డి :—1983–84 లో మన రాష్ట్రములో 1.18 లక్షల టన్నుల ధాన్యాన్ని పండించాము. అదే సంవత్సరములో కేంద్ర ప్రభుత్వములో 152 మిలియన్ టన్నుల ధాన్యము ఉత్పత్తి అయింది. ఆ తరువాత వరుసగా కరువు దినాలు 1988–89 వరకు వచ్చాయి. అక్కడ కేంద్ర ప్రభుత్వములో కూడా 152 మిలియన్ టన్నుల నుండి – 1984–85 నాడు మన దగ్గర 98 మిలియన్ టన్నుల ఉత్పత్తి వచ్చినప్పుడు, కేంద్రములో 148 మిలియన్ 11.00 గం.
టన్నుల ధాన్యము ఉత్పత్తి అయింది, 1985–86లో అక్కడ 141 టన్నులు ఉ.

ఉత్పత్తి అయింది. మన దగ్గర అప్పుడు 108 టన్నులు అయింది. అదే విధంగా 1987–88 లో కూడ 98 మిలియను టన్నులు అయితే ఇక్కడ మన దగ్గర 146 టన్నులు అయింది. అధ్యక్షా, ఇవి అన్నీ కరువు దినాలు మిత్రులు మరచిపోయారు. ఇది ఏదో ఆ ప్రభుత్వం చేసింది కాదు ఇది ఎవరో చేసింది కాదు. విధి వైపరీత్యాల వల్ల జరిగింది. ఇవి ప్రకృతి వైపరీత్యాల వల్ల సహజంగా వచ్చిన కరువు కాటకాలు. యావత్తు దేశంలోను ఉత్పత్తి తగ్గిన మాట వాస్తవం ఇక్కడ పంట తగ్గినందుకు అది తెలుగుదేశం ప్రభుత్వానికి ఆపాదించ వద్దని మనవి చేస్తున్నాను. అట్లా అయితే కేంద్రంలో జరిగినదానికంతా రాజీవ్‌గాంధీగారికి ఆపాదించాలా? అధ్యక్షా, ఈ సంవత్సరము ఎక్కడా ఊహించనటువంటి ఉత్పత్తి కలిగింది. 1988–89 లో చాలా ఉత్పత్తి సాగింది. దాని వెనుక తెలుగుదేశం ప్రభుత్వం కృషి ఉంది. రికార్డు స్థాయిలో ఉత్పత్తి జరిగింది. ఒక కోటి 29 లక్షల ఉత్పత్తి జరిగింది అంటే అది సామాన్యమైన విషయం కాదు. దానిని మీరు మరచిపోకూడదని మనవి చేస్తున్నాను. ఇక ఆయిల్ సీడ్సు 1987-88 లో రాజస్థాన్ కంటే అత్యుత్తమమైన ఉత్పత్తి సాధించినందుకు కేంద్ర ప్రభుత్వము మన రాష్ట్రమునకు ట్రోఫీ కూడ ఇచ్చిన సంగతి మరచిపోవద్దని మనవి చేస్తున్నాను. 20 లక్షల 48 వేల టన్నుల ఆయిల్ సీడ్సు ఉత్పత్తి జరిగింది. రాజస్థాన్ కంటే మించి పోయింది. అది కూడ గత ప్రభుత్వం చేసింది. దాని వెనుక కారణాలు ఉన్నాయి. ఇక్కడ రైస్ ట్రిస్టు ప్రోగ్రాము పెట్టి, ఆయిల్ సీడ్సు ట్రస్టు ప్రోగ్రాము పెట్టి ఒక ఎకరానికి 600 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. దాంట్లో 200 రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తే మిగతా 400 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. అందు మూలంగా ఈ వేళ ఉత్పత్తి పెరిగింది. అది కూడ ఆలోచించాలి. ఒక ప్రభుత్వాన్ని విమర్శించే ముందు బాగా ఆలోచించాలి. వాటికి నిజమైన ఆధారాలు ఉంటే మేము హర్షిస్తాము సాగుబడి ఏరియా తగ్గింది అన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం హయాము రాకముందు 1 కోటి 24 లక్షలు ఎకరాల సాగుబడి ఉంటే అది ఇప్పుడు ఒక కోటి 34 లక్షల ఎకరాలకు పెరిగింది. ఇది అభివృద్ధి కాదా? మాగాణీలో నాలుగు లక్షల ఎకరాలు నాలుగు సంవత్సరాల కాలములో పెరిగింది. ప్రజల కొరకు అనేకమైన కార్యక్రమాలు తెలుగు దేశం ప్రభుత్వం సాధించింది. తప్పులు ఉండవచ్చు. కొన్ని పొరపాట్లు ఉన్నాయి కాబట్టి మేము ఇప్పుడు ఈ స్థానానికి వచ్చాము. దానిని గురించి పదే పదే తప్పులు చేశారు అని చెప్పడం మంచిది కాదు. ఎన్నో తప్పులు చేయబట్టే అక్కడ కేంద్ర ప్రభుత్వం పోయింది ప్రభుత్వాలను మార్చాలన్న నిర్ణయానికి ప్రజలు వచ్చారు. ప్రజా నిర్ణయానికి మేము బద్ధులమై ఉంటామని దానిని శిరసా వహిస్తామని ప్రభుత్వానికి సంపూర్ణంగా సహకరిస్తామని మా లీడరు చెప్పారు. అపోజిషను లీడరు మాట్లాడడానికి లేస్తే బల్లలు కొట్టే సంస్కారం మంచిది కాదు. సీనియరు మంత్రులు చాలా ఆదర్శప్రాయంగా మెలగాల్సి ఉండగా

ఇట్లా కవ్వింపు చర్యలు పనికిరావు. నేను స్పీకరుగారి ఎన్నిక సందర్భంలో అభినందన తెల్పినప్పుడు చెప్పాను. సరే. ఉత్పత్తి విషయంలో భారత దేశ ప్రజలు తలవంచుకోవలసిన స్థితి ఉంది. ఈ రోజు వరి ఉత్పత్తి లో హెక్టారుకి 1500 కే. జి. లు మనకు ఉంటే ఇతర దేశాలలో అది 6000 కే. జి లు వరకు ఉంది. గోధుమలు ఇక్కడ 2000 కిలో గ్రాములు ఒక హెక్టారుకి దిగుబడి ఉంటే బయట అది 5000 కి వరకు ఉంది. కాబట్టి ఉత్పత్తిని ఇంకా పెంచడానికి మన దేశం ప్రయత్నం చేయాలి. ఆంధ్ర రాష్ట్రంలో పవరు జనరేషను విషయానికి వచ్చినప్పుడు అది బ్లాంకుగా ఉందని అన్నారు. ఇది వరకు ఇన్‌స్టాల్‌డ్ కెపాసిటి మనకు 2,208 మెగావాట్లు ఉంటే ఇప్పుడు అది 4,192 మెగవాట్లకు పెరిగింది. 31-3-1989 వరకు. ఇది అభివృద్ధి కాదా? ఇదివరకు జనరేషన్‌లో 19,246 మెగా యూనిట్లు చేస్తే ఇప్పుడు 14,140 యూనిట్సు ఈ పీరియడ్‌లో జరిగిందని మనవి చేస్తున్నాను. ఇక డిమాండు అప్పుడు 1653 ఉంటే ఇప్పుడు 3026 కి పెరిగింది. విలేజస్ ఎలక్ట్రిఫైడు 19,966 అప్పుడు ఉంటే ఇప్పుడు 27,036 ఉన్నాయి. 8,127 హేమ్లెట్సుకి కరెంటు ఉంటే ఇప్పుడు 10,071 హేమ్లెట్సుకి కరెంటు ఇవ్వడం జరిగింది. అట్లాగే అప్పుడు 19,968 హరిజన వాడలకు కరెంటు ఉంటే ఇప్పుడు 38,851 హరిజన వాడలకు కరెంటు ఇవ్వడం జరిగింది. అగ్రికల్చరల్ కనెక్షన్సు ఆ రోజు 5 లక్షల 56 ఉంటే ఈ రోజు అవి 10 లక్షల 3 వేల 400 కి ఇవ్వడం జరిగింది. ఈ విధంగా టోటల్ సర్వీసెస్ ఆనాడు 28 లక్షలు ఉంటే ఈ రోజు అవి 59 లక్షలు 79 వేలు కనెక్షన్సు అయ్యాయి. 220 కె. వి. సబ్ స్టేషన్సు అప్పుడు 13 ఉంటే అవి 22కి పెరిగాయి. 132 కె.వి సబ్‌స్టేషన్సు 59 ఉంటే వాటిని 112 చేశాము. 33/11 కె వి. సబ్‌స్టేషన్సు 41 ఉంటే వాటిని 850 చేశాము. ఈ విధంగా పెర్ కాపిటా అప్పుడు 42 ఉంటే దానిని 214 కి పెంచాము. ఇప్పుడు ఆల్ ఇండియా పెర్ కాపిటా 191. ఈ విధంగా ఉత్పత్తిని పెంచాలని ప్రయత్నం చేయడం జరిగింది. మరి ముద్దనూరు ప్రాజెక్టు గాని, విజ్ఞేశ్వరం ప్రాజెక్టుగాని క్లియరెన్సు ఇవ్వలేదు. మణుగూరు ప్రాజెక్టు కావాలని ఇక్కడ ప్రపోజు చేస్తే కేంద్రంలో పర్మిషన్ రాలేదు. పార్లమెంటులో అనేకసార్లు అడగడం జరిగినా ఇంతవరకు క్లియరెన్సు ఇవ్వలేదు. ఈ రోజు కోల్ లింకేజి సింగరేణిలో ఉన్న 6 పర్సెంటు మాత్రమే ఆంధ్రాకి ఇవ్వటంవల్ల థర్మల్ ప్రాజెక్టు మనకు రాకుండా మనకు నష్టము కలిగింది. ఇకపోతే మనకు ఇండస్ట్రీస్ ఎందుకు రాలేదు? వరంగల్‌లో రావలసిన కోచ్ ఫ్యాక్టరీని పంజాబుకు ఎందుకు తరలించారు? మనకు రావలసిన ఆర్డ్‌నెన్సు ఫ్యాక్టరీ ఏమయింది? ఈ ఇండస్ట్రియల్ స్టాగ్నేషన్ రావడానికి కారణం ఎవరు? చెప్పేది ఒకటి, చేసేది మరొకటి. నిన్న ఒక వక్త మాట్లాడుతూ అన్నారు. మేము పెండింగు ప్రాజెక్టులను గురించి పార్లమెంటులో ఎన్నిసార్లు చెప్పినా ప్రధానమంత్రికి విజ్ఞాపనలు ఇచ్చినా లాభం లేకపోయింది. అప్పుడు ఇక్కడ ప్రతిపక్షంలో ఉన్నవారు ఒక్కరూ కూడ దానిని గురించి ఏమీ ప్రయత్నం

చేయలేదు. ఇక్కడ నుంచి ముగ్గురు శాసన సభ్యులు ఢిల్లీకి వెళ్ళి ప్రధానమంత్రికి మెమోరాండం యిస్తాము అంటే అవకాశం ఇవ్వలేదు. అదే విధంగా అనేకమైన సందర్భాలలో అవకాశం లభించలేదు. ఇప్పుడు ప్రాజెక్టుల గురించి ప్రసంగంలో ఒక్కమాట కూడ చెప్పలేదు. తెలంగాణాకు ముఖ్యమైన ప్రాజెక్టు ఇచ్చంపల్లిని గురించి ఏమీ లేదు. అట్లాగే పోచంపాడు హైలెవెల్ కెనాలును గురించి కూడ ఒక్క మాట కూడ లేదు. ఇక్కడ మంత్రిపదవులు నిర్వహించిన పెద్దలు అప్పుడు అక్కడ క్యాబినెట్‌లో ఉన్నారు. అక్కడ మండలాలు కావాలని పట్టుపట్టిన పెద్దలు ఇప్పుడు ఇక్కడ క్యాబినెట్‌లో ఉండి అవసరం లేదు, వాటిని రద్దు చేయాలి అనడం చూస్తే మాకు ఏడవాలో నవ్వాలో తెలియడంలేదు. దేనికైన చెప్పేప్పుడు ఇంటిగ్రిటీ ఉండాలి. అక్కడ ఉన్నప్పుడు అధికార వికేంద్రీకరణ గురించి అందరము మాట్లాడాము. ఇప్పుడు కొన్ని సెంటర్లు ఏర్పడ్డాయి. రైతాంగానికి భూమి ధరలు పెరిగాయి. మరి ఇప్పుడు వాటిని మరల రద్దు చేస్తాము అని అంటున్నారు. అనలేదని ముఖ్యమంత్రిగారు అన్నారు గాని కుదిస్తామని మళ్ళీ జిల్లా పరిషత్తులకు పోయినప్పుడు అక్కడ జంట్రోతుకు విళ్ళ లేదని ఎం.ఆర్.వో. కి కుర్చీలేదని వ్యంగ్యంగా అన్నారు. ఈ వ్యంగ్యంగా ఎందుకు చెప్పదలచుకున్నది సరిగా చెప్పండి అని మనవి చేస్తున్నాను.

11-50 గం. ఉదయం

ఇంకో దగ్గర మంత్రివర్యులు సింగిల్ విండో పద్ధతిని తీసివేస్తామంటున్నారు. సింగిల్ విండో గురించి ఒక మాట చెపుతాను దయచేసి కోఆపరేటివ్ మంత్రిగారు వినాలి, అనాడు కేంద్రంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంత కాలం వ్యవసాయ శాఖను బూటాసింగ్ గారు చూసేవారు, తరువాత ధిల్లాన్‌గారు చూశారు. నేను ఎగ్రికల్చర్ సబ్జక్టును చూసే కమిటీలో సభ్యుడిగా వుండేవాడిని. అనాడు కేంద్రంవారు ఆంధ్ర రాష్ట్రంలోని మూడు జిల్లాలలో మొదట పైలట్ స్కీమును తీసుకొని ఆ తరువాత రాష్ట్రం మొత్తం మీద తీసుకొందామనే ప్రతిపాదన వస్తే, అలా కాదు రాష్ట్రం మొత్తంలో పైలట్ స్కీం తీసుకోండి అని ముఖ్యమంత్రిగారు, మేమందరం చెప్పడం జరిగింది. అందుకు వారు ఒప్పుకొని రిజర్వ్ బ్యాంక్ వరకు వెళ్ళి నార్మ్స్ చూడడం జరిగింది. ఆ ప్రయత్నం కేంద్ర ప్రభుత్వంద్వారా మేము చేయించిందేనన్న విషయం ఈ ప్రభుత్వం మరచి పోకూడదని మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం వారు ఇంకా ఏదో చేస్తామన్నారు. చాలా విషయాలు చెప్పారు, రైతాంగానికి డ్యూ ఇంపార్టెన్స్ ఇస్తామన్నారు. ఏమిటి ఈ ఇంపార్టెన్స్? ఈ విషయం ఆలోచించండి అని కోరుతున్నాను. ఈరోజు జాతీయాదాయంలో 37 శాతం ఎగ్రికల్చర్ నుంచి వస్తున్నదే. ఇదివరకు మనం కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన పెట్టుబడిలో 6 శాతం ఎగ్రికల్చర్‌లో వుండేది. అలైడ్ సబ్జెక్టుకు 24 పర్సెంట్ కంటే ఎక్కువలేదు. ఇక కమర్షియల్ బ్యాంకు వారు ఇచ్చే ఋణాలలో కేవలం 16నుంచి18 శాతం వ్యవసాయానికి ఇవ్వమన్నారు మన జాతీయ ఆదాయం 37 శాతం అదే 24 శాత జాతీయ ఆదాయం వచ్చే వాటికి 82 శాతం కమర్షియల్ బ్యాంకుల ద్వారా ఇప్పిసున్నారు ఈ వ్యవస్థ ఎవరు చేసింది? ఈ వ్యవస్థకు మూలకారణం ఏమిటో ఆలోచించాలి. అంతేతప్ప ఎగ్రికల్చర్‌కు

డ్యూ ఇంపార్టెన్స్ ఇస్తామంటే ఏమి చేయబోతున్నారో చెప్పలేదు. కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. ఆ ప్రభుత్వం రూరల్ డెవలప్‌మెంట్‌కు 50 పర్సెంట్ ఇస్తామని గుండె ధైర్యంతో ముందుకు వచ్చింది. మీరు ఎందుకు రాలేదని అడుగుతున్నాను. వ్యవసాయమే వృత్తిగా 70 శాతం మంది జీవనోపాధికి ఏమి చేస్తారని అడుగుతున్నాను. కేవలం 6 శాతం ఎగ్రికల్చరిస్ట్స్ వున్న అమెరికా వంటి దేశం నుంచి వారు పండించే పంటలను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంటే దేశంలో 80 శాతంగా వున్న వారి విషయంలో మీ యాక్షన్ ప్లాన్ ఏమిటి? కాకపోతే ఏదో డ్రైనేజ్ బోర్డు పదవిని అపోజిషన్ వారికి ఇచ్చాం, రామారావుగారి మనిషికి ఇచ్చాము అంటే సరిపోదు. అసలు డ్రైనేజ్ విషయంలో ఏమి కనిపెట్టారు? అందులో ఏమి లోటుపాట్లు వున్నాయి? రైతులకు ఏ విధంగా నష్టం జరుగుతున్నది? మీరు ఎంత చెల్లించదలచుకొన్నారు? ఇలాంటి విషయాల గురించి ఆలోచించాలని మనవిచేస్తున్నాను. వ్యవసాయదారులకు న్యాయం జరగాలంటే, సంఘానికి న్యాయం జరగాలంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా 50 శాతం నిధులను ఆ రంగానికి ఇస్తానని గుండె నిబ్బరంతో చెప్పాలి. అంతేకాదు. 10 వేల లోపు అప్పులు బకాయీలు వున్న రైతులకు బకాయీలు మాఫీ చేస్తామని, వచ్చే బడ్జెట్ సెషన్‌లోపల ఇది చేస్తామని వారు అన్నారు. కాని మీరు ఏమి చేయబోతున్నారు? ఇదివరలో రైతులు బకాయీలు చెల్లించడానికి డిసెంబరు వరకు కట్ ఆఫ్ డేట్ పెడితే కొందరు మిత్రులు విమర్శించారు, ఇది వ్యాపార సంస్థనా? రిటెయిల్ మార్కెటా అని అన్నారు. మీరు రిటెయిల్ మార్కెట్ ఓపెన్ చేయలేదే? రైతులు మిమ్ములను క్షమిస్తారా అని అడుగుతున్నాను. రైతాంగానికి మీరు ఏమి చేయబోతున్నారో చెప్పండి. రైతాంగానికి తెలుగుదేశం ప్రభుత్వం స్లాబ్ సిస్టం అమలుచేస్తే దానిని ప్రవేశపెట్టింది విజయ భాస్కర్ రెడ్డిగారు అని అన్నారు వారు. జి.ఓ. ఇచ్చిన మాట వాస్తవం. మేము కాదనడంలేదు. కాని దానిని ఇంప్లిమెంట్ చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే. మీరు ఇచ్చిన జి.ఓ. ను మేము ఇంప్లిమెంట్ చేశాము. మరి మా ప్రభుత్వం ఇచ్చిన జి. ఓ. లను మీరు అమలుచేస్తారా అని అడుగుతున్నాను. కరెంట్ విషయంలో ఏమిచేస్తారు? విత్తనాల సబ్సిడీ విషయంలో ఏమిచేస్తారు? భూమి శిస్తు విషయంలో ఏమిచేస్తారు? పటేల్, పట్వారీ వ్యవస్థను ఏమిచేస్తారు? రైతాంగం గురించి మీ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఏమిటో తెలపండి. ఈ దేశంలో వున్న దారిద్ర్యాన్ని రూపు మాపడానికి ఏమిచేయబోతున్నారు? రాఘవరెడ్డిగారు చెప్పినట్లు వ్యవసాయ కూలీలు మన రాష్ట్రంలోనే కోటి మంది వున్నారు. ఎగ్రికల్చరల్ లేబర్‌కు సంబంధించి మినిమం వేజెస్ యాక్టు గురించి ఎక్కడా ఒక్క మాట కూడా చెప్పలేదే. ఇక ఇక్కడ మరో విషయం చెప్పాలి. రైతాంగానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం వారు ఎగ్రికల్చరల్ ప్రాసెస్ ఫుడ్స్ కొరకు ఒక డిపార్ట్‌మెంట్‌ను ఓపెన్ చేశారు. మీరు అలాంటి డిపార్ట్‌మెంట్‌ను ప్రారంభించబోతున్నారా? మన దగ్గర అనేక రకాల పండ్లు, కూరగాయలు పండుతున్నాయి. కాని మార్కెట్ వ్యవస్థ అస్తవ్యస్తంగా వుంది. వాటిని

నిలువచేయడానికి మార్కెట్ యార్డ్‌లలో కోల్డు స్టోరేజెస్ ఏర్పాటుచేసే ప్రతిపాదన వుందా? సరైన మార్కెటింగ్ సదుపాయాలు కలుగజేస్తారా? ఏమి చేయబోతున్నారో తెలియజేయాలని కోరుతున్నాను, ఈ విషయాలగురించి ఎక్కడా చెప్పలేదు కాని రైతులకు డ్యూ ఇంపార్టెన్స్ ఇస్తామని ఒక్క మాట మాత్రం చెప్పారు.

ఇక పవర్‌లూమ్స్‌ను ఇదివరకు నెగ్లెక్ట్ చేశారు, మేము ఏదో చేస్తామన్నారు. అసలు పర్ కేపిటా కన్‌జంప్షన్ ఎంత వుండాలి? మన దగ్గర 214 వుంది, కాని లోయెస్ట్ డెవలప్‌డ్ కంట్రీస్‌లో వెయ్యి యూనిట్లు వుంది. అమెరికా, జపాన్ వంటి డెవలప్‌డ్ కంట్రీస్‌లో 10 వేల యూనిట్స్ పర్ కేపిటా కన్జమ్షన్ వుంది. మీరు ఏ లెవెల్‌కు తేదలచుకొన్నారు? గత ప్రభుత్వం 140 నుంచి 214 కు తీసుకుపోయింది. మీరు ఏమి చేయబోతున్నారు, మీ ప్రతిపాదన ఏమిటో చెప్పాలి అని మనవిచేస్తున్నాను, సన్నకారు, చిన్నకారు రైతులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు మొదలైనవారి కొరకు ఏమి చేస్తారో చెప్పండి. హరిజన, గిరిజన తదితర బలహీనవర్గాల వారికి మాసివ్ హౌజింగ్ ప్రోగ్రాం చేపడతామని మంత్రిగారు అన్నారు. దానికి అర్థం ఏమిటో నాకు బోధపడడంలేదు. మాసివ్ హౌజింగ్ ప్రోగ్రాం అంటే ఒక గ్రామం మొత్తాన్ని తీసుకొని అక్కడ ఇళ్ళు కడతారా? లేక ఒక బ్లాక్ తీసుకొని కడతారా? ఒక పట్టణంలో కడతారా? కన్‌ఫ్యూజ్‌డ్ స్టేట్‌మెంట్స్ వస్తున్నాయి. ప్రజలను కన్‌ఫ్యూజ్ చేసే స్టేట్‌మెంట్స్, నాయకులను కన్‌ఫ్యూజ్ చేసే స్టేట్‌మెంట్స్. క్లారిటీ లేని స్టేట్‌మెంట్స్ వస్తున్నాయని మనవిచేస్తున్నాను. రైతులకు విద్యుచ్ఛక్తి ఇవ్వడంలో నైతే నేమి, భూములకు నీటిపారుదల విషయంలో నైతేనేమి ఏమి చేయబోతున్నారు? ఈ సందర్భంలో శ్రీశైలం ఎడమ కాలువ విషయం మనవిచేయదలచుకొన్నాను. శ్రీశైలం ఎడమ కాలువనుంచి లిఫ్ట్ ద్వారా నల్లగొండకు నీరు ఇస్తాము ఫారిన్ ఎక్స్ఛేంజి ఇవ్వండి అంటే ఆ ప్రభుత్వం డబ్బు ఇవ్వలేని పరిస్థితులలో వచ్చిన డబ్బు పోయింది. మీరు ఫారిన్ ఎక్స్ఛేంజి కొరకు ప్రయత్నం చేస్తారా? తెలుగు గంగకు సెంట్రల్ క్లియరెన్స్ తెచ్చారా? శ్రీశైలం ఎడమ కాలువకు తెస్తున్నారా? ఇది నల్లగొండ జిల్లాకు సంబంధించిన సమస్య కాబట్టి తొందరగా చర్య తీసుకోవాలని కోరుతున్నాను. గతంలో కేంద్ర ప్రభుత్వం సహకరించలేదు అని అన్నారు. ఇప్పుడు మీరు శ్రద్ధ తీసుకొంటే కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుంది. ఈ విషయం కేంద్ర మంత్రి. ప్రధాన మంత్రిగారు కూడా చెప్పారు. అందువల్ల వీటి విషయంలో ఏమిచేయబోతున్నారో తెలియజేయాలని మనవిచేస్తున్నాను. ఇక శాంతిభద్రతల విషయానికి వస్తే ఎన్నడూ కనీ వినీ ఎరుగని విధంగా అనేక దుర్మార్గాలు జరిగాయి. బడాయిగడ్డ తండా విషయానికి వస్తే అది రెండు గ్రూపుల మధ్య తగాదా అన్నారు. మేము పత్రికల వారితో అక్కడికి వెళ్ళాం, పత్రికల వారే ఇంటర్వ్యూ చేశారు, మేము ఏమాత్రం జోక్యం చేసుకోలేదు. మానభంగాలు జరిగాయని పత్రికల వారికి వారు చెప్పారు. స్త్రీ పవిత్రమైందన్న

పవిత్ర భావంగల ఈదేశంలో ఒక మహిళా మంత్రి అక్కడ అలాంటిది జరగలేదని చెప్పినట్లు పత్రికలలో వచ్చింది.

(అంతరాయము)

సహకార శాఖా మాత్యులు (శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి) :—ఇప్పుడు లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడుతున్నారా?

Mr. Speaker :—You are Hon'ble Minister. Please be seated. Do not interfere. Please co-operate. Any interruption I consider as indiscipilne. There shall be no interruption without my permission.

శ్రీ యం. రఘుమారెడ్డి :—గవర్నరు ప్రసంగంపై మాట్లాడేటప్పుడు లా అండ్ ఆర్డరు పరిస్థితి గురించి మాట్లాడకూడదని రూల్స్‌లో ఎక్కడైనా వుంటే కోట్ చేయండి. ఇక బడాయిగడ్డ తండా సంఘటన గురించి ఒక లేడీ హైకోర్టు జడ్జిచేత విచారణ జరిపించాలని కోరుతున్నాను. అంతవరకు బడాయిగడ్డ సంఘటన గురించి మాట్లాడడానికి మనకెవ్వరికీ అధికారం లేదు.

(ఇంటరప్షన్)

Mr. Speaker :—No interruption please. Mr. Raghuma Reddy you continue. I once again, announce to the House that any Member whether from this side or that side, should not interrupt. Unless you raise a point of order and I am convinced you are not supposed to interrupt. Whether he may be a Minister or a Member on this side or that side. I am not concerned. I am concerned only with the rules and regulations.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి :—ఈ ప్రభుత్వానికి, యీ రాష్ట్రం యొక్క 12.00 గం. మ.
స్త్రీల పట్ల మమకారం, ప్రేమ ఉంటే, నిజానిజాలు బయటకు రావాలని సిన్సియారిటీ ఉంటే ఒక మహిళా జడ్జి ద్వారా విచారించవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను. ఒక గ్రామంలో, ఒక రైతు యొక్క ధాన్యం పొట్టన పెట్టుకున్నారు. దాదాపు 50 లక్షల ఆస్తిని ధ్వంసం చేసినా యీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. అంత దారుణం జరిగితే కనీసం చూడడానికి అయినా ఒక మంత్రి అయినా, పార్టీలో ఎవరు అయినా వెళ్ళలేదు. ఈ ప్రభుత్వానికి బాధ్యత లేదా యని అడుగుతున్నాను. ఎవరుగాని వెళ్ళలేదు. నిన్నగాక మొన్న చెలకుర్తిలో రాంబాబు—తెలుగుదేశం మండలాధ్యక్షుడిని దారుణంగా హత్య చేశారు. అవనిగడ్డలో హత్య చేశారు. ఒక స్త్రీని వివస్త్రను చేశారు. దీని మీద యీ ప్రభుత్వం ఏమి చెపుతున్నది? ఇంకా ఎన్నో అవకతవకలు జరిగాయి. శాంతి భద్రతలను కాపాడవలసిన బాధ్యత యీ ప్రభుత్వం మీద ఉన్నది. ప్రజలు అధికారం ఇచ్చారు. నాలుగు కాలాలపాటు ఉంటే హర్షిస్తాము. ప్రజలు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ప్రజా వ్యతిరేక చర్యలు చేపడితే యీ ప్రజలు సహించరు. తీరైన గుణపాఠం చెప్పుతారు. మంచి చేసి ప్రజల మెప్పు పొందడానికి ప్రయత్నం

చేస్తారా లేక పోతే ప్రతిపక్షం, ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారు. ఇంకా ఒకటి రెండు విషయాలు మాట్లాడతాను. రాయలసీమ గురించి పేపర్లలో చూస్తున్నాము. రాయలసీమకు ఎష్యూర్డ్ వాటర్ కావాలని ఇక్కడ ఉన్న పెద్దలు శాసనసభ్యులు ముందుకు వచ్చి కొట్లాడారు. ఇప్పుడు ఎక్కడకు పోయారు? ఆరు రోజుల నుంచి సత్యాగ్రహాలు జరుగుతుంటే ఏమిచేస్తున్నారు ఆ శాసన సభ్యులు అని అడుగుతున్నాను. ఎష్యూర్డు వాటర్ గురించి కూడా ఒక రోజు మాట్లాడాలి......

ఒక గౌరవ సభ్యుడు :—పాయింటు ఆఫ్ ఆర్డర్........

మిస్టర్ స్పీకర్ :—ఆర్ యూ రెయిజింగ్ పాయింట్ ఆఫ్ ఆర్డర్? ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్. ప్లీజ్ కోఆపరేట్—అయామ్ నాట్ సపోజ్డ్ టు స్టాప్ ఎనిబడి.....

శ్రీ ఎం. రఘుమారెడ్డి :—రాయలసీమ యొక్క కరువుకాటకాల గురించి ఎష్యూర్డు వాటర్ కృష్ణానది నుంచి గాని, తుంగభద్ర నుంచి కానీ ఇవ్వాలని స్ట్రయికు చేస్తున్నారు. వారి న్యాయమైన కోరికలను తీర్చవలసిందిగా ప్రభుత్వాన్ని మీద్వారా అర్థిస్తున్నాను. అంతేకాదు, యీరోజు మిగతా అనేక విషయాలు నేను మీకు మనవి చేశాను. వాటన్నిటిని గుర్తించాలి. ఇంతకు ముందు డి.కె. సమరసింహారెడ్డి పాసుబుక్‌లు ఇస్తున్నామని. జీ.వో. ఇస్తామని అన్నారు. అది త్వరలో అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని మనవి చేస్తున్నాను. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని మనవి చేస్తున్నాను. రోడ్లకు ఎంత డబ్బు కేటాయించారో తెలుపవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడున్న పరిస్థితి బాగా లేదని అన్నారు. ఏమి చెప్పుతున్నారో అది చేయాలని మనవి చేస్తున్నాను. మొట్టమొదటిసారి నాకు సహకరించిన మీ అందరికి కూడా కృతజ్ఞతలు తెలియచేస్తూ ప్రభుత్వం సక్రమంగా పరిపాలన చేస్తుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ .... తమకు తెలుసు ఇది వరకు తమరు ఇండిపెండెంట్సు గ్రూప్‌కు అధిపతిగా ఉన్నారు. లీడర్‌గా ఉన్నారు. ఏప్పుడైనా రికగ్నయిజ్డు పొలిటికల్ పార్టీకి అయిన తరువాత ఇండిపెండెంట్స్‌కు అవకాశం ఇవ్వడం సంప్రదాయం. ఇప్పుడు ఆ సంప్రదాయాన్ని అధిగమించి...

మిస్టర్ స్పీకర్ :— 11వ స్పీకరు ఆయన .........

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇది ఒక ప్రిసిడెంటు అవుతుందని నా భయం ఇది ప్రిసిడెంటు కాకూడదు.

మిస్టర్ స్పీకర్ :— నిన్న పర్సనల్‌గా రెక్వెస్టు చేసినందుకు టైమ్ ఇస్తున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :— అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంపై ప్రవేశపెట్టిన తీర్మానానికి ధన్యవాదాలు తెలియచేస్తూ నూతన ప్రభుత్వానికి గౌరవ శాసనసభ్యులకు మా డెమోక్రటిక్ పీపుల్స్ ఫ్రంట్ తరపున హృదయ పూర్వకంగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక నెల మాత్రమే అయింది కాబట్టి ఎటువంటి పాలసీ నిర్ణయాలు తీసుకోలేదు కాబట్టి కొన్ని సూచనలు మాత్రం చేస్తున్నాను. వెంటనే ఈ మార్చిలో నూతన బడ్జెట్ ప్రవేశపెట్టే లోపల అమలు చేస్తుందని మీ ద్వారా మా అభిప్రాయాలు ప్రభుత్వం ముందు ఉంచుతున్నాను ముఖ్యంగా గవర్నర్ గారి ప్రసంగంలో తెలుగుగంగ శ్రీశైలం ప్రాజెక్టుల విషయం ప్రస్తావించి ఇతర ప్రాజెక్టులను వదిలేశారు. ప్రస్తుతం సాగు అర్థం కాలేదు. మీకు తెలుసు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో శ్రీకాకుళంజిల్లా చాల వెనుకబడి వున్నది. ఈరోజు ఒరిస్సాలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో మీరు మళ్ళీ అధికారం చేపట్టారు. కాబట్టి, ఈ రెండు ప్రభుత్వాలు కలిసి, రాష్ట్ర ముఖ్య మంత్రి చొరవ తీసుకొని ఇద్దరు ముఖ్యమంత్రులు కలిసి, సమావేశమై వెంటనే వంశధార రెండవదశకు క్లియరెన్సు ఇవ్వడానికి నూతన ప్రభుత్వం చర్య తీసుకో వాలని కోరుతున్నాను. నేషనల్ ఫ్రంటు ప్రభుత్వం వారు కూడా సిద్ధంగా ఉన్నారు. కొత్త సంవత్సరంలో వంశధార రెండవ దశకు నూతన ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు వెంటనే సత్వర చర్య తీసుకుని శ్రీకాకుళం జిల్లాకు పరిష్కార మార్గం కనుగొనాలని మీ ద్వారా కోరుతున్నాను.

గత శాసన సభలో అన్ని పక్షాల వారు కూడా వుమెన్స్ పాలిటెక్నిక్ కళాశాల గురించి ప్రస్తావించడం జరిగింది. కొత్త ప్రభుత్వం జాన్ లిష్టు చేసింది. అయితే, డబ్బు ఎంత మంజూరు చేశారు? జాన్ లిష్టు చేసినంత మాత్రాన సరిపోదు. ఎంత డబ్బు రిలీజ్ చేశారో ముఖ్యమంత్రిగారి ప్రసంగంలో తెలియ చేయాలని కోరుతున్నాను. తరువాత బడ్జెట్ అనేది ఒక పవిత్రమైన గ్రంథం. గత 7 సంవత్సరాలుగా అంతకు ముందు కూడా బడ్జెట్‌ను క్షుణ్ణంగా పరిశీలిస్తూ పొందుపరిచారు. ఫైనాన్సు మినిస్టరుగారు పత్రికా ప్రకటన ఇచ్చారు. చాలా సంతోషము. అమలుచేయాలని ఫైనాన్సు మినిస్టరుగారిని కోరుతున్నాను. 1988-89 బడ్జెట్‌లో పొందుపరిచారు ఆ కాలేజీ గురించి, జి. వో. ఇచ్చారని తెలిసింది. అమలు జరచనిది బడ్జెట్‌లో ఎందుకు పొందుపరచారు. బడ్జెట్‌లో పొందుపరచి అమలు కాకుంటే బడ్జెట్ శాలూకు ప్రాధాన్యత ఏమిటి? ఇంతకు ముందు ఏక్స్‌ప్రెస్ చేయడం జరిగింది. శ్రీకాకుళం జిల్లా వుమెన్స్ పాలిటెక్నిక్ మార్చిలోపల అమలు జరగడానికి తక్షణ చర్యలు తీసు కోవాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అలాగే మండల వ్యవస్థ — ఇంతకు ముందు ప్రభుత్వం కల్పించినటువంటి మండల వ్యవస్థను కూడా పునఃపరిశీలిస్తామన్నారు. మీరు చేయబోయే ముందు శాసనసభ్యులతో క్షుణ్ణంగా డిస్కషన్ చేయాలని కోరుతున్నాను. శాసన సభ్యులు అందరి తాలూకు అభిప్రాయాలు తీసుకుని మార్పు చేయాలి తప్ప ఏదో మార్పు

మార్పు చేస్తామనీ అంటే ప్రజలు తిరుగుబాటు లేకుండా, ప్రజలయొక్క విశ్వాసం తీసుకుని, అభిప్రాయాలు తెలుసుకుని మార్చాలని కోరుతున్నాను.

అలాగే, బ్యాక్‌వర్డ్ క్లాసు కమిషన్‌కు సంబంధించి-ఇంతకుముందు 44 శాతం చేసింది. వెనుకబడినతరగతులవారు సంతోషించారు. కాని జి. వో. ను స్ట్రైక్‌డౌన్ చేశారు గత ప్రభుత్వం అప్పీలు చేయలేదు. ఈ ప్రభుత్వం అయినాసరే వెనుకబడిన తరగతుల అభివృద్ధి గురించి వెంటనే అప్పీలుచేసి ఇంతకుముందు ప్రభుత్వంలో
12-10 గం. 44 శాతం ఏదైతే కల్పించారో దాన్ని రెస్టోర్ చేయడానికి నూతన ప్రభుత్వం
మధ్యాహ్నం చర్యలు తీసుకుని వెనుకబడినతరగతుల వారి సంక్షేమం చూస్తుందని ఆశిస్తున్నాను.

అదే విధంగా వెనుకబడిన తరగతుల వారి విషయంలో ఒక కమిషన్ వేయవలందిగా కోరుతున్నాను శ్రీకాకుళం జిల్లా లోని అనేక వెనుకబడిన జాతుల వారు ఈనాడు ప్రభుత్వ కన్సెషన్స్ పొందుతున్నారు. నేను కూడా వెనుకబడిన తరగతికి చెందిన వాడినే. ఎటువంటి వసతులు లేక, కేవలం ఒక్క శాతం కూడా చదువులేనివారు, కొన్ని కులాల వారు ఓపెన్ కాంపిటేషన్ కేటగిరిలో వున్నారు. కొన్ని కులాల వారిని ముఖ్యంగా 'సామంతులు' అనే కులం వారి విషయం గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురాగా, వారి విషయంలో అధికారులకు ఆదేశాలను యివ్వడం జరిగింది. కానీ అవి అమలు కాలేదు. కనుక అమలు జరిగే విధంగా చూడవలసిందిగా క్రొత్త ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఒక కమిషన్ వేసి, చర్చించి, లోపాలు ఏవయినా వుంటే సరిదిద్దవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడు రాయితీలను అనుభవిస్తున్న కులాల కంటే యింకా హీన స్థితిలో వున్న కులాలను మీరు గుర్తించి వెంటనే జీ.వో ద్వారా వారిని వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చకపోతే, వారిలో అసంతృప్తి ఏర్పడే ప్రమాదం వుంది. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ఒక కమిషన్ వేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. జనాభా ప్రాతిపదిక మీద రిజర్వేషన్ సౌకర్యం కల్పించండి. జనాభా ప్రాతిపదిక మీద ఎలాట్‌మెంట్ యివ్వండి. ఏదో చేస్తామని చెప్పడమే తప్ప క్రియారూపకంగా అమలు జరుగలేదు. అందువల్ల ఖచ్చితంగా అమలు చేయవలసిందిగా కోరుతున్నాను,

పవర్ సెక్టర్ విషయం చూదాం. పవర్ సెక్టర్ విషయం అందరికీ తెలుసు, ప్రత్యేకంగా చర్చించవలసిన అవసరం లేదు. ప్రతి సభ్యునికీ తెలుసు. క్రొత్త ప్రభుత్వం వెంటనే రిస్టోర్ చేయాలని కూడా మేము ఆశించడం లేదు. ప్రణాళిక ఏమిటి అనేది చెప్పండి. ఒక సంవత్సరం అవకాశం యిస్తున్నాము. వచ్చే సంవత్సరం అయినా పవర్ ప్రాబ్లం లేకుండా చేస్తారని ఆశిస్తున్నాము. వచ్చే సంవత్సరం నాటికి పవర్ ప్రాబ్లం రాకుండా చేస్తామని పవర్ మినిష్టరు గారు ప్రకటనలు చేస్తున్నారు. అది క్రియా రూపంలో అమలు జరుగుతుందని ఆశిస్తున్నాము, ఒక్క సంవత్సరం టైం యిస్తున్నాము. ఈ సమస్య గురించి వచ్చే సంవత్సరం సమావేశాల్లో ప్రస్తావిస్తాను. అప్పటి ప్రభుత్వం పైన అప్పట్లో ప్రతిపక్షంలో వున్న మీరు విమర్శలు చేశారు. అటువంటి విమర్శలు చేసే అవకాశం రాకుండా ఒకటి రెండు సంవత్సరాల్లో ఈ రాష్ట్రంలో పవర్ పొజిషన్‌ను యింప్రూవ్ చేయవలసిందిగా క్రొత్త ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కరెంట్

కరెంట్ మీటర్ల విషయంలో, సామాన్య కన్జ్యూమర్ మీటర్ పెడితే రూ.300 ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటు డిమాండ్ చేస్తున్నట్లుగా, ఆ మేరకు సర్క్యులర్ వచ్చినట్లుగా అధికారులు చెప్పారు. ఈ విషయంలో కన్జ్యూమర్స్ కన్ఫ్యూజన్‌లో పడ్డారు. ఇది ఎంతవరకు వాస్తవం అనే కన్ఫ్యూజన్‌లో వారున్నారు. ఇంతకు ముందు రూ. 60 కడితే మీటర్ యిచ్చేవారు. యిప్పుడు 300 ప్రపోర్షనేట్ ఛార్జెస్ కట్టవలసిందిగా కన్జ్యూమర్‌ను కోరుతున్నారు. ఈ విషయం పవర్ మినిస్టర్ ఆలోచించి, కన్జ్యూమర్స్ మీద ఆర్థిక భారం ఎక్కువగా పడకుండా పునఃపరిశీలన చేసి, మీ విధానాన్ని ప్రజానీకానికి తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

డ్రింకింగ్ వాటర్ విషయం తీసుకుందాం. చాలా గ్రామాల్లో ఇప్పటికే పరిస్థితి చాలా దయనీయంగా వుంది. చాలా గ్రామాల్లో త్రాగ నీటి కొరకు కనీసం 4 కిలో మీటర్ల దూరం వెడుతున్నారు. అటువంటి ప్రాంతాలలో డ్రింకింగ్ వాటర్ కావాలంటే కనీసం అక్కడ బోర్ వెల్స్ కూడా వేయలేని స్థితిలో ప్రభుత్వ విధానం వుంది. లిస్ట్-1, లిస్-2, లిస్టు-3 లో వున్న విలేజెస్ మాత్రమే ప్రభుత్వం బోర్ వెల్స్ వేయగలుగుతుంది. కాని కొన్ని గ్రామాల్లో సామాన్య మానవుడు మంచి నీరు లేక బాధపడితే, అక్కడ బోర్ వెల్స్ వేయలేక పోతున్నారు. ఇంతకుముందు బడ్జెట్ సమావేశంలో అప్పటి పంచాయతీరాజ్ శాఖా మంత్రి శ్రీ చంద్రశేఖర్‌కు కూడా ఈ విషయం చెప్పడం జరిగింది. అప్పట్లో సమయం లేక వారు సమాధానం యివ్వలేదు. పంచాయతీరాజ్ మంత్రి గారు వచ్చి నేను చూపించిన దగ్గర బోర్ వెల్ వేయించగలరా? లిస్టులో ఆ విలేజ్ పేరు వుండాలని అంటున్నారు. కొన్ని చోట్ల లిస్టులో వున్న విలేజ్‌లో మంచి నీటి సమస్యే వుండడం లేదు. కానీ అవి లిస్టులో వుండడం వల్ల అక్కడ బోర్ వెల్స్ వేయడం జరుగుతోంది. అలా కాకుండా మంచినీరు లేని విలేజెస్‌ను గుర్తించి అక్కడ డబ్బు ఖర్చు చేయండి. లిస్టెడ్ విలేజెస్ విషయంలో, అక్కడ సమస్య లేనప్పుడు డబ్బు దుర్వినియోగం చేయకుండా వుండవలసిందిగా కోరుతున్నాను. ఉదాహరణకు ఒక విలేజ్‌లో నాలుగు బోర్ వెల్స్ వుండి, వారికి మంచినీటి కొరత వుండదు. కానీ ఆ విలేజ్ పేరు లిస్టులో వుండడంవల్ల అక్కడ బోర్ వెల్స్ వేస్తామని మీ స్టాఫ్ అంటున్నారు. అనవసరంగా లక్షలాది రూపాయల దుర్వినియోగం జరుగుతోంది. వాస్తవంగా, ఏ గ్రామంలో మంచినీరు లేదనేది పరిశీలన చేసి ఆ గ్రామాలకు డబ్బు ఖర్చుచేయండి. డబ్బు వృధాకాకుండా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

పట్టేదారు పాస్‌బుక్స్ విషయం తీసుకుందాము. మనం 'రికార్డ్స్ ఆఫ్ రైట్స్' చట్టం చేశాము. లీగల్ శాంక్టిటీ వుండాలనే వుద్దేశంతో చట్టం చేశాము. అందువల్ల పాస్‌బుక్స్‌ను త్వరితగతిని యివ్వించండి. సామాన్య మానవుడు బెయిల్ సర్టిఫికేట్ కావాలంటే, బెయిల్ కోసం పెట్టుకోవాలంటే విలేజ్ అసిస్టెంట్ దొరకక సర్టిఫికేట్ తీసుకోలేక జైల్‌లోనే వుంటున్నాడు. పట్టేదారు

పాస్ బుక్స్‌కు లీగల్ శాంక్టిటీ యిస్తే గనుక రాజ్యాంగంలో ఆ విధంగా చెబితే బెయిల్ పొందవచ్చు. ఈ కార్యక్రమం యుద్ధప్రాతిపదిక మీద మొదలయింది తెలుగుదేశం ప్రభుత్వం వారు ఆ కార్యక్రమం మొదలు పెట్టారు. పట్టేదారు పాస్ బుక్స్ వస్తాయనే ప్రజలు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నందున తక్షణమే పట్టేదారు పాస్ బుక్స్ యిప్పించడానికి నిర్దుష్టమైన చర్యలను తీసుకోవలసిందిగా మీద్వారా గౌరవ రెవిన్యూ మంత్రిగారిని కోరుతున్నాను.

ఈ రాష్ట్రంలో మత్స్యకారులు, గీత పనివారు, చేనేత కార్మికులు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారు. వారి విషయంలో స్పెషల్ స్కీమ్స్ మీరు తీసుకోండి. వీవర్స్ విషయంలో కమిషన్ యివ్వండి. ఇండస్ట్రీస్ విషయంలో, పరిశ్రమలు పెట్టుకోడానికి ఎన్నో రాయితీలను మీరు యిస్తున్నారు. వీవర్స్, టాడీ టేపర్స్ విషయంలో ఎందుకు రాయితీలను యివ్వడం లేదు? ఈ సమాజంలో ఎవరయితే బాగా అణగద్రొక్కబడి వున్నారో వారిని గురించి ఆలోచించండి. వారి మన్ననలను పొందండి. ఇటువంటి కార్యక్రమాలను మీరు చేపట్టకపోతే, వారు నిరాశ చెందుతారు. క్రొత్త ప్రభుత్వం ఏదో చేస్తుందని ఆశిస్తే, వారికి నిరాశే మిగులుతుంది. కనుక వారికి నిరాశ కలిగించకుండా ఈ ప్రభుత్వం చర్యలను తీసుకోవాలని, వారికి సబ్సిడీ కార్యక్రమాలు చేపట్టాలని తమద్వారా మనవి చేస్తున్నాను.

హౌసింగ్ స్కీము విషయం తీసుకుంటాము. రూ. 8000/- స్కీమును మీరు అమలు చేస్తున్నారు. మీరు యిస్తున్న రూ. 8000/- ఫిషర్ మెన్ వున్న ఏరియాలో సరిపోవడం లేదు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పెషల్‌గా వ్రాస్తే ఫౌండేషన్స్ వేయాలంటే, అడిషనల్‌గా మరో వెయ్యి రూపాయలు యిస్తున్నారు. కలెక్టర్స్ (జిల్లా) దగ్గర నుండి ప్రపోజల్స్ రానప్పటికీ, ఫిషర్ మెన్ విషయంలో డబ్బు ఎన్‌హాన్స్ చేయడానికి ప్రయత్నించండి. మెట్ట ప్రాంతాలలోను, ఫిషర్ మెన్ వున్న ఏరియాస్‌తో కూడా రూ. 8,000 ఎంత మేరకు సరిపోతుందో మీరు ఆలోచించి, సక్రమమైన నిర్ణయాలను తీసుకొని, డబ్బు ఎన్‌హాన్స్ చేయడానికి క్రొత్త ప్రభుత్వం ప్రయత్నించాలని కోరుతున్నాను.

శ్రీ కోటా రామచంద్రరావు కమిషన్ రిపోర్టు గురించి ప్రస్తావించ దలచాను. గడ్డి అన్నారం, హిటాచీ, వీటి గురించి కూడా సభ్యులు తెలుసుకోవాలి కనుక శాసనసభ సమావేశాలు అయ్యేలోపల ఆ రిపోర్టు ప్రింటు అయినట్లుగా కూడా తెలిసింది కనుక - ఈ నెల పదో తేదీలోగా కమిషన్ రిపోర్టును ఈ సభలో ప్రవేశపెట్టవలసిందిగా నేను సవినయంగా కోరుతున్నాను. ఈ కమిషన్ రిపోర్టును గురించి కొన్ని అపోహలు కూడా వున్నాయి కనుక సభలో ప్రవేశ పెట్టవలసిందిగా కోరుతున్నాను.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ విషయం పరిశీలించినట్లయితే, ఎప్పుడు ఎగ్జామినేషన్స్ పెడతారో, ఎప్పుడు రిజల్ట్స్ వస్తాయో, ఎప్పుడు

పోస్టులు ఫిలప్ అవుతాయో తెలియని పరిస్థితి వుంది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు, రెండు, మూడు పోస్టులు ఖాళీ వున్నాసరే, ప్రతి సంవత్సరం సిస్టమేటిక్‌గా నోటిఫికేషన్ యిచ్చి, సెలక్టు చేసుకునే దాకా కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయి. జూనియర్ అసిస్టెంట్స్ నియామకం కూడా మన రాష్ట్రంలో ఎ.పి.పి.యస్.సి. పరిధిలోనికి తీసుకువచ్చారు. గవర్నమెంట్ హైస్కూల్సులో సిబ్బంది లేరు. ఖాళీలు వున్నట్లుగా సర్వీస్ కమిషన్‌కు తెలియజేసినా యింతవరకూ నోటిఫికేషన్ కూడా జారీ చేయలేదు. అడ్మినిస్ట్రేషన్ అంతా డెడ్ లాక్ అవుతోంది. అడ్మినిస్ట్రేషన్ సాఫీగా జరగడం కోసం ఎ.పి.పి.యస్.సి.ని పునర్వ్యవస్థీకరించవలసిందిగా కోరుతున్నాను. ప్రతి సంవత్సరం మార్చి చివరకు ఏర్పడే ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ యివ్వాలి. ప్రతి సంవత్సరం సిస్టమేటిక్‌గా ఖాళీలు భర్తీ అవుతేనే అడ్మినిస్ట్రేషన్ సాఫీగా నడుస్తుంది. ఎప్పుడో ఆరు మాసాల క్రింతం ఎగ్జామినేషన్ పెడితే, యింకా రిజల్ట్సు రాని పరిస్థితి వుంది. ఎ.పి.పి.యస్.సి. విషయంలో నూతన ప్రభుత్వం తగుచర్యలు తీసుకొని, పునర్వ్యవస్థీకరణ చేసి, ప్రజల అపోహాలను తొలగించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

బి.సి విద్యార్థుల స్కాలర్‌షిప్స్ విషయం రియంబర్స్‌మెంట్ విషయం గురించి చెప్పదలచుకున్నాను. గత ఆరు సంవత్సరాలుగా బి.సి. విద్యార్థుల స్కాలర్‌షిప్స్‌ను రియంబర్స్‌మెంట్ చేయడం లేదు. ప్రభుత్వం జీ.వో.లు యిస్తుంది. సంతృప్తిని కలిగిస్తుంది. కానీ డబ్బు శాంక్షన్ చేయకపోతే లాభం ఏమిటి? కానీ అనేక కళాశాలల్లో బి.సి. విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్‌మెంట్ కాలేదు. స్కాలర్‌షిప్స్ కమిటీ చైర్మన్‌గా నేను రాష్ట్రం అంతటా పర్యటించడం జరిగింది. ప్రభుత్వం జీవోలు యిస్తోందే తప్ప డబ్బు లేదు బి.సి. స్కాలర్‌షిప్స్ విషయంలో ప్రభుత్వం నుండి డబ్బు రానందున కాలేజ్ ద్వారా రియంబర్స్ చేస్తున్నట్లుగా కొన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్ తెలపడం కూడా జరిగినది. అందువల్ల గత ఆరు ఏడు సంవత్సరాలుగా వున్న పాత బకాయిల విషయంలో, ప్రభుత్వం యిచ్చిన జీ.వో.లు అమలుజరుపడానికి చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను.

నీటి శిస్తు విషయం తీసుకుందాం. ఈనాడు శ్రీకాకుళం జిల్లాలో అనేక ప్రాజెక్టులు వున్నాయి. వాటి పైన ఒరిస్సా ప్రభుత్వం ప్రాజెక్టులను కట్టింది. అందువల్ల మన ప్రాజెక్టులకు నీరు రావడం లేదు. కానీ శిస్తు మాత్రం వసూలు చేస్తున్నారు. ఈ విషయం పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

సెరీకల్చర్‌ను అభివృద్ధి చేయాలని క్రొత్త ప్రభుత్వం సంకల్పించింది. ఇంతకుముందు ప్రభుత్వంలో 400 సొసైటీలను ఈ రాష్ట్రంలో ఫార్మ్ చేశారు. ఎంతో మంది, సెరీకల్చర్ అభివృద్ధి చెందుతున్నదని డిపాజిట్ కట్టి సభ్యులు అయినారు. కానీ పరిస్థితి మాత్రం అగమ్యగోచరంగా వుంది. 400 సొసైటీలు రికగ్నయిజ్ అయినాయి. కానీ వాటికి ఎవరు అప్పు యిస్తారు? నాబార్

యిస్తుందా? ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది ఒక్కొక్కరి నుండి రూ. 60/- షేర్ క్యాపిటల్ క్రింద వసూలు చేశారు. సమాధానం యిచ్చే సందర్భంగా వివరీకరించవలసిందిగా కోరుతున్నాను.

ఆంధ్రా యూనివర్సిటీలో 7వ ప్రణాళికా కాలంలో 40 పోస్టులకు రీడర్స్, ప్రొఫెసర్స్, మిగతా పోస్టులకు సిస్టమేటిక్ గా యింటర్ వ్యూస్ జరిగాయి. గత ప్రభుత్వ కాలంలో పర్మిషన్ వస్తుందని ఆశపడ్డారు. కానీ వెంటనే ఎన్నికలు వచ్చినందున సెలక్టు అయినప్పటికీ ఫలితాలను ప్రకటించలేదు. ఆ సమస్య ప్రభుత్వం దగ్గర పెండింగులో వున్నది. యూనివర్సిటీ నుండి జాయింట్ యాక్షన్ కమిటీ వేసుకొని మా దగ్గరకు వచ్చారు. మీరు మార్చి ఆఖరు లోగా జీ.వో. యివ్వనట్లయితే 7 వ ప్లాన్ పోస్టులు వృథా అవుతాయి. అన్ యుటిలైజ్ అవుతాయి. ప్రొఫెసర్స్, రీడర్స్, యితర పోస్టులకు గాను సిస్టమేటిక్ గా యింటర్ వ్యూస్ కూడా జరిగినందున, క్రొత్త ప్రభుత్వం అమలు చేయవలసిందిగా కోరుతున్నాను.

12-20 గం. మధ్యాహ్నం అలాగే సెంటర్-స్టేట్ రిలేషన్స్ క్రొత్త ప్రభుత్వం మాత్రం సెంటర్ తో సత్సంబంధాలు కలిగి ఉండాలి. సెంటర్ కి వనరులు ఎక్కువగా ఉంటాయి కాబట్టి వారితో సత్సంబంధాలు కలిగి ఉండి వనరులు ఎక్కువ తెచ్చుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి. సెంటర్-స్టేట్ రిలేషన్స్ మెయిన్ టెయిన్ చేస్తామని గవర్నరు గారి ప్రసంగములో ఉంది. నేను చాలా సంతోషిస్తున్నాను. ఎక్కువగా సంబంధాలు ఏర్పరచుకొని అన్ని ప్రాజెక్టులకు క్లియరెన్స్ తెచ్చుకొని ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి పాటుపడాలని చెప్పి క్రొత్త ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మూతపడిన పరిశ్రమలు అనేకం ఉన్నాయి. మీరు క్రొత్త పరిశ్రమలు పెట్టేముందు మూతపడిన పరిశ్రమలు ఎన్నో చూడాలి. క్రొత్త పరిశ్రమలు స్థాపించాలంటే చాలా కోట్ల రూపాయలు కావాలి. మూతపడిన పరిశ్రమలు తెరిపించడానికి మాత్రం తక్కువ డబ్బు సరిపోతుంది. కాబట్టి మూతపడిన పరిశ్రమలు-సర్ సిల్క్ గురించి మిత్రపక్ష శాసనసభ్యులు అప్పుడు ఎన్నో రిప్రజెంటేషన్స్ చేశారు. మూతపడిన పరిశ్రమలను గుర్తించి వాటికి డబ్బు ఎలాట్ చేయండి. సర్ సిల్క్ ఫ్యాక్టరీ, మూతపడిన లఘుపరిశ్రమలు, కుటీర పరిశ్రమలు, ఖాదీపరిశ్రమలు-వీటన్నిటికి డబ్బు ఎలాట్ చేయాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం చాలా అనాలోచితముగా, అసంపూర్ణముగా, అసంబద్ధముగా చాలా అపశృతులతో కూడుకున్నటువంటి ప్రసంగం తప్ప మరేమీ కాదు. గత పదు సంవత్సరాల తరువాత ప్రజలు ఒక మార్పును కోరారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే మరి క్రొత్త ప్రభుత్వం తమ యొక్క ఆలోచనా విధానాన్ని వచ్చే ఐదు సంవత్సరాలలో ఈ ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని రంగాలలో సవిధంగా అభివృద్ధి చేస్తాము

అనేటటువంటి అంశాలను గవర్నరుగారి ప్రసంగములో పేర్కొంటుందని మేము చాలా ఆశించాము. గవర్నరుగారి ప్రసంగము బయటకు వచ్చాక ఈనాడు ప్రజలు చాలా నిరాశతో ఉన్నారు. ఈ ఎన్నికలలో ఒక విచిత్రమైన తీర్పును ప్రజలు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ వారు తమ ఎన్నికల ప్రణాళికలో ఏమీ చెప్పలేదు. నా దగ్గర కాపీ ఉంది. వారి యొక్క సెంటర్ మేనిఫెస్టోకి అనుబంధముగా రాష్ట్ర ప్రణాళికను వారు దానికి జతపరచారు. అందులో చాలా చిన్నచిన్న విషయాల గురించి వారు చెప్పారు. రెండు రూపాయల కిలో బియ్యం ఎన్. టి. రామారావు గారు ఇస్తే ఏమి ఉంది—అలాగే చెన్నారెడ్డిగారు ముఖ్య మంత్రయి రెండు రూపాయలు కిలో బియ్యం ఇచ్చినా దానిలో మార్పు ఏమీ లేదు. అది తప్ప మిగతా అంశాల గురించి, ఏ అంశం ఆ మేనిఫేస్టోలో లేదు. మహాత్మా గాంధీ, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వంటి మహానుభావులు ఉన్నటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఆ పార్టీ ఎన్నికల ప్రణాళి లో ఎంట్రీ టాక్స్ తీసేస్తామని చెప్పడం జరిగింది. మరి ఎంట్రీ టాక్స్ తీసేస్తామని చెప్పడంలో దాని అంతరార్థం ఏమిటో తెలియదు ఎన్నికలలో నిధుల వసూళ్ళు ఉంటాయి. ఏది ఏమైనప్పటికి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు. దాని తరువాత ప్రభుత్వం హస్తగతం చేసుకున్న తరువాత ఎంట్రీ టాక్స్ గురించి ఎందుకు ఆలోచన చేస్తున్నారు? మరి ఎత్తివేయడానికి ఆలోచన దేనికి? కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత, ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన తరువాత ఎత్తివేయకపోవడానికి కారణం ఏమిటి? ఇందులో ఏమైనా గూడుపుఠాణీ ఉందా? ప్రజలలో అప్పుడే ప్రభుత్వం అంటే అనుమానాలు కలిగించే విధముగా ఉందని చెప్పడానికి విచారిస్తున్నాను. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విషయాలు—ముఖ్యంగా రైతులకు ఋణాలు మాఫీ విషయం ఏమీలేదు గవర్నర్ గారి ప్రసంగములో అసలు ఏమీ మాట్లాడలేదు. ఈనాడు కేంద్రములో వచ్చిన కొత్త ప్రభుత్వం ఋణాలు మాఫీ చేయడం గురించి స్పష్టం చేసింది. అంతేకాదు, భారత దేశములో ఇతర రాష్ట్రాలలో కాంగ్రెస్ పరిపాలన చేస్తున్నటువంటి రాష్ట్రాలలో మరి వారు వచ్చే ఎన్నికలకో, దేనికో భయపడి ఏమో కాని ఋణాలు మాఫీ చేస్తామని ప్రకటించారు. మరి ఆంధ్ర రాష్ట్రములో కనీవినీ ఎరుగని రీతిలో మొత్తం యావత్ భారత దేశములో వారు ఆలోచించారు. ప్రత్తి రైతుల ఆత్మహత్యలు, రైతుల ఆత్మహత్యలు, ఆర్టిజాన్స్ యొక్క ఆత్మహత్యలు—ఇవన్నీ జరిగినా కూడా మరి మీరు ఈ ప్రణాళికలో చెప్పకపోయినప్పటికీ కూడా కనీసం గవర్నరుగారి ప్రసంగములో అయినా చెపుతారని ఆశించాము. దాని గురించి ఒక్క మాట కూడా లేదు. అంతేకాదు, నీటితీరువాను స్థిరీకరిస్తామని అన్నారు, క్రమబద్ధముగా వసూలుచేస్తామన్నారు అందులో. దాని గురించి ఒక్క మాట కూడా లేదు. ఎన్నికల మేనిఫేస్టోలో చెప్పినా ఈనాడు గవర్నరుగారి ప్రసంగములో ఇలాంటిది లేదు. ఏమి చెప్పకుంటే మేము ఏమి చేయాలి? అధికారం ఇప్పుడిప్పుడే వచ్చింది అంటే గతములో ఎన్నో సంవత్సరములు అధికారములో ఉన్న సంగతి మరచిపోయారా!

ఈ ఏడు సంవత్సరములు చేప పిల్లలు నీటిలోంచి బయటకు వస్తే గిలగిలా కొట్టు కున్నట్లు కొట్టుకొని కొట్టుకొని ఈనాడు అధికారంలోకి వచ్చి అయ్యా ఏమైనా చెప్పండి ఈ రాష్ట్రాన్ని తిరిగి భారతదేశములో అన్నపూర్ణగా తీర్చిదిద్దుతాము, అన్నపూర్ణగా తీర్చిదిద్దడానికి ఎటువంటి ప్రణాళికలు రూపొందిస్తామని, దానికి వనరులు ఈ విధంగా సేకరిస్తాము అంటే డబ్బు ఎటు వస్తుందో తెలియదు. ఎటువంటి ప్రణాళిక చేస్తారో తెలియదు. నక్సలైట్స్ ఇద్దరు ఎమ్. ఎల్. ఎల్. లను వారు దయతలచి వదిలిపెడితే ఏదో మేము చేశామని చెప్పుకోవడం అసలు ఎలాంటి చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పకుండా నక్సలైట్స్ విషయంలో ఏ విధంగా మాట్లాడారో ఆ వాస్తవాలను ప్రజలకు చెప్పకుండా దానిమీద తృప్తిపడి మేము ధికారానికి వచ్చాము. చాలా సంతృప్తికరంగా ఉన్నాము, మేము కాదు అధికారులు కూడా భరోసాగా ఉన్నారు కాబట్టి ప్రజలందరికి శుభా కాంక్షలు అని చెప్పే విధంగా ఈనాడు కాంగ్రెస్ పార్టీ ఈ మేనిఫెస్టోలో కానివ్వండి, గవర్నరుగారి ప్రసంగములో కానివ్వండి కేవలం తెలుగుదేశం గతములో చేసిన విషయాల మీద చెప్పడం తప్ప ఇక ఎలాంటిది చెప్పలేదు. సరే మీరు తెలుగుదేశం పార్టీ మీద గవర్నరుగారి ప్రసంగములో గత ప్రభుత్వం మీద ఉన్నటువంటి కక్షను పరోక్షంగా ఇందులో స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఏమి చేయలేదు. గత ప్రభుత్వం ఏమి చేయ లేదంటె మీరు గత ఏడు సంవత్సరాలుగా తెలుగుదేశం ప్రభుత్వానికి ఎలాంటి సూచనలు ఇచ్చారో అనేది అసలు చెప్పండి. మీరు ఇచ్చిన నిర్మాణాత్మకమైన సూచనలు ఏమిటి, తెలుగుదేశం పార్టీ ఏమి చేయలేకపోయింది, మీరు ఏమి చేశారు అన్నదేమి కూడా స్పష్టం చేయలేదు.

శ్రీ ఎ. ధర్మారావు (వేమూరు) :— మీరు పెట్టిన నూరు ఛార్జీలు.......

Mr. Speaker :— Mr. Dharma Rao. you are a senior Legislator. Please do not interrupt. Please hear me. According to the rules there should not be interruptions. When your chance comes, you might reply. Unless there is a point of order. I have no right to interfere.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :— ఒక సీనియర్ సభ్యుడు చక్కగా మాట్లాడతాడని ఆశించాము. ఇప్పుడు చాలా డిస్సాపాయింట్ అయినామని తమ ద్వారా చెపుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— అది ఆఖరున చెప్పండి. I will give you a chance in the end. Let us concentrate on the debate. Please Cooperate.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— నూరు ఛార్జీలు తెలుగుదేశం ప్రభుత్వం మీద వేశాము. మేము 100 ఛార్జీలు వేస్తే, ఎట్లా మీకు ఒట్లు వేయడం జరిగిందన్నదే మాకు ఉన్న కన్‌ఫ్యూజన్. 100 ఛార్జీలు—

అడ్మినిస్ట్రేటివ్ లేప్సెస్ మీద చేశాము ఈనాడు తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్య మంత్రి శ్రీ ఎన్. టి. రామారావుగారు ఈ భారతదేశములో......

(ఇంటరప్షన్స్)

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— మాజీ ముఖ్యమంత్రి......

Mr. Speaker :— I appeal to you once again anything....

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి అన్నాను......

Mr. Speaker :— Any insinuation or any cause to create insination, reaction and provocation....Please avoid. We have got short time and let the debate go on. Anything which hurts anybody, Please avoid.

శ్రీ సి. నర్సిరెడ్డి :— స్లిప్ ఆఫ్ టంగ్, అంతేకాని ఆతడు అక్కడకు పోయినా ముఖ్యమంత్రికాదు. ఆయన ఇక్కడికి రాడు కదా, అంత భయము ఎందుకు?

Mr. Speaker :— I am very keen and I appeal to all of you. Let the debate go on. Let there not be any interruptions. Mr. Vidyasagar Rao, Please continue.

శ్రీ సి హెచ్. విద్యాసాగర రావు :— నేను ముఖ్యమంత్రి ఎన్. టి రామారావు అన్నది గతంలో టి. డి. పి. అధికారంలో ఉన్న సంగతికి సంబంధించి చెబుతున్నాను. ఆనాడు తెలుగుదేశం పార్టీకి ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి రామారావుగారిని, ప్రజలు ఇంతగా శిక్షించవలసిన అంశాలు, తప్పులు తెలుగుదేశం పార్టీ చేయలేదని ఘంటాపదంగా చెబుతున్నాను. 12-30 మ.

(ఇంటరప్షన్స్)

ఈ రాష్ట్రంలో గవర్నరు నుంచి మొదలుకుని ఏ విధంగా అప్రజాస్వామికంగా ఈ ప్రతిపక్షాన్ని గద్దె నుంచి దించాలనే ప్రయత్నం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గత 7 సంవత్సరాల నుంచి అధికారంలో లేదు. కాబట్టి ఏదో విధంగా ముఖ్య మంత్రి మీద తెలుగుదేశం పార్టీ మీద అభియోగాలు చేయడం వల్ల, సెన్సారు లేకుండా ఎన్నో సినిమాలు రావడం వల్ల, అడ్మినిస్ట్రేటివ్ ల్యాప్సెస్ వల్ల, కొంత తప్పు జరగడం, ఇటువంటివన్నీ....

(ఇంటరప్షన్స్)

Sri K. Prabhakara Rao (Amalapuram):—Sir, I rise on a point of order. The Governor is not physically present here, He is making comments against the Governor and others as if they wanted to dislodge the previous Government. Governor is not here to answer and I request you to delete that from the proceedings.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :—నేను గవర్నరు గారి ప్రసంగం మీద.

Mr Speaker :— I Will see.

Sri D. K. Samara Simha Reddy :—Sir, under rule 280 (vi) it has to be deleted.

Mr. Speaker :—I will go through the proceedings. It is the first Session after the elections. Let us not go on record any kind of unruly scenes or walk-outs. Just little restraint in speech might avoid any confrontation.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :—నేను గవర్నరు గారి ప్రసంగం మీద ఖచ్చితంగా ధన్యవాదాలు చెప్పాలనేది లేదు. మీకు తెలుసు, ప్రొసీడింగ్సు అన్నీ చూడవచ్చు లైబ్రెరీలో ఉన్నాయి. మంత్రిగారు కూడా చూడవచ్చు. Absolute sovereignty has been transferred to me and I have every right to speak against the Governor's Address గవర్నరుగారితో సహా మిగతా అందరూ అప్రజాస్వామిక పద్ధతిలో చేసిన ప్రచారం గోబెల్స ప్రచారం కంటే ఎక్కువయింది. చారిత్రాత్మకమైన గోబెల్స ప్రచారం ఆంధ్రప్రదేశ్‌లో నిజమయింది. ఏదేమయినా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ముఖ్యమంత్రిగా చెన్నారెడ్డిగారు ఉన్నారు. ప్రజాస్వామిక పద్ధతిలో తప్పకుండా గౌరవించాలి. ముఖ్యమంత్రిగారు డైనమిక్ లీడర్ అని నాకు తెలుసు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్నో ఉద్యమాలతో వారి జీవితం ముడిపడి ఉంది. వారు బెస్టు అడ్మినిస్ట్రేటర్ అని ఆంధ్ర ప్రదేశ్ ప్రజలందరికీ తెలుసు. కాబట్టి నేను వారి నుంచి ఆశిస్తున్నాను. ఈ నాడు చక్కటి నీతివంతమైన పాలన రాష్ట్రానికి ఇచ్చి, నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టాలి. గవర్నరు గారి ప్రసంగంలో దురదృష్టవశాత్తు, నీతివంతమైన పాలన నా ప్రభుత్వం అందిస్తుందని, అని చెప్పలేదు. నీతివంతమైన పాలనకు తిలోదకాలు ఇస్తున్నారా ? నీతిని 'డిస్పెన్స్' చేద్దామా ? It is a very sad thsng and unfortunate thing for State రాజకీయనాయకుల మీద ప్రజలకు కొంత నమ్మకం పోతోంది. ఇటువంటి పరిస్థితులలో గవర్నరు గారి ప్రసంగంలో 'నా ప్రభుత్వం నీతినిజాయితీతో ఉంటుందని' అని చెప్పక పోవడం విచారకరం. ఏదేమయినా.....

Sri D. K. Samara Simha Reddy :—Sir, Point of order....The Hon. Member raised defamatory word against the Governor and it is coutrary to rule 280 (vi) of the Rules of Procedure. "నీతివంతమైన పరిపాలన ఇస్తామని" గవర్నరు గారి ప్రసంగంలో చెప్పలేదు అని వారన్నారు. I request the Speaker to delete that. it is an insinuation and it is defamatory.

Sri Ch. Vidyasagar Rao :—He wants to take advantage......

Sri D.K. Samarasimha Reddy :—While they were speaking, when Members from my side were......

Mr. Speaker :—You read the objectionable portion.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి :—గవర్నరు గారి ప్రసంగంలో 'నా ప్రభుత్వం నీతివంతమైన పరిపాలన ఇస్తుంది' అని చెప్పలేదు అంటూ నీతి గురించి 'డిస్పెన్స్' అన్నారు. It is defamatory and I am very much conscious of what I am saying. You ask him, Sir.

(Interruptions)

There is also sub-rule (vii) at page 142.

Mr. Speaker :—Mr. Vidyasagara Rao, there is slight insinuation. I hope your intention is not insinuation. Apparently there is no objection of that word.

Sri Ch. Vidyasagar Rao :—Definitely not. గవర్నరు గారి ప్రసంగంలో 'నీతివంతమైన పాలన నా ప్రభుత్వం ఇస్తుంది' అనే అంశం లేదు..

(ఇంటరప్షన్)

Sri D.K. Samarasimha Reddy :—If he is allowed in that manner, I can also do the same thing.

Mr. Speaker :—You have raised the point of order and I have asked his explanation and he has answered.

శ్రీ సి హెచ్ విద్యాసాగర రావు :-లేని విషయాల గురించి చెబుతున్నాను. అది ఉండవలసింది అని అంటున్నాను.

Mr. Speaker :—I think I will have consider....

శ్రీ కె. బాపిరాజు :—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ కాదు. మీరు దయతో వినాలి. విద్యాసాగరరావు గారు మాట్లాడుతూంటే, వారు సీనియర్ శాసన సభ్యుడు కనుక మంచి మంచి విషయాలు చెబుతారని అనుకున్నాను.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :—All right. Not on a point of order......... come on. Please have the privilege of hearing Sri Bapiraju's humour and points. It will be very interesting to the new Members.

శ్రీ కె. బాపిరాజు :—నీతి అనేది ఈ ప్రభుత్వం ప్రస్తావించలేదని ఎంతో బాధ విద్యాసాగరరావు గారు పొందారు. దాని గురించి చెప్పనందువల్ల, ఆ కారణంగా ప్రభుత్వం చేయలేక పోతుందనే అనుమానం ఆయన సభ ముందు ఉంచారు. మీసాలున్న వారికి రోషం ఉన్నట్లుగా, కాషాయ వస్త్రాలు ధరించిన వారు శాంతి దూతలుగా అనుకుంటే ఇంక ఇబ్బందే లేదు. కాబట్టి ఈ మీసానికి

అవస్త్రానికి సంబంధించి, మాకు తోచినట్లుగా పెంచుకున్నాము, తోచినట్లుగా వేసుకున్నాము. నేను సరదాగా మాట్లాడుతున్నాను ఎవరి మీద గొడ్జు పెట్టుకో లేదు, ఈ 12 సంవత్సరాలుగా, మాజీ ముఖ్యమంత్రిగారి జోలికి కూడా ఎప్పుడూ వెళ్ల లేదు ....

(Interruptions)

Mr. Speaker ;—Please confine to your point.

శ్రీ ఎం. ఓంకార్ :—గవర్నరు గారి ప్రసంగంలో కాషాయ వస్త్రాల ప్రసక్తి ఏమిటి?

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :—Yon know Bapiraju is very......I have made earnest appeals half a dozen times not give scope for insinuations since this morning. Please reserve it for future.

శ్రీ కె. విద్యాధరరావు :—అధ్యక్షా. కాషాయ వస్త్రాలు అని క్లియర్ గా అంటే దాని గురించి పట్టించుకో లేదు.

మిస్టర్ స్పీకర్ :—దూరం నుంచి వారు మాట్లాడారు. మీరు విన్నారో లేదో ? ప్రివియస్ సి.ఎం. గారిని బాపిరాజుగారు మెచ్చుకున్నారు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :—అధ్యక్షా. బాపిరాజు గారు అన్నది కానివ్వండి, ఎవరన్నా కానివ్వండి, ఖచ్చితంగా పాటిస్తారు. శాసన సభలో ఉన్నది కేవలం శాసనాలు చేసుకోడానికి కానీ శాపనార్థాలు పెట్టుకోడానికి కాదు
12-40. మ. అనేది ఆయనకు తెలియాలి. ఇంకా అయిదు సంవత్సరాలు ఈ ప్రభుత్వం ఉండవలసి ఉంది. కాబట్టి ప్రభుత్వం యొక్క ఆలోచన ఏమిటో తెలియవలసిన అవసరం ఉందని నా తపన. కిలో రూ. 2/-బియ్యం పథకం-ఉంచుతామా? తీసి వేద్దామా ? ఈ పథకాన్ని సమర్థవంతంగా నడిపిస్తామని చెప్పడానికి దద్దరిల్లిపోతున్నారు కాబట్టి ఆ విషయం నాకు కావాలి. చాలా సార్లు గౌరవ ముఖ్యమంత్రిగారూ, మిగతా సభ్యులందరూ కూడా రూ 2/- బియ్యం పథకం మాదే అని అప్పుడు అన్నారు. గత 7 సంవత్సరాల నుంచీ అంటున్నారు మరి మీదే అయితే మీరు సమర్థవంతంగా దానిని చేయండి ఆ పంపిణీ వ్యవస్థను అంతే. ఏదో చేస్తామన్నారు కానీ ఆ పథకం వల్ల రూ. 400 కోట్లు సాలీనా నష్టపోతున్నామని, మిగతా సంక్షేమ కార్యక్రమాలకు, మిగతా నిర్మాణాత్మకమయిన కార్యక్రమాలు రాష్ట్రంలో కుంటుపడిపోయిన విధంగా అర్థం ఇచ్చే పదంగా వారు ప్రసంగంలో చెబుతున్నారు కాబట్టి విషయం చెప్పండి. ఏది వాస్తవం ? ఖచ్చితంగా చెప్పండి. చేస్తున్నారా ? లేదా ? రోశయ్య గారికి చాలా అనుభవం ఉంది. వారి ముందు నేను చాలా చిన్నవాడిని. వారు ఒక సందర్భంలో అన్నారు. Besides the Governor's speech and the manifesto of the Congress Party. ఏదో మేము బుర్రలో వచ్చిన ఆలోచన విధంగా

రుద్దడం కాదు, అమలు చేయడం కాదు అన్న విషయం చెప్పడం జరిగింది. ఆలోచన రాత్రి వచ్చింది అనుకోండి—మరేదయినా ఆలోచనలు బుర్రలోనే వస్తాయి. బోర్డులో రావు అధ్యక్షా, ఆలోచనలు వస్తే గత తెలుగుదేశ ప్రభుత్వం-ఎప్పుడు ఆలోచన వస్తే అప్పుడు ఆలోచన చేసి—ఏ పొరపాటు చేసిందో చెప్పమనండి. మేము ఖచ్చితంగా చెబుతున్నాము. అడ్మినిస్ట్రేటివ్ ల్యాప్సెస్‌లో తెలుగు దేశం ప్రభుత్వాన్ని విమర్శించాము. అంతే కాదు తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీకి వ్యతిరేకంగా ఆ పార్టీలో ఉన్న ఇద్దరు మంత్రుల మీద క్రిమినల్ కేసులున్నాయని చెప్పి మేము మొగలు వాకౌట్ చేసా అతరువాత మీరు వచ్చారు, ఈనాడు మీ మంత్రులలో ఇద్దరి మీద క్రిమినల్ కేసులున్నాయి. They are facing trials. What is your answer? I do not want to expose them. మీరు అవినీతి వద్దు అంటున్నారు. స్పీకర్ గారు తరువాత మాట్లాడడానికి రిజర్వు చేసుకోమన్నారు కనుక రిజర్వు చేసుకొంటున్నాను మీ మంత్రుల మీద చాలా క్రిమినల్ కేసులున్నాయి. They are the accused. They are appearing before the Courts. కాంగ్రెసు పార్టీ 5 సంవత్సరాలపాటు పాలించాలి. కాంగ్రెసు పార్టీని కూల్చాలనే ఆలోచన లేదు.

శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆముదాలవలస) :—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఇదివరకు కూడా నేను ఈ సభలో ఉన్నాను. మొత్తం రూల్స్ నేను చూడలేదు కాబట్టి రూలు నేను చెప్పలేను కానీ - వారు మాట్లాడుతూ స్పెసిఫిక్‌గా ఇద్దరు మంత్రుల మీద ఛార్జెస్ ఉన్నాయని చెప్పారు. వారికి మంత్రివర్గంలో స్థానం ఇచ్చారని అన్నారు......

శ్రీ సి హెచ్. విద్యాసాగర రావు :—ఆ ఇద్దరు మంత్రుల కు ఉద్వాసన చెప్పడానికి వారికి అంత తొందర ఎందుకో నాకు అర్థం కావడం లేదు...

Sri P. Sriramamurthy :—Sir, any member before making any allegation against any Member or a Minister,should write a letter to the Speaker and get his permission. వారు ముందుగా లెటరు మీకు ఇచ్చి వారి మీద ఆరోపణలు ఉంటే అప్పుడు చెప్పాలి తప్ప—రెస్పెక్టివ్ మినిస్టర్సు మీద ఛార్జెస్ ఉన్నాయని వేగ్‌గా చెప్పడానికి వీలు లేదని నా పాయింట్ ఆఫ్ ఆర్డర్.

Mr. Speaker :—Are you insisting to mention the names of the Ministers.

Sri P. Sriramamurthy :—No, I am not insisting.

శ్రీ కె. రోశయ్య :—అధ్యక్షా, నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమంటే — ఇదివరలో ఈ సభలో ఒక పద్ధతి, ఆనవాయితీగా వస్తున్నది. ఒక సభ్యుడు ఒక మంత్రి మీద గానీ, ముఖ్యమంత్రి మీద గానీ లేకపోతే ఒకరు మరొకరి మీద

ఆరోపణలు చేయాలంటే స్పెసిఫిక్‌గా పర్మిషన్ ఆఫ్ ది చైర్ ఉంటే తప్ప చేయకూడదు అన్న సాంప్రదాయం పాటిస్తూ వస్తున్నాము. ఆ సాంప్రదాయాన్ని పాటిస్తున్నామా? లేదా? అన్నటువంటిది ఒక మాట. పాపం ఏదో చాలా ఆరాటపడుతూ సభ్యులు మాట్లాడుతున్నారు. మీకు వర్తించదా? మాకు వర్తించదా? గౌరవ విద్యాసాగర రావు గారు బొర్రలో రావు బుర్రలో వస్తాయని వారు అన్నప్పుడు కూడా నేను స్పోర్టివ్‌గా తీసుకొన్నాను. బుర్రకి, బొర్రకి తేడా చూపించగలను. ఆ తేడా చెప్పలేని చవటను కాను. ఈ మాటలు ఏమిటి? నేను స్పోర్టివ్‌గా తీసుకొన్నాను కనుక వాళ్లు కూడా స్పోర్టివ్‌గా కూర్చోవడం మంచిది. మీరు మాట్లాడుతున్నప్పుడు రన్నింగ్ కామెంటరీ చేయడం మాకు చేత కాదు అనుకోకండి. మా దగ్గర కొత్త రకమయిన సంగీత వాయిద్యాలు ఉన్నాయి తక్కువ ఏమీ లేవు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు:—ఆ కొత్త రకాలు ఏమిటో బయట పెడితే బాగుంటుంది. ఆ సంగీత వాయిద్యాలు ఏమిటో చూపించమనండి.

(Interruptions)

Sri K. Rosaiah:—I am on my legs. I am not yielding You have permitted me to speak. I am talking only with your specific permission.

(అంతరాయం)

దయచేసి మిగిలినటువంటి సభ్యులు కూడా మీరు ఇచ్చిన పర్మిషన్‌ను గౌరవించాలని కోరుతున్నాను. ఉదయం నుంచీ తమరు రిపీటెడ్‌గా చెబుతున్నారు. సభను సాంప్రదాయంగా నడుపుదామని అంటున్నారు. ఆ విషయం దృష్టిలో పెట్టుకొని వారు ఏమి మాట్లాడుతున్నప్పటికీ కూడా మేము స్పోర్టివ్‌గా తీసుకొంటున్నాము. మీరు రన్నింగ్ కామెంటరీ పనికి రాదని చెప్పారు. మా వాళ్లకు చెప్పినప్పుడు నేను ఏమీ మాట్లాడకుండా కూర్చున్నాను. నేను మాట్లాడుతుంటే ఎగతాళిగా, వాహ్యాళిగా మాట్లాడుతూ రన్నింగ్ కామెంటరీ చేస్తుంటే ఇలా మౌనంగా ఉండడం మంచిదా? అని తమరిని అడుగుతున్నాను.

(అంతరాయం)

Mr. Speaker:— I request all the Members to resume their seats.

శ్రీ ఎం. ఓంకార్:—ఆ కొత్త వాయిద్యాలు ఏమిటో బయట పెట్టమనండి.

శ్రీ కె. రోశయ్య:—గౌరవనీయ ఓంకార్‌గారు సంగీతం వినాలని అంటున్నారు. సాయంత్రం 6-30 గంటలకు ఇక్కడ ఒక హాలు ఏర్పాటు చేస్తాము. దయచేసి వచ్చి వినమని ఆహ్వానిస్తున్నాము.

(అంతరాయం)

హౌసులో మేము సంగీతం పాడడానికి రాలేదు. ప్రజాసమస్యలను మాట్లాడడానికి

వచ్చాము. ప్రజా సమస్యలను తమరి ద్వారా వివరించడానికి, ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాలను ఈ సభ ద్వారా ప్రజానీకానికి తెలియజేయడానికి వచ్చాము. ఇక్కడ సంగీతం పెట్టడానికో, సర్కస్ చేయడానికో రాలేదు. లేకపోతే మేము ఇంకొక కార్యక్రమం కొరకు రాలేదు.

శ్రీ ఎం. ఓంకార్ :— ఆ భూజ మీరే ఉన్నారు.

Mr. Speaker :—I request the Members to restrain to the language who want to participate in the debate.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— ప్రతి మాటకు బెదిరిస్తే ఎట్లా? బలం ఉన్నవాడే లెజిస్లేటర్ కావాలంటే ధూల్‌పేట దాదా కావలసి ఉంటుంది.

Mr. Speaker :—You have to complete your debate. I once again appeal to the Members not to use the language which hurts other Members. Do not exceed your limits. The Minister for Legislative Affairs has taken it very sportively. I request him to take every word sportively in this Session.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— ఆ మాటలు ఎక్స్‌పంజ్ చేయాలి.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, మా మనస్తత్వం, మా యొక్క అభిమానం, మా గౌరవం తమకు ఇదివరకే మనవి చేసాను. మళ్లీ కావాలని అదే మాటతో మేము సంగీతం వినిపిస్తాము అంటే మమ్ములను కొడతారా? ఏమి చేస్తారు? ఇప్పుడు అదే విధంగా గౌరవించాలని వారు అనుకొంటే— సంగీతం వినిపించడం ఏమిటి?

(అంతరాయం)

తమరు సభాధ్యక్షులుగా వ్యక్తి గౌరవాలను, ఒకరికొకరు గౌరవించుకొనే విధానాన్ని తమరు కాపాడాలని మాత్రం నేను మనవి చేస్తున్నాను. ఒకసారి అది మంచిది కాదు అని తమరు కూడా అన్నారు. అందరూ కూడా వారి వారి అభిప్రాయాలు చెప్పారు. వ్యతిరేక భావం — ఆ విధంగా వద్దని అన్నారు. మరలా ఈ విధంగా వాడుతున్నారు. ఇటువంటి సంప్రదాయం మీకు, మాకు, సభ్యులకు, మన అందరికీ, మన ప్రజలకు ఏ విధమయిన గౌరవమో తమరు దయచేసి ఆలోచించండి. ఇటువంటివి ఎక్స్‌పంజ్ చేయడం మంచిది. ఇటువంటి పదజాలం వాడడం మన ధర్మం కాదు. ఎవరయినా విన్నా, కన్నా, చదివినా ఇది మనకు అపఖ్యాతి అని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :—I appeal to the Members to co-operate with me to complete the debate. 12.50 గ. మ.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— అధ్యక్షా, తమరు ఈ సభా సాంప్రదాయాలను చాలా ఔన్నత్యంగా తీసుకవెళ్ళాలనే అభిప్రాయం తమరి

మన సత్త్వానికి అనుగుణంగా ఒక సజెషన్ యివ్వదలచుకున్నాను. రోశయ్యగారు చాలా సీనియర్ లెజిస్లేటరే. కాదనడం లేదు, ఫైనాన్స్ మినిష్టర్, మరియు సభా కార్యక్రమాల వ్యవహారాల మంత్రిగారు. వారికి ఇంత తొందర వుంటుందని నేను ఎప్పుడు ఆలోచించలేదు. నేను మనవిచేసేది ఈ సంగీతాలు, స్పెషల్ వాయిద్యాలు, ప్రత్యేక వాయిద్యాలు అని ఎకసెక్యంగా మాట్లాడే మాటలు మన సాంప్రదాయాలకు ఔన్నత్యాన్ని తీసుకవచ్చి వన్నె తెచ్చేవి కావు. ఈ రకమైన వాఖ్యలు, విమర్శలు మనం పార్లమెంటేరియన్ దృష్టితోటి చేసుకొంటే కాస్త వన్నె వస్తుంది కానీ వేరే దారినపోయే మాటలులాగా అనకూడదు. మన రికార్డులో వుండడం మన సభయొక్క గౌరవానికి కూడా మర్యాద కాదు. తమరు ఆలకించే వుంటారు తమరు అయితే ఒక్క నిమిషం కూడా దీనిని టాలరేట్ చేసే వారు కాదు. ఆవేశాన్ని అర్థంచేసుకొని ఈ పదాన్ని తొలగించడానికి ప్రయత్నం చేయాలని, తమరికి వున్న డిస్క్రిషన్‌ను ఉపయోగించి వారి మాటలను తొలగించడం మంచిదని నా అభిప్రాయం, నా సూచన, తమరు కూడా ఆలోచించమని కోరుతున్నాను.

Sri Nallapureddy Srinivasul Reddy:—Sir, Point of Order. Rule 218 of Rules of Procedure and Conduct of Businese in the Andhra Pradesh Legislative Assembly reads thus—

"No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also to the Minister concerned...."

Mr. Ch. Vidasagar Rao has levelled a very serious allegation against the Ministers. He said that the Ministers were involved in criminal cases. He has not taken any prior permission to make such an allegation. He has now indicated the names of the Ministers also. This is my Point of Order and I want your Ruling.

Mr. Speaker:—I am seeking some clarification on that. In the Rule it is like this. "No allegation.... shall be made by a member against any person...." But he made a general remark.

Sri Nallapureddi Srinivasula Reddy:—They are the Members of this Cabinet.

Mr. Speaker:—Against any person or group of persons....

Sri Nallapureddi Srinivasul Reddy:—"Against any person". We should not discriminate between person and person.

Mr. Speaker:—What is your opinion on the words 'Sangeeta Vayidalu' (music inrtruments)? I am seeking the opinion of the Opposition Leaders.

I do n.t allow interruption. I will give you a chance to speak. After him, you can speak.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :—తీసి వేయడమే అమికబుల్ పరిష్కార మార్గం. దీనిని మరింత, మరింత చేయడానికి ఇది అదను కాదని నేను మరల రిక్వెస్ట్ చేస్తున్నాను. కారణం ఏమిటంటే ఒక వ్యక్తులనని కాదు. విమర్శలు చేశారు. విమర్శలు చేయడానికి కూడా హక్కు లేకుండా పోతే మన హక్కులను హరింప చేసిన వారు అవుతారు. అది ఎవరికీ మంచిది కాదు. వినడానికి ఓర్పు వుండాలి. వారు అధికారంలో వున్నారు. చిన్నప్పుడు ఆడవాళ్ళకు ఏమి చెప్పేవారు అంటే బంగారు వస్తువు వుంటే ధరించమని, చెవులు కుట్టించుకోమనే వాళ్ళు వీరు ఆ చెవులు కుట్టించుకొనే దానికి మొదలు పెట్టకముందే సంగీత వాయిద్యాలతోటి తయారు అయితే ఎలా ఏదో అధికారం వచ్చింది బరువు, భారాలు వారి పైన వున్నాయి. వారు ఓర్పుతోటి వుండాలి, ప్రీవియస్‌గా రామచంద్రారెడ్డిగారు ఈ పక్షంలో వున్నప్పుడు ఆ ప్రభుత్వాలకు కూడా చెబుతూ వచ్చారు. ఏదో క్రొత్త వారికి చెప్పినట్లు చెప్పకుండా కాస్తా ఓపిక, ఓర్మి కలిగి వుంటే వారు వన్నెకు వస్తారు. అలాగాకుండా అదే చేస్తాము, ఇదే పంచాయతీ పెడతామంటే తమరు వారికి అంత స్వేచ్ఛ యివ్వకూడదని మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—గౌరవనీయులైన శాసన సభా వ్యవహారాల మంత్రిగారు—ప్రతిపక్ష సభ్యులు మాట్లాడినప్పుడు దానికి వెనకాల వున్నది బయట పెడతామని ఒకసారి, సంగీతం బయటపెడతామని ఒకసారి అన్నారు. అసలు ఇవన్నీ బయట పెడతామని బెదిరించే పద్ధతి సభను ప్రశాంతంగా నడిపే పద్ధతేనా? బెదిరించి నోరు మూయించదలచుకున్నారా? అసలు మాకు అర్థం కావడం లేదు. అధికార పక్ష సభ్యులు మాట్లాడినప్పుడల్లా వారి దగ్గర వున్నది బయట పెడతాము, మా దగ్గర వున్నది బయట పెడతామని అంటే ఈ బయట పెట్టేది ఏమిటి? అసలు అలాంటి బెదిరింపులు ఏమిటి?

డా. ఎం.వి. మైసూరారెడ్డి :—మాకు మొదటి నుంచి. ......

మిస్టర్ స్పీకర్ :—నేను ఇప్పుడు అలౌవ్ చేయను. కూర్చోండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—సభ్యులు ఏదయినా గొడవ చేస్తే దానిని మాన్పవలసింది మంత్రిగారు. అలాంటిది ఎక్కడిక్కడ సంగీతం బైట పెడతా, ఆయనది అది బయట పెడతా అనేది మొదలయితే ఈ సభ ప్రశాంతంగా నడిచేది ఎలా? అసలు సభాధ్యక్షులతోటి సహకరించి, సభను నడిపే సాంప్రదాయం పట్ల రోశయ్యగారు ఇదే పద్ధతిలో చేస్తే ఈ సభ సంగతి ఏమిటి అనేది నాకు అనుమానంగా వున్నది. అసలు ఈ బెదిరింపులు ఏమిటి? వారు బయట పెట్టదలచుకొన్న వరకు ఒకసారి బయట పెట్టమనండి. అది ఏమిటో చూడనన్నా చూస్తాము. ఆ సంగీతం తోటేమి ప్రజలన్నా తెలుసుకొంటారు. అసలు బెదిరించడం అనేది ఎక్కడి పరిస్థితి?

తమరు దానిని రికార్డు నుంచి తొలగించాలి. లేకపోతే ఈ బెదిరింపులు అనేది ఈ పరిస్థితిలో తగదని మనవిచేస్తున్నాను.

శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ (సికింద్రాబాద్):— గౌరవనీయులైన శాసన సభ్యులు విద్యాసాగరరావుగారు రెండు రూపాయలకు కిలో బియ్యం గురించి చెప్పారు. అయితే అది అమలు పరుస్తామో, లేదో అని కాంగ్రెస్ వాళ్లు దద్దరిల్లిపోతున్నారు అన్నారు. ఆ విషయం గురించి నేను చెబుదామనుకున్నాను. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వడు...............

Mr. Speaker:—They are enlighting me on this issue what the Minister for Legislative Affairs said and what Mr. Ch. Vidyasagar Rao has said. You are also telling something దాని విషయం గురించి ఏమయినా సంబంధం వుంటే చెప్పండి. లేదని అంటే తరువాత మైసూరారెడ్డిగారు మాట్లాడుతారు. దయచేసి సహకరించండి. ఇక్కడ ఎవరి భాష ఎక్స్‌పంజ్ చేయాలనేది సమస్య. దానికి కన్‌ఫైన్ కావాలి.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :—సంగీత వాయిద్యాలు అనేది ఏమీ అన్‌పార్లమెంటరీ కాదు. ఇప్పుడు వారు రన్నింగ్ కామెంటరీ ఇస్తే మేము కూడా యివ్వాలి అని చెప్పారే కానీ సంగీత వాయిద్యాలు అన్‌పార్లమెంటరీ కాదు. కానీ రోశయ్యగారు చెబుతూ ఎక్కడ కూడా ఎవరిని బెదిరించిన దాఖలాలు కానీ, ఇన్‌సిన్యుయేట్ చేసినట్లు కానీ కనబడలేదు. కానీ తాము రన్నింగ్ కామెంటరీ చేస్తే మేము కూడా సంగీత వాయిద్యాలు వాయించాలి. సంగీత వాయిద్యాలు అనేది అన్‌పార్లమెంటరీ కాదు. చప్పట్లు కొట్టడం కూడా...............

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్ . . . .

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :—రికగ్నైజ్డ్ అపోజిషన్ విషయం తీసుకోండి, మేము కాదనడం లేదు. ఆయన మాట్లాడిన విషయం కూడా, మంత్రులు అని చెప్పినప్పుడు మంత్రులు ఇద్దరు క్యాబినెట్‌లో వున్న వారి మీద క్రిమినల్ కేసులు వున్నాయన్నారు. That is an allegation against the Ministers.

Mr. Speaker :—It is an allegation in a general way.

Dr. M. V. Mysoora Reddy :—For that, he must give notice and get your permission.

Sri P. Ashok Gajapathi Raju (Vijayanagaram) :—Mr. Speaker, Sir, I have a Point of Order.

Whatever the Member has said we have heard. But in m· limited expereince I have never seen; and more so a Minister threatening or making sing songs. For twelve years I have been a Member of this House, but I have never heard such things.

There are two issues : One is the houourable Member Sri Vidyasagar mentioned about some cases of Ministers. Whether he has mentioned the number or not-either way, he raised certain issues. That type of issue I have heard consistently since 1978, including when the Congress (I) was in opposition here.

Mr. Speaker :—You kindly tell me whether saying, in general that two ministers are having criminal charges-does it amount to defamation or insinuation?

Sri P. Ashok Gajapathi Raju :—You can say that it amounts to 'allegation'. Whether it is a fact or not, that is for the honourable member to prove. But, if a Minister says that he would make the Opposition to sing-song, that too in a threatening voice-and if he really means it-then it is against rules literally spe aking and if it is a threat even then it is below the dignity of a Minister to speak. Therefore, I request the honourable Speaker to expunge this from the records, and let the proceedings continue.

Sri Nallpureddi Srinivasul Reddy :— Sir, I may be........

Mr. Speaker :—I am not permitting you Sir, I have already given enough time on the subject.

Sri Nallapureddi Srinivasul Reddy :—But this is a new point. Kindly......

Mr. Speaker :— I have already given you time. I am not allowing you again. Mr. Sudheer Kumar wants to say something.

శ్రీ పి. సుధీర్ కుమార్ :— అధ్యక్షా, గౌరవ సభ్యులు విద్యాసాగరరావు గారు మాట్లాడుతూ యిద్దరు మంత్రులపై క్రిమినల్ చార్జెసు వున్నాయని చెప్పారు. ఆ ఇద్దరు మంత్రులలో నాకు తెలిసిన తవరకూ ఒకరు మహిళామంత్రి వున్నారు, వారు శాంతియుతంగా ప్రదర్శన జరిపితే మహిళ అని చూడకుండా అప్పటి తెలుగుదేశ ప్రభుత్వం తిండి కూడా పెట్టకుండా చెంచల్‌గూడా జైలులో పెట్టారు.

(ఇంటరప్షన్స్)

ఇప్పుడు తెలుగుదేశం వారు మళ్లీ మంత్రిగారి గురించి మాట్లాడటం వారికి గౌరవప్రదం కాదు....

Mr. Speakar :— The point for consideration before the House is; గౌరవనీయులైన మంత్రిగారు ఒక పదజాలం వాడినారు, విద్యాసాగర రావు గారు ఒక పదజాలం వాడినారు. ఇటువంటి అబ్జెక్షన్ విషయాలు వచ్చినప్పుడు రూల్ 284 క్రింద ఈ విధంగా వున్నది:

"284. A member may with the permission of the Speaker make a personal explanation although there is no question before the House but in this case no debatable matter be brought forward and no debate shall arise." First, I would ask Mr. Vidyasagar Rao to say something about his intention.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :— అధ్యక్షా, నేను ప్రజాస్వామిక పద్ధతిలో ఎన్నిక అయిన శాసన సభ్యుడ్ని. ఒక ప్రభుత్వం మీద . . . .

Mr. Speaker :— No suggestions for the Chair. So you may say, "Whatever I said was not that intention".

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :— అంతేకాదు. గౌరవసభ్యులు సుధీర్ కుమార్ గారికి మనవి చేసుకొంటున్నాను. I did not say what is ascribed to me.

Mr. Speaker :— Ultimately, the matter is between you and Mr. Rosaiah.

Sri Ch. Vidyasagar Rao :— No, no. I want to be clear. I said, there are certain allegations against this Government. దేర్ ఆర్ సమ్ ఎలిగేషన్స్ అని చెప్పాను. దానిని సుధీర్ కుమార్ గారు సమర్థించారు.

Mr. Speaker :— All egations against TWO Ministers?

Sri Ch. Vidyasagar Rao :— No, Sir. Not against two ministers but against the Government. There have been some small allegations already. But, there are some grave allegations too against Cabinet members I cannot help if they. . ప్రీవియసు గవర్నమెంటులో ఇద్దరు మంత్రుల మీద అభియోగాలు వచ్చాయి, వారిలో ఒకరు కోడెల శివప్రసాద రావుగారు. వారు సమర్థులు, డాక్టర్, ఏబుల్ పర్సన్ . . . .

(ఇంటరప్షన్స్)

Mr Speaker :— Mr. Vidyasagar Rao, you please tell specifically. Did you make any allegations against the present Ministers or not?

Sri Ch. Vidyasagar Rao :— Not at all, Sir. నాకు ఈ ప్రభుత్వం అయిదు సంవత్సరాలు గద్దె మీద వుండకూడదు, ఏదో ఎలిగేషన్ పెట్టి ప్రైమఫేసు

కేసు పెట్టి ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలి అనే దుష్టబుద్ధి నాకు లేదు, నేను చెప్పేది ఏమిటంటే మంత్రి రోశయ్యగారు......

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :— చైర్ కు, ఒక సభ్యునికి మధ్య చర్చ జరుగుతున్నప్పుడు మధ్యలో ఇంటరప్ట్ అయ్యే హక్కు ఎవరికీ లేదు. వారు మంత్రి కావచ్చు, సభ్యులు కావచ్చు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :—ఇదివరకు కూడా ఇటువంటి అభియోగాలు వచ్చాయి. అవి ఢిల్లీ వరకూ పోయాయి. ఇప్పుడు కూడా మంత్రి వర్యుల మీద అభియోగాలు వున్నాయి. నాలుగు కాలాలపాటు కాంగ్రెస్ పార్టీ చక్కగా పరిపాలన చేయాలనే వుద్దేశం నాకు వుంది. 1-10 గం. మ.

Mr. Speaker :—You are an experienced lawyer. You please say : 'yes' or 'no' to my question : "D'd you m:ke any allegat'ons against the ministers?"

Sri Ch. Vidyasagar Rao: —I am not an accused before you.

Mr. Speaker :—I am trying to put an end to this controversy. Please tell us, "Did" you say that there are criminal cases against Ministers or the members of the present Cabinet?

Sri Ch Vidyasagar Rao :—No, no.

Mr. Speaker :—'No', he said. Now. Mr. Rosaiah, do you want to say anything ?

(ఇంటరప్షన్స్)

నో ఇంటరప్షన్స్ ప్లీజ్. మ్యూజిక్ వాయించడం, బాజా వాయించడం, ఇవి మీరు అన్నారా? లేదా? రోశయ్య గారి, వుద్దేశం ఏమిటో, అన్నారో, లేదో చెప్పండి,

శ్రీ యం. ఓంకార్ :—క్రొత్త వాయిద్యాలు వున్నాయని కూడా అన్నారు.

Mr. Speaker :—I may again invite attention to Rule 284.

"284. A member may w.th the permission of the Speaker make a personal explanation....but in this case to debatable matter may be brought forward and no debate shall arise."

(శ్రీ) కె. రోశయ్య :—అధ్యక్షా, నేను మాట్లాడినటువంటి మాటలకు వారికి ఇలా అనిపించిందో, లేకపోతే ఆ అర్థం తీశారో, నేను చెప్పలేను.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, మీరు యిప్పుడే చెప్పారు. ఒకరు మాట్లాడుతూ వున్నప్పుడు మధ్యలో యింటరప్టు చేయకూడదని అన్నారు. అధ్యక్షా, గౌరవనీయులైన విద్యాసాగర రావు గారు మాట్లాడుతూ నన్ను స్పెసిఫిక్‌గా అంటూ, అన్నప్పుడు కూడా స్పోర్టివ్‌గా తీసుకున్నానని చెప్పాను. దానికి ఆరోపణ గాని, ప్రత్యారోపణగానీ చేయలేదు. నా వుద్దేశం యిది కాదు. నేను మాట్లాడుతూ వున్నప్పుడు, పదేపదే యింటరప్టు చేయడం జరుగుతోంది. తాము స్పీకరుగా ఎన్నికయిన దగ్గరనుండి పదేపదే చెబుతున్నారు, ఒకరు మాట్లాడుతున్నప్పుడు మరొకరు మాట్లాడకూడదు అని, రన్నింగ్ కామెంటరీ పనికి రాదని రూల్స్ పుస్తకంలో వున్నది. నేను మాట్లాడుతూ వున్నప్పుడు కొందరు స్నేహితులు రన్నింగ్ కామెంటరీ ప్రారంభించడం జరిగింది. నేచురల్‌గానే నేను అఫెండ్ అవుతాను, రన్నింగ్ కామెంటరీ చేయడం తగదని తమరు పదేపదే చెబుతూ వున్నారు. అది పద్ధతి కాదని అనుకుంటున్నాము రన్నింగ్ కామెంటరీ చేస్తూ వున్నప్పుడు నేనన్న మాట ఇలా రన్నింగ్ కామెంటరీ చేస్తే, మీకే కాదు, మాకు చేతనవును అని, అంతే చేయకూడదు అనే భావనతో, మీరు చేస్తే మేమూ చేస్తాము అని కానీ, థ్రెటెన్ చేయడం కానీ, ఎవరిని వుద్దేశించి కానీ, యింకొకటి కాదు. సంగీత కచేరీ కావాలన్నా, మామూలుగా పెద్దపెద్ద కచేరీలు చేసే వుద్దేశం నాకు లేదు. నాకు చేతనయిన సంగీతం నాకూ చేతనవును.

(శ్రీ) కె. విద్యాధర రావు :—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

Mr. Speaker :—Please tell if your intention was to threaten the members on the other side of the House ?

Sri K. Rosaiah :—Not at all. I will be the last person, నేను థ్రెటెన్ చేయడం ఏమిటండీ ? ఎవరయినా వింటే నవ్వుతారు.

( నవ్వులు )

(శ్రీ) కె. విద్యాధరరావు:—అధ్యక్షా, మా దగ్గర............

Mr. Seaker :—If you are not satisfied then you may speak.

(శ్రీ) యన్. టి రామారావు :—అధ్యక్షా, ఎవరికివారు ఏదో అని, తరువాత అది కాదు, ఆ వుద్దేశం కాదు అనుకోవడం కాదు. మేము చెప్పింది, అటువంటివి రికార్డులో వుండకూడదు అని. కాబట్టి తమరు దయచేసి ఎక్స్‌పంజ్ చేసే విషయం చెప్పాలే తప్ప, ఒకసారి నోరుజారిన తరువాత అది కాదు, ఈ వుద్దేశం అనడం. ఆ మాట ఒప్పుకున్నాము ఓ. కే. వారిమీద మాకు విశ్వాసం వుంది మన రికార్డులో అది వుండడానికి వీలులేదు. మన గౌరవానికి భంగకరం, ఎక్స్‌పంజ్ చేసే విషయం చెప్పండి,

మిస్టర్ స్పీకర్ :—దయచేసి వినండి. ఒక ఎలిగేషన్ పెట్టిన తరువాత, అది జనరల్ లైజ్డ్‌గా వున్నప్పుడు ఒక వ్యక్తి పేరు తీసుకొని స్పెసిఫిక్‌గా చెప్పినప్పుడు, స్పెసిఫిక్ యిన్‌స్టెన్స్ లేనప్పుడు, ఆ సభ్యుడు నా వుద్దేశం అది కాదు అంటే, ఈ హౌస్‌లో అక్కడే వుదేసిన నిదర్శనాలు వున్నాయి. ఆ ఎలిగేషన్ జనరలైజ్డ్‌గా మంత్రులకు సంబంధించి వుంది. I am giving my mind and suggestion. If you interrupt it would distrub my thoughts. Let me speak or else you run the House.

Sri K. Vidyadhar Rao :—In your presence it was said.

Mr. Speaker :—The member says that was not his intention. Let us resume debate.

శ్రీ యస్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, సుధీర్ కుమార్ పేరు చెప్పారు.

మిస్టర్ స్పీకర్ :—మీరు సీనియర్ మెంబర్స్, దయచేసి వినండి. ఇటువంటి సందర్భాలు పూర్వం వున్నాయి. మెంబర్ లేచి నా వుద్దేశం అది కాదు, యింకొకరిని హర్ట్ చేయడం నా యింటెన్షన్ కాదు అన్నప్పుడు, యిద్దరూ మా వుద్దేశం అది కాదు అన్నారు కనుక రెండూ ఆపివేసి మనం డిబేట్‌లోకి పోదాము చాలా తక్కువ సమయం వుంది. ఉదయంనుండి చాలా కో-ఆపరేట్ చేసినారు. నేను మంత్రులను, సభ్యులనూ కోరేది, మాట్లాడేముందే అదర్ సైడ్ ప్రొవోక్ అవుతుంది అంటే, ఈ సెషన్‌లో అలాంటివి రాకుండా చేస్తారని విజ్ఞప్తి చేస్తున్నాను. చైర్ నుండి అపీల్ చేసినా వినకపోతే ఎలా ? శ్రీ విద్యాసాగర రావు గారిని కంటిన్యూ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధర రావు :—అధ్యక్షా మన సంప్రదాయానికి మంచిది కాదు. ఆ మాట మన రికార్డులలో వుండడం మంచిది కాదు.

Mr. Speaker :—I am again repeating the Member has said 'No'.

శ్రీ యం. రఘుమారెడ్డి :—ప్రక్క వాయిదాల సంగతి ఎక్స్‌ప్లెయిన్ చేయవలసిందిగా రోశయ్యగారిని కోరుతున్నాను.

డాక్టర్ యస్. వేణుగోపాలాచారి :—అధ్యక్షా, మార్నింగ్ యిన్యూ విషయంలో 1-30 కి చెబుతామని అన్నారు.

Mr. Speaker :—You are the youngest member. The other members of your Party have spoken. I said I would give my rulling by 1-30 – it could be even 2-30 p. m. Much time has gone. Please do not provoke the other side. Let us go on with the motion of thanks.

శ్రీ సి హెచ్. విద్యాసాగర రావు :—అధ్యక్షా, పరిపాలనా వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వానికి నేను గుర్తు చేయడానికి చెబుతున్నాను. నేను మంత్రిని

శ్రీమతి గీతారెడ్డి మీద ఎలిగేషన్ చేయలేదు. శ్రీ సుధీర్ కుమార్ మాట్లాడడం వల్ల నేను ఎలిగేషన్ చేసినట్లుగా స్పష్టం అవుతోంది. నేను ఎలాంటి ఎలిగేషన్ చెయలేదని చెబుతున్నాను. ప్రజా స్వామ్య పద్ధతిలో ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత, ఆ ప్రభుత్వం సమర్థవంతంగా పరిపాలన చేసి అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి, ప్రభుత్వానికి శాసటగా నిలువవలసిన అవసరం, మంచి కార్యక్రమాల్లో చేయూతనివ్వవలసిన అవసరం ప్రతిపక్ష పార్టీల మీద కూడా వుంది. ప్రభుత్వాలు చాలా ఫ్రీక్వెంట్‌గా మారుతాయి. క్రొత్తగా వచ్చిన ప్రభుత్వం, గత ప్రభుత్వం చేసినటువంటి అన్ని కార్యక్రమాలను శ్రద్ధగా ముందుకు తీసుకుపోవాలనే భావనతో వుంటుంది. ప్రజాస్వామ్య వ్యవస్థ చక్కగా వున్న పరిస్థితుల్లో ఆ విధంగా వుంటుంది. కిలో రెండు రూపాయలకు బియ్యం పథకాన్ని యిదివరకే ప్రారంభించినట్లు అందరికీ తెలుసు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 2 కే కిలో బియ్యం పథకం అమలు చేయడం, అందువల్ల కోట్లాది రూపాయల భారం ఈ రాష్ట్ర ప్రభుత్వం భరించి సమర్థవంతంగా చేపట్టిన విషయం తెలుసు. దాని మీద ఎన్నో భాష్యాలు వచ్చాయి. ఎన్ని భాష్యాలు వచ్చినా, ఎన్ని లెక్కలు తీసినా, పరమానందయ్య శిష్యులు లెక్కగా మారి శేషం సున్న అయిన సంగతి అందరికీ తెలుసు. సమర్థవంతంగా సంక్షేమ కార్యక్రమాలను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఆ కార్యక్రమాన్ని ఖచ్చితంగా చేపడతామని ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చెప్పవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామానికి తిరిగినప్పుడు, ఈ పథకం వుంటుందని చెప్పాము. ఎన్నికల తరువాత ఆ గ్రామాలను తిరిగినప్పుడు చాలా మంది ప్రజలు ఈ విషయం అడిగారు. జవాబు చెప్పవలసిన అవసరం మాకు వుంది. మారుమూల గ్రామాలలోని ప్రతి పౌరునికి ఈ రాష్ట్ర ప్రభుత్వం అధినేత అయిన ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారి పరస్పర విరుద్ధమైన ప్రకటనల వల్ల ఈ నాడు రాష్ట్ర ప్రజలు భయాందోళనలతో వున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం విషయంలో క్లియర్‌గా, ఖచ్చితంగా వుండే విధంగా ప్రకటన చేయవలసిన అవసరం వుంది. మిగతా కార్యక్రమాలను కూడా, ఆ ప్రభుత్వం చేపట్టిన వాటిని వీరు చేపట్టాలి. ఈ ప్రభుత్వానికి ఇటువంటి కార్యక్రమాల విషయంలో మేము మద్దతు ఇస్తాము. ప్రొవొకేటివ్ మాటలు మాట్లాడకుండా, ఖచ్చితంగా ప్రశాంతమైన పరిస్థితి నెలకొన్నప్పుడు చక్కటి సూచనలను ఈ ప్రభుత్వానికి యివ్వడానికి సిద్ధంగా వున్నాము. ఐదు సంవత్సరాల పాటు ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాను. నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఉపనిషత్తులో "పూర్ణమిదం పూర్ణమిదః పూర్ణాత్ పూర్ణముదచ్యతే, పూర్ణస్య పూర్ణమాదాయ, పూర్ణమేవా వశిష్యతే:" అన్నారు. అర్థమేమిటంటే, ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థకే వెలుగులాంటిది. ఈ నాడు కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలించవచ్చు. ఒకనాడు తెలుగుదేశం ప్రభుత్వం పరిపాలించవచ్చు. ఏ పరిపాలన అయినప్పటికీ చక్కని సాంప్రదాయాలను

నేర్చుకుని, ప్రజాస్వామిక సాంప్రదాయాలలో నిలద్రొక్కుకుని, ప్రజాస్వామ్య పద్ధతిలో దీన్ని అభివృద్ధి చేస్తామని రొమ్ము గుద్ది చెప్పవలసిన అవసరం వుంది. ఈనాడు రాష్ట్రంలో, దేశంలో దుష్టశక్తులు ఎన్నో మార్పులు చెందుతున్నాయి. 1 20 మ.
రాష్ట్రంలో కూడా ప్రజాస్వామ్య పద్ధతిని చాలామంది వ్యతిరేకిస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతులలో సమస్యలు పరిష్కారం కావు కనుక ఏదో క్రాంతి చేయాలనే విషయాలు వచ్చిన సంగతి మీకు తెలుసు. కనుక ప్రజాస్వామ్యం మీద ప్రజలకు నమ్మకం పోకముందే మనం ప్రజాస్వామ్యం మీద నమ్మకం కలిగేట్లు చేయాలి. ప్రజాస్వామ్యం చక్కటి వ్యవస్థ, ప్రజాస్వామ్య పద్ధతులలో మనం సాధించుకోగలుగుతాము, ఆంధ్ర రాష్ట్రాన్నే కాదు, ఈ భారత దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకొని యావత్ ప్రపంచంలో తలెత్తుకునే విధంగా మనం ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా చేయగలుగుతామనే నమ్మకాన్ని ఈ 5 సంవత్సరాలలో ప్రభుత్వం కలిగించాలని కోరుతున్నాను. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డిగారికి కొన్ని సూచనలు చేస్తున్నాను. 1985 లో జరిగిన ఎన్నికలు, ఇప్పుడు జరిగిన ఎన్నికలు చూస్తే ప్రజల తీర్పు చాలా విచిత్రంగా ఉంది. చీఫ్ ఎలక్షను కమీషనరు శ్రీ పేరిశాస్త్రిగారు చాలా విషయాలతో ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల కమీషను అనే స్తంభం చాలా బలహీనమైన స్తంభం, ఇది చాలా కష్టనష్టాలను ఓర్చుకోవలసి వచ్చిందని వారు సదీర్ఘమైన నివేదికలో చెప్పడం జరిగింది. ఈ సందర్భంలో నేను ఒక విషయం మనవి చేస్తున్నాను. నేను ఒక పార్టీ అని చెప్పడం లేదు—కాంగ్రెస్ పార్టీ అని, తెలుగు దేశం పార్టీ అని చెప్పడం లేదు. అన్ని పార్టీలు రక్షించుకోవలసిన వ్యవస్థ ప్రజాస్వామిక వ్యవస్థ. రిప్రజంటేటివ్ ఆఫ్ ది పీపుల్స్ యాక్టులో చీఫ్ ఎలక్షను కమీషనరుగారు చెప్పినటువంటి విధంగా ఎన్నికల కమీషనరుకు అధికారాలు ఇవ్వడంలో మనం కూర్చొని చర్చించి కొన్ని సూచనలు ఇవ్వక తప్పదు. మన రాజ్య సభ సభ్యుడు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణగారు మొన్నటి ఎన్నికలలో ఓటు వేయడానికి వెళితే ఓటర్ల లిస్టులో రెడ్ మార్కు వేయబడి ఉండడంవల్ల ఓటు వేయడానికి వీలు లేకుండా పోయింది. ఇటువంటి పొరపాట్లు జరిగాయి. పోలింగు బూతులలో అవకతవకలు జరిగాయి. భార్యాభర్తలు ఓటు వేయడానికి పోతే భర్తకు ఒక బూత్‌లోను, భార్యకు 2, 3 కిలో మీటర్ల దూరంలో ఉన్న మరొక బూత్‌లోను ఓట్లు ఉండడం జరిగింది. ఇటువంటి అవకతవకలు జరిగాయి. కొన్ని చోట్ల వేల ఓట్లు గల్లంతు కావడం జరిగింది. అంతేగాకుండా ఈ రాష్ట్ర, కేంద్ర ఎన్నికలు సమీక్షించడానికి సరైన సిబ్బంది లేకపోవడం, తరచుగా ఓటర్ల లిస్టు తయారు చేయడంలో సరిగా సిబ్బంది లేకపోవడం, ఎన్నికలలో ఏ పార్టీవారైనా రిగ్గింగుకు పాల్పడితే దానిని సమర్థవంతంగా శిక్షించే అధికారాలు సక్రమంగా లేకపోవడం జరిగింది. ఇది చాలా ముఖ్యమైన విషయం. గత ఎన్నికలలో శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఒక మాట అన్నారు. రాష్ట్ర ప్రజలంతా కేంద్రంలో శ్రీ రాజీవ్ గాంధీగారికి అధికారం ఇస్తారు, రాష్ట్రంలో శ్రీ ఎన్.టి రామారావుగారికి అధికారం

ఇస్తారని అన్నారు. అది రివర్సు అయిందనుకోండి. అది వేరే విషయం. ప్రతి బూత్‌లో మనం చూస్తే దాదాపు 4 లేక 5 వేల ఓట్లు చెల్లనివి ఉన్నాయి. ఆ చెల్లని ఓట్లు ఒకసారి పరిశీలిస్తే ఒకే ఓటుమీద–రాష్ట్ర శాసనసభకు కేటాయించిన ఓటు మీద ఒకచోట కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు, తెలుగు దేశం పార్టీ గుర్తు సైకిల్‌కు లేకపోతే మిగిలిన మిత్రపక్షాలకు ఓటు వేసిన సంధర్భాలు ఉన్నాయి. ఈవిధంగా చెల్లని ఓట్లు చాలా ఉన్నాయి. అదేవిధంగా పార్లమెంటుకు ఓటు వేయడంలో కూడా జరిగింది మొత్తంమీద సరైన స్టాఫ్ లేకపోవడంవల్ల, వారికి సరైన ట్రెయినింగు లేకపోవడంవల్ల చెల్లని ఓట్లు ఎక్కువ అయినాయి. మన రాష్ట్రంలో చెల్లని ఓట్లు 11,87,820 వచ్చాయి. ప్రజలలో అజ్ఞానం ఉండవచ్చు. ప్రజలలో అజ్ఞానం ఉన్నప్పటికి గత వందల సంవత్సరాలనుంచి ప్రజాస్వామిక విలువలను రంగరించుకున్నటువంటి వారు ప్రజలు. భారతీయ సంస్కృతి పరంపరలో వస్తున్నటువంటి ప్రజలు. ఈ రాష్ట్రంలో కొన్నిచోట్ల ఓటింగును బహిష్కరించాలని ఎవరు చెప్పినా ప్రజలు బహిష్కరించలేదు. వారు బహిష్కరించడానికి సిద్ధంగా లేరు, ఓటు వెయాలనే తాపత్రయం వారికి ఉంది. కాని వారి అజ్ఞానమువే కారణంవల్ల వారు సక్రమంగా ఓటు వేయలేకపోతున్నారు. వారికి సదుపాయం కలిగించడానికి ఎలక్షను కమీషను ఫెయిల్ అయితే ప్రజాస్వామిక వ్యవస్థకు చాలా కష్టాలు వచ్చేటటువంటి అవకాశం ఉంటుంది. కనుక ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారు అన్ని ప్రతిపక్షాలవారితో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి వారి సూచనలు తీసుకొని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళవలసిన అవసరం ఎతైనా ఉందని మనవి చేస్తున్నాను. ఆ విధంగా చేయుటకు ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకోవాలని మనవి చేస్తున్నాను. మొత్తం ఓట్లలో 8.65 శాతం చెల్లని ఓట్లు వచ్చాయి 1985 ఎన్నికలలో మనం చూసాము. 20 శాతం అధికంగా కాంగ్రెస్ పార్టీకన్నా తెలుగు దేశం పార్టీకి 100 స్థానాలు వచ్చాయి. ఇప్పుడు తెలుగు దేశం పార్టీ కన్నా కాంగ్రెస్ పార్టీకి 20 శాతంతో వచ్చిన సీట్సు చాలా తక్కువ అవి మనవిచేస్తున్నాను. అంతేకాకుండా కేవలం ఒక శాతం ఓట్ల తేడాతో ఎన్నో సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్నది 1,2 శాతం ఓట్ల తేడాతో ఎన్నో సీట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చాయి. దానితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. దానిని అంతా ఖచ్చితంగా గౌరవించాలి. చెల్లని ఓట్లు ఈ విధంగా ఉండడానికి వీలులేదు. ప్రజలు ఎటువంటి భయం లేకుండా, అసౌకర్యం లేకుండా ఓటు వినియోగించుకునే పద్ధతిని మనం ఖచ్చితంగా తీసుకొని రావాలని ఈ సలహా ఇచ్చాను. గవర్నరుగారి ప్రసంగంలో తెలుగు గురించి ఏమీ చెప్పలేదు. వారికి తెలుగు దేశం పార్టీమీద కోపం ఏమో నాకు తెలియదు, తెలుగు అనే పదం మరచిపోయి ఉర్దూ గురించి చెప్పారు. ఉర్దూ చాలా చక్కటి భాష. ఉర్దూను అన్ని రంగాలలో అభివృద్ధి చెందించాలి. ఉర్దూ స్వీట్ లాంగ్వేజి, ఇది ఇండియన్ లాంగ్వేజి. కాని తెలుగు గురించి మరచిపోవడం చాలా విచారకరమని మనవిచేస్తున్నాను. 1988 లో శ్రీ ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రి

అయిన తరువాత సచివాలయంలో తెలుగు ప్రవేశ పెట్టారు. వివిధ రాష్ట్రాలతో పోల్చి చూసుకుంటే మనం చాలా వెనుక బడి ఉన్నాము-మన లాంగ్వేజిని మనం అభివృద్ధి చేసుకోవడంలో. కేవలం సచివాలయంలోనే కాకుండా అధికార, అనధికార,శాసనపరమైన,శాసనేతరమైన అంశాలకుకూడా తెలుగు అమలు చేయాలని శాసనసభలో బిల్లు తీసుకొని రావడం జరిగింది. దానికి అనుగుణంగా ఎలక్ట్రానిక్ కంప్యూటర్సును ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగింది. దానితోపాటుగా జంటనగరాలతోపాటు 9 జిల్లాలలో దాదాపు 350 మంది ఇంగ్లీషు స్టెనోలకు తెలుగు స్టెనోగ్రఫీ శిక్షణ ఇవ్వడం జరిగింది. శాసనసభలో ప్రవేశ పెట్టిన బిల్లు విధిగా తెలుగులో ఉండాలని ఆనాడు గౌరవనీయులైన స్పీకరుగారి ఆదేశాలను అనుసరించి ప్రభుత్వం ఆ బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది. కాని బిల్లు చట్టం అయ్యే సమయంలో వాటికి తయారు చేసినటువంటి బ్లూ ప్రింటు మాత్రం ఇంకా ఇంగ్లీషులో ఉంది. ఆ బ్లూ ప్రింటును తెలుగులో చేయాలంటే మన రూల్సు కమిటీ కూర్చొని దానికి అమెండుమెంటు చేస్తేనే అది సాధ్యం అవుతుంది. కనుక గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారికి మనవిచేస్తున్నాను. ఒకసారి రూల్సు కమిటీని వెంటనే సమావేశపరచి బిలు చట్టం అయ్యే పరిస్థితులలో తయారు చేసినటువంటి బ్లూ ప్రింటును తెలుగులో ఉండే విధంగా చూడాలని మనవిచేస్తున్నాను. గత శాసనసభలో ఒక శాసనాన్ని మనం చేసుకున్నాము. అఫీషియల్ లాంగ్వేజి యాక్టులో సెక్షను 8 ను మనం సవరణ చేసుకున్నాము, ప్రభుత్వ పరంగా ఉన్నటువంటి కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో, మిగిలిన కంపెనీలలో విధిగా తెలుగు వాడాలనే సవరణ మనం చేసుకున్నాము ఆ సవరణకు అనుగుణంగా ప్రభుత్వం వెంటనే ఒక నోటిఫికేషను జారీ చేయవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం కార్పొరేషన్సులో కాని కంపెనీలలో కాని ఏ మేరకు తెలుగు భాషను వాడాలనే నోటిఫికేషను ఇవ్వవలసిన అవసరం ఉంది. గవర్నరుగారి ప్రసంగంలో ఈ నోటిఫికేషను గురించి, తెలుగు గురించి ఏమీ చెప్పలేదు కనుక ముఖ్యమంత్రిగారు దీని విషయంలో ఆలోచించి వెంటనే నోటిఫికేషను జారీ చేయించే విధంగా చూడాలని మనవిచేస్తున్నాను.

కేంద్రంలోవచ్చినటువంటి కొత్త ప్రభుత్వం లోక్‌పాల్ బిల్లును ప్రవేశ పెట్టి భారతదేశప్రధానినికూడా దానిలో చేర్చాలనే అంశంమీద చర్చజరగబోతున్నది. భారతదేశ ప్రధానిమీద ఎటువంటి ఆరోపణలు వచ్చినా, ఆయన అతీతుడు కాదు, ఆయనను కూడా లోక్‌పాల్ బిల్లు పరిధిలోనికి తీసుకొని రావాలనే అంశంమీద చర్చ జరుగబోతున్నది. గతంలో మన రాష్ట్రంలో ఉన్న లోకాయుక్త, ఉప లోకయుక్త ఈనాడు లేదు. రాష్ట్ర ప్రజలకు ఒక నీతివంతమైన, సమర్ధవంతమై ప్రభుత్వాన్ని వేము ఇస్తామని అన్నప్పుడు రాష్ట్ర ప్రజలు నమ్మడానికి వీలులేదు. ఈనాడు రాష్ట్ర ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరు. 1.30 మ.

చట్టం లేకపోతే వారి మీద అంకుశం లేకపోతే అధికారులే కాని, ఎం.ఎల్.ఏలే కాని, మంత్రులే కాని ముఖ్యమంత్రిగాని అవినీతికి పాలుపడినప్పుడు ప్రజలకు జవాబుదారీగా ఉండే పద్ధతి ఉండదు. అది యీనాడు లేదు. కాబట్టి

లోకాయుక్త, ఉపలోకాయుక్త ఉన్నదా? లేదా? దాని సిబ్బంది ఉందా? లేదా? అర్థం కాని పరిస్థితి ఉంది. వెంటనే యీ రెండింటిని పునరుద్ధరించి రాష్ట్రంలో ఒక చక్కటి నీతివంతమైన ప్రభుత్వాన్ని యిస్తామని చెప్పవలసిన అవసరం ఉంది. కాంగ్రెసు పార్టీ సోదరి రాజకుమారిగారు మాట్లాడుతూ మంచినీరు గురించి చాలా చక్కగా చెప్పినారు. ఈనాడు ప్రతి గ్రామానికి పోతే మంచినీరు కావాలని, టీచరు కావాలని అంటారు. మంచినీరు, టీచర్ల విషయం చాలా అధ్వాన్నంగా ఉంది. టీచర్ల సంఖ్య యెంత? యెంతమంది విద్యార్థులు ఉన్నారు? యెన్ని అప్‌గ్రేడ్ అయినాయి, అప్‌గ్రేడ్ కాని కారణంగా చాలా గ్రామాలలో ఆ గ్రామానికి చెందిన సర్‌పంచ్‌లు కాని ఆ గ్రామ పెద్ద మనుష్యులు కాని వీరి సహాయంతో కొంతమంది టీచర్స్‌ను పెట్టుకొని స్కూలు నడుపుతున్నారు—నామమాత్రంగా. ముఖ్యంగా నేను కరీంనగర్ జిల్లాలలో ఉన్నటువంటి సమస్యలు చాలా సార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చినాను. రాష్ట్ర వ్యాపితంగా యిటువంటి పరిస్థితి ఉంది. రాష్ట్ర వ్యాపితంగా టీచర్ల సంఖ్య పెంచుతామని, ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. ఎన్నికలు అయిన తర్వాత మరల మాట్లాడ లేదు. గవర్నరుగారి ప్రసంగంలో లేదు. కేవలం కాంగ్రెసు వారికి కొంతమందికి ఉద్యోగం దొరికింది కాబట్టి ఊరుకున్నారు యేమో, కాని టీచర్లను రిక్రూట్‌మెంటు చేస్తామని ఒక శ్వేతపత్రాన్ని ప్రభుత్వం ప్రకటించాలి. ఈనాడు రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థులు ఉన్నారు. వారికి స్కూలులో చాక్‌పీస్ కాని డస్టర్ కాని కొనడానికి కంటింజెన్సీ ఫండు లేక డబ్బు లేదు. వారికి బెంచీలు లేవు, టీచర్లకు కుర్చీలు లేవు చెట్ల క్రింద స్కూల్స్ నడుపుకొవడం జరుగుతోంది. దీనికి ఒక శ్వేతపత్రాన్ని ప్రకటించాలి, వెంటనే టీచర్స్‌ను నియమించవలసిన అవసరం ఉంది. ఒక గ్రామంలో అక్కడకు నేను పోతే అందులో 7వ తరగతి విద్యార్థులు అందరూ ఫెయిల్ అయిన పరిస్థితి ఉంది. నా నియోజకవర్గంలోని గ్రామంలో విద్యార్థులు ఈ విధంగా ఫెయిల్ కావడం మంచిది కాదని అక్కడకు వెళ్ళి చూసినాను. అక్కడ పోయిన సంవత్సరం ఫెయిల్ అయినారు, ఈ సంవత్సరం ఫెయిల్ అయినారు. ఆ పరిస్థితి యెందుకు కల్గిందని చూస్తే ఆ పిల్లలకు చదువు చెప్పే టీచరు కూడా 7వ తరగతి ఫెయిల్ అయినారు.

Mr. Speak er;—If Hon'ble Members agree, we will continue till 2 O'clock.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— కారణం యేమిటంటే అక్కడ సరియైన టీచరు లేకపోవడమే. కనుక టీచర్లను వెంటనే రిక్రూట్ చేయడానికి యుద్ధప్రాతిపదిక మీద చర్య తీసుకోవాలి. దీనితోపాటుగా ఈనాడు రక్షిత మంచినీటి పథకాలు చాలా అవసరం మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి గ్రామాలలో మంచినీరును చాలా దూరం, మైళ్ళ కొలది వెళ్ళి స్త్రీలు నీరు తెచ్చుకోవడం, ఆ బాధ నుంచి విముక్తి కలగడం లేదు. తెలుగుదేశం ప్రభుత్వం వున్నా కాంగ్రెసు ప్రభుత్వం వున్నా, వారి నెత్తి మీద మంచినీళ్ళ కుండ మంచినీటిలో

సౌండ వుంది. ఈ పరిస్థితి ప్రతి జిల్లాలో ఉంది. ఈ రూరల్ వాటర్ సప్లయికి చెందిన విభాగం పంచాయితీరాజ్‌లో ఉంది. అట్లా ఉన్నప్పుడు రోడ్డు మీద మొరం వేయడం కాని యిటువంటి కార్యక్రమాలను లాభం ఉంటుందని ఇటువంటివి చేపడతారు. మంచినీటి పథకాలకు ఈనాడు ఆ డిపార్టుమెంటు నెగ్లెక్టు చేయడం వారి కష్టాలను ప్రభుత్వానికి చెప్పకపోవడం వల్ల ఈనాడు రాష్ట్రంలో యెన్నో వందలాది గ్రామాలలో రక్షిత మంచినీటి పథకాలు అసంపూర్తిగా ఉన్నాయి. వెంటనే ఈ రూరల్ వాటర్ సప్లయి స్కీమును రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని, దీనిని పంచాయతీరాజ్ విభాగం నుంచి తీసివేయాలని, మీరు ఈ సంవత్సర ఇన్ని గ్రామాలలో ఇన్ని రక్షిత మంచినీటి పథకాలను అమలు చేయాలని పెడితే గ్రామ గ్రామాలలో ఈ నల్లాల ద్వారా మంచినీటిని సప్లయి చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ నాడు వందలాది గ్రామాలలో రక్షిత మంచినీటి పథకాలు నిర్మాణం చేయవలసిన అవసరం ఉంది. పైప్ లైన్ వేయడానికి కాని, బోర్స్ వేయడానికి గాని లాభం ఉంటుందని వెంటనే కంట్రాక్టర్లు వస్తున్నారు. ఓవర్ హెడ్ టాంక్ నిర్మాణం చేయడానికి కష్టతరంగా ఉంటుందని దీనిలో లాభం ఉండదని యీ నాడు కంట్రాక్టర్లు దీని నిర్మాణానికి ముందుకు రావడం లేదు. అందువల్ల గ్రామాలలో రక్షిత మంచినీటి పథకాలు నెగ్లెక్ట్ చేయబడుతున్నాయి. ఈ స్కీము క్రింద లక్షల కొలది రూపాయలు యీ నాడు కేంద్రప్రభుత్వం నుంచి, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన డబ్బు ఖర్చు పెట్టకుండా ఆ పథకాలు మునిగిపోతున్నాయి. కనుక జిల్లా ప్రజాపరిషత్తు వారు యీ ఓవర్ హెడ్ టాంక్ నిర్మాణానికి యే కంట్రాక్టర్ ముందుకు వచ్చిన వారికి యిన్‌సెంటివ్స్ యివ్వవలసిన అవసరం ఉంది. ఎన్. టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 5, 6 గ్రామాలకు ఒక రక్షిత మంచినీటి పథకం తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించినారు. ఇది దర్శిలో ఎఫెక్టివ్‌గా ఉన్నదన్నది మీకు అందరికీ తెలుసు. పంచాయితీరాజ్ మంత్రిగారు యుద్ధ ప్రాతిపదిక మీద కాంప్రెహెన్సివ్ రూరల్ వాటర్ సప్లయి నివేదికను తయారు చేసి కేంద్రప్రభుత్వానికి పంపించాలి. ఈ విధంగా వాటర్, టీచర్ సమస్యలు తీర్చడానికి ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుంటుందని ఆశిస్తున్నాను. రాష్ట్రంలో యెన్నో ప్రాజెక్టులు పెండింగులో ఉన్నాయి. గత సంవత్సరాల కొలది నిధులు యివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నప్పుడు క్లియరెన్స్ కొరకు యెన్నో ప్రాజెక్టులు పెండింగులో ఉన్నాయి. ఒకసారి మీకు తెలుసు మన ప్రియతమ నాయకుడు రాజీవ్ గాంధీని మేము—లెజిస్లేటర్స్, జిల్లా ప్రజాపరిషత్తు చైర్మన్ అందరం కలిసి పెండింగు ప్రాజక్టులకు క్లియరెన్స్ యివ్వమని అడగడం జరిగింది. ఆ నాడు మా మీద లాఠీచార్జ్ కూడా జరిగింది. అయినా పర్వాలేదు. అప్పుడే చెప్పినాము, యీ పెండింగు ప్రాజెక్టుల క్లియరెన్స్ మీ ప్రభుత్వం యివ్వదని, మీ ప్రభుత్వాన్ని గద్దె దించి మేము యిస్తామని చెప్పినాము. ఇప్పుడు మేము అందుకు సిద్ధంగా ఉన్నాము. మేము ప్రయత్నం చేస్తాము. మనందరం కలిసి పోదాము. మన పెండింగు ప్రాజెక్టుల గురించి కేంద్రప్రభుత్వంకు ఒక పత్రం యివ్వాలి.

ముఖ్యంగా శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ గురించి ఉంది. ఎన్నో ప్రాజెక్టులు ఉన్నాయి. పోలవరంకాని, యిచ్చంపల్లి గాని–యీ సమస్య చాలా పెద్దది ముఖ్యమంత్రిగారు వెంటనే అన్ని పార్టీల వారిని పిలిపించి సంప్రదించి ఒక పాలసీని ఎవాల్వ్ చేసి యీ ప్రాజెక్టుల ముందు తీసుకుందామనే అంశాన్ని చర్చిస్తే బాగుంటుంది. శ్రీశైలం లెఫ్ట్ కాలవకు వచ్చిన సమస్య యేమిటంటే శ్రీశైలం ఎడమ కాల్వకు 30 టి. ఎం. సి. ఎస్యూర్డ్ వాటర్‌ను యివ్వడానికి సిద్ధంగా ఉందా? లేదా అనే అంశాన్ని తేల్చాలి. ఈ నాడు నల్గొండ రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం గాని యే ప్రభుత్వం కాని పదే పదే వారి హక్కులను కాలరాస్తున్నారని, లక్షలాది ఎకరాలు సాగు కాగల అవకాశం ఉన్నప్పుడు అది టన్నెలా, లిఫ్టా అనే అనుమానంతో దీనికి ఎస్యూర్డ్ వాటర్ యివ్వలేదు. శ్రీశైలం ప్రాజెక్టుకు యీ నాడు 30 టి.ఎం.సి. వాటర్ శ్రీశైలం లెఫ్ట్ కెనాల్‌కు యివ్వబోతున్నాము అని నివేదిక అందిస్తేనే కేంద్రం దానిని తీసుకునే అవకాశం ఉంటుంది. అసలు అది టన్నెలా, లిఫ్టా అనేది తేలనిదే రూ. 150 కోట్లు ఖర్చుపెట్టడానికి వీలులేని పరిస్థితి ఉంది. రాష్ట్రంలో ఇది ఒక ఉదాహరణగా తీసుకోవచ్చు. ఖచ్చితంగా ఆలోచిస్తామని
40 గం. ని. మనవి చేయవలసిందిగా కోరుతున్నాను. ఎంట్రీ టాక్సు గురించి స్పష్టమైన ప్రకటన ప్రభుత్వం చేయాలి. రాష్ట్రములో రైతాంగాన్ని ఋణ విముక్తిని చేయవలసిన అవసరం ఉంది. శ్రీకాకుళం జిల్లాలో ప్రతి రైతుల విషయంలోను, చేనేత కార్మికుల విషయంలోను, చిన్న రైతుల విషయం గురించి ఆలోచించాలి. నేను యిదివరలో కరీంనగరు జిల్లాలో సత్యనారాయణరెడ్డి అనే రైతు ఋణ బాధతో ఆత్మహత్య చేసుకున్న ఉదంతం ఈ సభలో ఎన్నో సార్లు ప్రస్తావనకు తెచ్చాను. ఆ సంగతి తమరికి తెలుసు. ఋణాలు గురించి ప్రభుత్వము ఒక ప్రకటన చేయాలి. హైకోర్టు తీర్పులు కూడా ఉన్నాయి. రాజాజీ గారి నాటి–యుజీరియస్ ఏక్టులోనుకు సంబంధించి చట్టాలు ఉన్నాయి. దీని గురించి శాసనాలు ఉన్నాయి. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు ఉన్నాయి. యివి అన్నీ ఉన్నా కూడా ప్రభుత్వానికి దీనికి సంబంధించి ఒక కాంప్రెహెన్సివ్ చట్టము చేయాలనే సదుద్దేశము ఉందా? ముఖ్యమంత్రిగారు, సమర్థులైనటువంటి లా మినిష్టరు సమరసింహారెడ్డి గారు కూర్చుని ఆలోచించి రైతులు గురించి ఒక కాంప్రెహెన్సివ్ చట్టము చేయాలని కోరుతున్నాను. గత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిగారి హయాములో ఎగ్రికల్చరల్ రూరల్ ఇండెటెడ్‌నెస్ ఏక్టు వచ్చింది. అయిదు యకరాల లోపు వారికి అందులో అవకాశం ఉంది. యావత్ భారతదేశం వారికి మనం గౌరవం యివ్వాలి. ఆమె అటువంటి చట్టము తీసుకుని వచ్చారు. అటువంటి చట్టము మన రాష్ట్రములో ఉన్నదా లేదా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను? యిక్కడ కాగితాల మీదనే ఉంది. సెక్రటేరియట్‌లో ఐ.ఏ.యస్. అధికారులను అడిగినా అటువంటి చట్టము ఉందో లేదో చెప్పలేకపోతున్నారు. క్రిందటి సంవత్సరము శాసనసభ రద్దు అయ్యేముందు అప్పటి ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావు గారు ఈ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఆ కాని

ఆ తరువాత అసెంబ్లీ రద్దు అయిన కారణంగా ఆ బిల్లు రాలేదు. క్రొత్త ప్రభుత్వం వచ్చింది. యిప్పటికైనా ఈ బిల్లును ప్రవేశ పెట్టండి, లేదా ఆర్డినెన్సు రూపములో గాని, జి. ఓ. రూపములో గాని తీసుకుని వస్తే రైతులకు కొంత ఊరట కలుగుతుందని కాబట్టి ఆ విధముగా వెంటనే ఆర్డినెన్సు రూపములో గాని, జి. ఓ. రూపములో గాని తీసుకుని రావాలని కోరుకుంటున్నాను. నీటి తీరువా గురించి హైకోర్టులో ఒక నిర్ణయం చేశారు. ప్రభుత్వము దానికి విరుద్ధముగా జి. ఓ. ఇస్యూ చేసింది. విమర్శిస్తున్నాను. గ్రామాలలో, మండలాలలో యం.ఆర్.ఓ లు వారి యిష్టము వచ్చినట్లు వారు వసూలు చేస్తున్నారు. పై నుంచి జి. ఓ. లు ఆ విధముగా వచ్చాయని వారు అంటున్నారు. విలేజ్ ఎసిస్టెంటు దగ్గరకు పోయి పన్ను కట్టుకోమంటే నీవు ఎంత పన్ను కట్టదలచుకున్నావో కట్టమని విలేజ్ అసిస్టెంట్ అంటున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా రికార్డ్సు లేక అంతా అస్తవ్యస్తంగా ఉంది. హైకోర్టు ఆర్డరు వచ్చినప్పటికీ కూడా దానికి విరుద్ధముగా నీటి తీరువా వసూలు చేస్తున్నారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా 1975 సంవత్సరంలో ఉన్నటువంటి నీటి తీరువా వసూలు చేయాలని మనవి చేస్తున్నాను. శ్రీరాం సాగరు, నాగార్జునసాగరు గురించి, ఎన్నో సార్లు యిక్కడ చర్చకు వచ్చింది. శ్రీరాం సాగరు ప్రాజెక్టు నీరు యీనాడు జనగాం, వర్ధన్నపేట, హాకింపేట దాటి మూసీ ప్రాజెక్టులోకి పోతున్నాయి. మూసీ ప్రాజెక్టు పూడిపోయే ప్రమాదం ఉంది. నీరు అంతా అనవసరంగా గోదావరిలోకి పోయే ప్రమాదం ఉంది. లక్షల యకరాల సాగుకు ఉపయోగపడే నీరు వృథాగా గోదావరిలో కలిసిపోయే ప్రమాదం ఉంది. యిక్కడ తక్కువ ఖర్చుతో నీటి క్రింద ప్రాజెక్టు కట్టి లక్షలాది యకరాలను సాగు చేసే అవకాశం ఉంది. శ్రీరాంసాగరు ప్రాజెక్టు క్రింద ఇన్వెస్టిగేట్ చేశారు. లక్షల యకరాల భూమి సప్లిమెంటరీ స్కీమ్సు ద్వారా సాగు చేయవచ్చునని తెలియచేశారు. కాబట్టి లక్షల యకరాల భూమి సాగు నిమిత్తం తక్కువ ఖర్చుతో తయారు అయ్యే సప్లిమెంటరీ స్కీమ్సు మంజూరు చేయాలని కోరుతున్నాము. రాష్ట్ర గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పాలి. ఏ విధంగా చెప్పాలో నాకు బాధగా ఉంది.

శ్రీ యం. రవీంద్రనాథ్ చౌదరి :—భయం లేదు.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :—నాకు భయంగా ఉంది. నాకు చెప్పవలసిన బాధ్యత ఉంది. నా పార్టీ నుంచి చెప్పవలసిన ధర్మం ఉంది. వారు రాష్ట్ర గవర్నరుగా పదవి అధిష్టించినప్పటి నుంచి అప్రజాస్వామిక పద్ధతిలో-రాజ్యాంగ బద్ధంగా చూసినప్పుడు-వారు చేసిన ఓత్‌ను మరచిపోయి . . . .

గౌరవ సభ్యులు :—గవర్నరు, గవర్నరు అని వారు చెబుతున్నారు.

(Interruptions)

Mr. Speaker :—Under the Rules, you cannot mention the Governor's name here. Please don't insist that. Whatever half sentence

has come, I will expunge it. You can say anything against the Government but not against the Governor.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :—అధ్యక్షా, గవర్నరు గారిని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టిన మహానుభావుడు మంత్రిగారు ఉన్నారు. నేను ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు లెటరు వ్రాస్తాను. Under the Consitution I am having every right.

Mr. Speaker :—Government represenrs the Governor and the Governor represents the Government.

Sri Ch. Vidyasagar Rao :—That is allright.

Mr. Speaker :—Can't you spell out your intention without mentioning that ?

Sri Ch. Vidyasagar Rao :—That is the unfortunate situation. నేను చెప్పేది ఏమిటంటే ఎన్నికల సందర్భములో (ట్రెజరీ బెంచెస్ వైపు నుంచి సభ్యులు లేచారు).

మిస్టర్ స్పీకర్ :—నన్ను ఛైర్మనుగా సభను నడపమంటారా ? వద్దా ? Are you going to run the House from there ? Why do you interfere. It is a serious matter and I have to give some ruling. Whenever it is against the rules, it is my duty to bring it back to order. I have deleted the Governor's name.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :—పేపరు కటింగ్ మీకు చూపిస్తున్నాను.

Mr. Speaker :—I don't take cognizance of it. You give a notice and I will reply.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :—పేపరులో వచ్చినది దురదృష్టవశాత్తూ మీకు చూపించుకున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ఎందుకు ఇన్‌సిస్టు చేస్తారు? మీరు నోటీసు యివ్వండి.

Sri Ch. Vidyasagar Rao .—She is the Constitutional Head in the State. How can I keep quiet without telling anything ? I am having every right to say.

Mr. Speaker .—Newspaper reports are always subject to correction.

Sri Ch. Vidyasagar Rao :—Without wasting the time of the Hon. House, before concluding I would like to say one thing with painful heart.

(ట్రెజరీ బెంచెస్ వైపు నుంచి "టైము వేస్ట్ చేస్తున్నారు" అనే మాట వినపడింది)

Sri Ch. Vidyasagar Rao:—You are going to waste five years time. That is diffrerent.

మిస్టర్ స్పీకర్ :—మీకు ఇష్టము వచ్చినట్లు టైము వేస్ట్ చేసినన్ను అంటారా ?

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :—మిమ్మల్ని కాదు. గౌరవసభ్యులను అంటున్నాను.

Mr. Speaker:— According to Rules, use of Governor's name or President's name for the purpose of influencing the debate is not permitted. I am repeatedly telling. When a Member interrupts, don't answer him. If you answer him, his purpose is served.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:— రాజీవ్ గాంధీ గారు మన రాష్ట్రానికి ఎన్నికల సందర్భముగా వచ్చినప్పుడు.

మిస్టర్ స్పీకర్ :—పేర్లు చెప్పకండి. అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు అని చెప్పండి.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :—అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు- వారు విజయవాడ పోయే తరుణంలో హైదరాబాదు ఎయిర్ పోర్టులో గవర్నరు గారు కలిసారు. రాజ్యాంగ హెడ్ అయిన గవర్నరు గారు కమీషనరు విజయరామారావు గారిని పిలిచి, యన్. టి. రామారావు గారి కట్ అవుట్ తీసి వేయలేదు. రాజీవ్ గాంధీ గారి కట్ అవుట్ మీద తలకాయ లేదు, ఏమిటి కారణం అని గద్దించారు. అప్పుడు విజయరామారావు అన్నారు, తలకాయ తీసినది మేము కాదు, వారికి దండ వేయలేదు అని వారి కార్యకర్తలే తొందరగా తీసి వేశారని చెప్పారు.

(Inturruptions)

It is the interference of the Governor. ఆమెకు ఈ రాష్ట్రంలో ఉండడానికి నైతిక హక్కు లేదని మనవి చేస్తున్నాను. ధన్యవాదాలు తెల్పడానికి సిద్ధంగా లేను . . . .

(Interruptions)

Mr. Speaker:— Please resume your seats.

శ్రీ సి హెచ్. విద్యాసాగర రావు :—ధన్యవాదాలు తెల్పాలని ఉందా ? రూల్సులో ఎక్కడైనా ఉందా ? I am hoving every right to say. It is hightime, because of the change of the Government at the centre, she must herself withdraw from that post.

(Repeated interruptions from the Treasury Benches)

Sri Ch. Vidyasagar Rao :— I am having the right to say.

M. Speaker : —Please cooperate. Please resume your seats. If you are not satisfi d with the words from the Chair, then you can raise, one after the other but not jointly. Whatever is objectionable in the last sentence. I will take liberty to expunge those words.

Sri Ch. Vidysagar Rao :— I am the leader of my party, in the House. My President has said it outside. I want to say the same thing on the floor of the House.

1-50 గం. మధ్యాహ్నం. శ్రీ సి. నర్సిరెడ్డి :— ఒక సభ్యుడు మాట్లాడేటప్పుడు— ధన్యవాదాలు తెలపాలని వారు ప్రతిపాదించారు. ధన్యవాదాలు తెలిపే అవసరం లేదని హక్కు మాకు వుంది.

(Interruptions)

Mr. Speaker:— If I have to answer him, I must hear him properly. You are interrupting and keeping quiet. I have to give my ruling—it is not you. If you are not satisfied with my ruling, then you can raise. There should be decorum.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఒక తీర్మానాన్ని ప్రభుత్వము ప్రవేశపెట్టినప్పుడు దాన్ని మేము వ్యతిరేకించే హక్కు సంపూర్ణంగా వుంది. అది మేము చెప్పాము కూడా. ధన్యవాదాలు తెలిపి తీరాలనే నిబంధన మాకు లేదు. వ్యతిరేకించే హక్కు మాకు లేదని అంటే ఎట్లా ? కావాలంటే ఓట్ డవున్ చేయవచ్చు.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి :— మీకు హక్కు వుంది, దయచేసి కూర్చోండి. నేను పాయింటాఫ్ ఆర్డర్ రెయిజ్ చేస్తున్నాను. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలపడానికి ప్రవేశపెట్టిన తీర్మానమే గాని, గవర్నరును అభిశంసించడానికి ప్రవేశపెట్టిన తీర్మానము కాదు. They are not understanding the suitable distinction in that.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :— అది చాలా పొరపాటు. లైబ్రరీకి వెళ్ళి రికార్డు చూడండి. ధన్యవాదాలు తెలపాలని లేదు. మీరన్నది తప్పు.

(Interruptions)

It is very partinent. I am having every right. If it is irre levant I am going to suffer and my party is going to suffer. నాకు మాట్లాడేందుకు సమయం ఇచ్చినందుకు తమకి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు (పుత్తూరు) :—గవర్నరు గారి చర్యలు విమర్శించే హక్కు సభ్యులకుంది. గవర్నరు గారు ప్రజల సొమ్ముతోనే....

Mr. Speaker :—Chair is not disputing you, Mr. Narsi Reddy. If a Hon. Member says some thing from the other side, why do you answer ?

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు :— ఉదాహరణ ఒకటి చెబుతున్నాను. ఒక కమీషనర్ ఆఫ్ పోలీసు నిస్సహాయత కనపరిచితే, నీవు నా ఆఫీసుకు రావలెనని చెప్పినా, అతని నిస్సహాయ పరిస్థితిలో ఇటువంటి ప్రొవొకేటివ్స్‌కు పోయి రాష్ట్రములో కులం మతం పేరిట మారణ హోమం జరిగింది. విజయవాడలో జరిగిన సంఘటన తెలుసు. కోట్ల ఆస్తి నష్టమైంది. ఎంతో మంది స్త్రీల మంగళ సూత్రాలు తెగిపోయిన సంఘటనలు అందరికి తెలుసు. ఇటువంటి ప్రొవొకేషన్‌కు వీరు కారణభూతులైనారు. కాబట్టి నేను ధన్యవాదాలు తెలుపలేక పున్నాను.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :—A few minutes back, I promised to go through the records and give my ruling......

Sri D.K. Samarasimha Reddy :—Before doing that, what is the ruling of the Chair on the point of order raised by me on the Vidyasagar Rao's issue......

Mr. Speaker :—I have already said that I will go through the last sentence and if objectionable matter is there according to the Rules, I will delete it.

Sri D.K. Samarasimha Reddy :—Meanwhile observations may be made that the Press should not carry it.

Mr. Speaker :—It might have satisfied you.

(Interruptions from the Treasury Benches)

I have already said that I will go through the proceedings and if any objectionable matter is there, I will delete it. What more you want?

Sri D.K. Samarasimha Reddy :—When, Sir?

Mr. Speaker :—You provide me some machine which can supply me the copies within half an hour.

Sri D.K. Samarasimha Reddy :—Two minutes before, he used certain objectionable words about the Governor.

Mr. Speaker :—If somebody says something, you have to allow me to hear him properly.

Mr. Speaker:—It should be give and take policy to run the House. Don't make my life miserable. Please cooperate. I will not come in the way of your debate, I will not come in the way of your speech, but I will come in your way whenever there is provocation and the other side has reacted. I respect every Member as you respect me. If I have deleted anything, don't make it a prestige issue. Though strictly speaking many things which are objected and debated to are in the strict sense neither defamatory nor unparliamentary but they hurt the feelings of the other side and they objeeted the proceedings of the House. To create a congenial atmosphere I am deleting some of the words from the speeches of some of the Hon' Members.

The whole issue came out when Sri Hari Rama Jogaiah used the word. X X X X X On that Mr. Vidyasagar Rao came out and said 'drama' and 'music' and it went on like that Now I am announcing the words which I am deleting from the speech of each Member.

From the speech of Sri Harirama Jogaiah, I am deleting the word X X at two places It is because the Naxalite issue is a very serious issue X X X X X

Sri Vidyrsagar Rao said. X X X X X X of Congress men. The Government believes that. X X X X X X X X X X X by the Congress Party I am deleting that. He thinks Sri Harirama Jogaiah is the Government.

With respects to the Hon' Minister, though it is not unparliamentary some of the words spoken by him hurt the feelings of others and created a little disorder in the House. Many Members have obliged me whenever I was a litile harsh. I am deleting a few sentences from his speech also. X X X

Now the House is adjourned till 9-00 A. M. tomorrow.

(The House then odjourned at 1-59 P. M. meet again at 9-00 A.M. on Tuesday the 9th January 1990.)

---

xxx Expunged as ordered by the Chair.